ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 15, పేజీలు : 10+6 వెల : 6.50

ప్రపంచానికి 'మార్‌బర్గ్' వైరస్ ముప్పు 5లో

పార్లమెంటు ఉభయ సభలు నెలరోజులు వాయిదా

# ఇక ప్రత్యేక పోలీసు స్టేషన్లు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల్లో పర్యాటకులకు.భక్తులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను సంస్కరిస్తున్నామని తెలిపారు.ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా ట్రాఫిక్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసారన్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందిరాకుండా సదుపాయాలు సహా భద్రత కల్పించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.20లోకేషన్లు గుర్తించి అక్కడ కియోస్క్‌లను స్థాపించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా టూరిస్ట్ పోలీసు స్టేషన్‌లను సీఎం జగన్ ప్రారంభించారు.తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పర్యాటక జెండాను ఊపి ప్రారంభించారు.బీచ్‌లున్న చోట బీచ్‌పోలీ సింగ్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వ్యవస్థకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.పర్యాటకుల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. పర్యాటక ప్రదేశాల్లో పర్యాటక పోలీసు స్టేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. విశాఖపట్టణం.విజయవాడ తదితర నగరాల్లో ఏర్పాటు చేసిన పోలీసు బూత్‌లను, ద్విచక్రవాహనాలు.పెట్రోలింగ్ వాహనాలను సీఎం జగన్ ఇదే సందర్భంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్లు,జిల్లా కలెక్టర్లు.ఎస్పీలతో సీఎం సమీక్షను నిర్వహించారు.సీఎం జగన్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇతరరాష్ట్రాల దృష్టిని ఆకర్షిస్తున్నా



మంగళవారం వర్చువల్ విధానంలో పర్యాటక పోలీసు స్టేషన్లు జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఎం జగన్

పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాల్లో ఏర్పాటు
20సేష్టన్లు వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్
మహిళా భద్రతకు ప్రాధాన్యం

యన్నారు.మన రాష్ట్రంలో మరో మంచి సంస్కరణగా తెస్తున్న మంచి కార్యక్రమంగా పర్యాటక పోలీసు వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. 20లోకేషనుల్లో ఈ కియోస్క్‌లన్ని పోలీసు స్టేషన్ అనుసంధానమై ఉంటాయన్నారు.ప్రతి కియోస్క్‌లోను దాదాపు ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ తెలిపారు.దాదాపు ఆరుగురు సిబ్బంది ప్రతి రెండు షిఫ్ట్‌లలో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ వివరించారు.కియోస్క్‌లను ఎస్ఐ, ఎఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారన్నారు. పోలీసుశాఖలో చేస్తున్న వాటిలో పర్యాటక పోలీసు స్టేషన్ కుడా గొప్ప సంస్కరణగా నిలబడుతుందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసు కొచ్చా మన్నారు.18దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు ≫2



మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు బడ్జెట్‌లో 20% అధికం

### 350 కి.మీ కొత్త రైల్వేలైన్ల ఏర్పాటు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రైల్వే ప్రాజెక్టుల కోసం గత బడ్జెట్‌లో కంటే తాజా ఆర్థిక ప్రణాళికలో 20శాతం అధికంగా నిధులు కేటాయించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.2004 నుంచి 2014 వరకు యుపిఏ హయంలో ఏపీలో 58 కిలో మీటర్లు మాత్రమే కొత్త రైల్వే లైన్లు వేసినట్లు తెలిపారు.మోడీ ప్రభుత్వ హయంలో 350కిలో మీటర్లు కొత్త లైన్లు వేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో రైల్వే విభాగానికి బడ్జెట్‌లోరూ.8600కోట్లు కేటాయించారని తెలిపారు. మచిలీపట్టణం వరకు పొడిగించిన ధర్మవరం - విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడలో జెండా ఊపి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. విజయవాడ విమానాశ్రయం మాదిరిగా రైల్వేస్టేషన్‌ను కూడా అభివృద్ధి చేస్తా_మన్నారు.డీపీఆర్ సిద్దమయ్యక పనులు చేపడతామని తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో కొత్త లైన్లు,విద్యుదీకరణ, ట్రిప్లింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. హైదారాబాద్ రైళ్ళలో వచ్చే ఏపీ ప్రజల సౌకర్యం కోసం నగరశివారుల్లోని చర్లపల్లి వద్ద న్యూ రైల్వే టెర్మినల్ కడతామన్నారు.విజయవాడ- హుబ్బళీ ఎక్స్‌ప్రెస్ నర్సాపురం వరకు, విజయవాడ-షిర్డీ ఎక్స్‌ప్రెస్ మచిలీపట్టణం వరకు,విశాఖ - కాచిగూడ రైలు మహబూబ్‌నగర్ వరకు,విశాఖ- విజయవాడ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు వరకు,నంద్యాల - కడప ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట వరకు పొడిగిస్తామని తెలిపారు.సికింద్రాబాద్- తిరుపతి మధ్య త్వరలో వందేభారత్ రైలు వచ్చే అవకాశం ఉందన్నారు.రైల్వే వ్యవస్థలో ఆధునీత.ప్రయాణికులకు విశేష సదుపాయాల దిశలో రైల్వేస్ అడుగులు వేస్తుందన్నారు.అత్యంత ఆధునీకంగా పర్యాటక ఆకర్షణీయంగా విజయవాడ రైల్వే స్టేషన్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ రైల్వే రంగాన్ని పూర్తి ప్రాధాన్యత నివ్వడంతో పాటుగా అందుబాటులో ప్రయాణ రుసుము తీసుకుని వస్తున్నారన్నారు.వందేభారత్ ప్రధాని కలల పంటగా భావించాలన్నారు.విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ మేనేజర్ శివేంద్ర మోహన్ తదితరలు పాల్గొన్నారు.

## ఎబివి డిస్మిస్‌కు 'నో'

### ఆయనపై ఇతర చర్యలకు యుపిఎస్సీ అనుమతి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ మాజీ ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుపై చర్యలకు యుపిఎసీ అనుమతిని ఇచ్చింది.ఆయనను డిస్మస్ చేయాలనే ప్రతిపాదనకు నో చెప్పింది. ఆయన అవసరాన్ని బట్టి విభాగపరమైన నిర్ణయాలను అనుసరించి చర్యలు తీసుకోవచ్చునన్నారు.ఆ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది.ఏపీ ప్రభుత్వ చర్యలను ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్ ఆశ్రయిస్తారని ఆయన అనుకూల వర్గాలు చెబుతున్నాయి. వెంకటేశ్వరరావు భద్రతా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ ఆయన న్యాయస్థానాన్ని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్ విచారణ నుంచి హైకోర్టు జడ్జి జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు తప్పుకున్నారు. తగిన బెంచ్ ముందుకు ఈ పిటిషన్‌కు రావాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ ఫైల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ ముందు ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈ కేసు ఇంకా విచారణకు రావాల్సివుంది. ఈ క్రమంలో సిఐడి నమోదు చేసిన కేసులో ఎబీవీపై డిస్మిస్ తప్ప ఇతర చర్యలకు యుపిఎసీ అనుమతినిచ్చింది.

## ఎయిర్‌బస్ నుంచి టాటాసన్స్ 250 విమానాల కొనుగోలు

### ప్రాథమిక ఒప్పందంపై సంతకాలు

**బెంగళూరు,ఫిబ్రవరి 14:** టాటాల అధీనంలోని ఎయిర్ ఇండియా ఫ్రాన్స్ కేంద్రంగా ఉన్న విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌తో 250 విమానాల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. టాటాసన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ మంగళవారం ఈ ఒప్పందం వివరాలుప్రకటించారు. వీటిలో 40 పెద్ద బాడీ ఎ350 విమానాలు, 210 చిన్న ఎయిర్‌బస్ విమానాలను కొనుగోలు చేయనున్నట్లు ఎయిర్‌బస్ ప్రకటించింది. ఎయిర్‌బస్‌తో మాకు మంచి సంబంధాలున్నాయని, ఈరోజే టాటాసన్స్ ఎయిర్‌బస్‌నుంచి 250 విమానాలు కొనుగోలుకు ప్రాథమిక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఈ ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎయిర్బస్‌సిఇఒ గ్యాల్యామ్ ఫారీలు ఈ భాగస్వామ్య ఒప్పందంలో పాల్గొన్నారు. గత ఏడాదిజనవరిలోనే టాటాగ్రూప్ 18వేల కోట్లకు ఎయిర్‌ఇండియాను కొనుగోలు చేసింది. ఈక్రమంలోనే విస్తరణ ప్రణాళిక కింద విహాన్‌పేరిత ఎయిర్‌ఇండియావిస్తరణ ప్రణాళికను ప్రకటించింది. వచ్చే ఐదేళ్లలో తన మార్కెట్ వాటాను 30శాతానికి పెంచుకోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా గత నవంబరులోనే టాటా గ్రూప్ విస్తారా విమానసంస్థను విలీనం చేస్తున్నటు ప్రకటించింది. సింగపూర్‌ఎయిర్‌లైన్స్ వాటాను మొత్తం విలీనంచేసుకుంది. దీనితోఎయిర్‌ఇండియా అతిపెద్ద అంతర్జాతీయ విమానయానసంస్థగా నిలిచింది. అలాగే దేశంలో రెండో అతిపెద్ద క్యారియర్‌గా అవతరించింది. కాగా ఈకార్యక్రమంలో చంద్రశేఖరన్‌మాట్లాడుతూ వైడ్ బాడీ విమానాలను 16 గంటలకుపైగా ప్రయాణాలకు వినియోగించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వరంగానికి చెందిన ఎయిర్‌ఇండియాను కొనుగోలుచేసిన టాటాసన్స్ మొత్తం 470 విమానాలు కొనుగోలుచేయాలని నిర్ణయించిందన్నారు. ముందు ఎయిర్బస్‌కు తాజాగా ఆర్డర్ ఇచ్చింది.మిగిలిన విమానాలను అమెరికా సంస్థ బోయింగ్‌నుంచి కొనుగోలు చేసే అవకాశంఉంది. 17ఏళ్ల తర్వాత ఎయిరిం ≫2






## అతడిని గంటలోపే అరెస్టు చేశాం

### అంధయువతి హత్యకేసుపై రాష్ట్రహోంమంత్రి తానేటి వనిత

### రాజకీయం చేస్తున్న విపక్షం

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సున్నిత పరిస్థితులను సృష్టించేందుకు విపక్షం కుయుక్తులు పన్నుతూ, విష ప్రచారం చేస్తుందని ఏపీ హోంశాఖా మంత్రి తానేటి వనిత వ్యాఖ్యానించారు.తాడేపల్లిలో అంధయువతిని హత్య చేసిన ఘటన దురదృష్టకరమన్నారు.ఈ ఘటనకు బాధ్యుడైన యువకుడు మద్యం మత్తులో దుశ్చర్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారన్నారు. అతన్ని ఘటన జరిగిన గంటలోపే పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.అయితే ఇందుకు భిన్నంగా విపక్షం దుష్ప్రచారం సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులు పూర్తి అదుపులో ఉన్నాయన్నారు. మహిళకు వ్యతిరేకంగా జరిగే నేరాలను ప్రభుత్వం ఏమాత్రం క్షమించలేదన్నారు. మహిళలకు ఇబ్బందులు ≫2

## నెల్లూరులో మైనారిటీ నేతపై హత్యాయత్నం

### ఇరువర్గాల ఘర్షణ

**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** శ్రీ పొటి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జిల్లా కేంద్రంలో బారాషాహీద్ దర్గా వద్ద ముస్లిం నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా ఒకరిని కత్తితో పొడిచిన సంఘటన సంచలనమైంది. గత మూడు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సమీర్‌ఖాన్, జాతీయ స్థాయిలో పేరు పొందిన మరో ముస్లీం మైనారిటీల పార్టీ నాయకుడు మధ్య తీవ్ర స్థాయిలో సోషల్ మీడియాలో వాగ్వాదం జరుగుతుంది. సోషల్ మీడియాలో సవాళ్ల ప్రతిసవాళ్ల విసురుకుంటున్నారు. అనేక అంశాలకు సంబంధించి విభిన్న వాదనలు, సవాళ్ల సోషల్ మీడియాలో వివాదం చిలికి చిలికి గాలివానగా మారి దాడులు చేసుకునే పరిస్థితి



సమీర్ ఖాన్( ఫైల్)

వచ్చింది. బారాషహీద్ దర్గా వద్ద తలపడిన ముస్లీం మైనారిటీల నేతలు గొడవల నేపథ్యంలో వైసీపీ నేత సమీర్‌ఖాన్‌కు రెండు కత్తిపోట్లు పడ్డాయి. సమీర్‌ఖాన్‌పై దాడి చేసి ఘటనలో సయ్యద్ సమిని నాలుగో నగర పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కత్తిపోట్లకు గురైన సమీర్ ఖాన్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం అపోలో ఆసుపత్రికి తరలించారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమీర్‌ఖాన్‌ను పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బిబిసి కార్యాలయాల్లో ఐటి సోదాలు

### వివాదాస్పదమైన బిబిసి డాక్యుమెంటరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** దేశంలోని బిబిసి కార్యాలయాల్లో ఆదాయపు పన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. బిబిసి రెండు భాగాల డాక్యుమెంటరీని ప్రదర్శించిన వెనువెంటనే వచ్చిన ఈ సోదాల వ్యవహారం ఇపుడు వివాదస్పదం కావడంతోపాటు ప్రతిపక్షాలకు బిజెపిపై విమర్శలు సంధించేందుకు అవకాశం చిక్కింది. న్యూఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో ప్రస్తుతం ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఉన్నారని బిబిసి ప్రతినిధి ధృవీకరించారు. మేం అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నామని, ఈపరిస్థితి సత్వరమే సద్దుమణుగుతుందని భావిస్తున్నామన్నారు. బిబిసి జర్నలిస్టు ఒకరు మాట్లాడుతూ ఆదాయపు పన్నుశాఖ అధికారులు అన్ని ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. 2002 గుజరాత్ అల్లర్లపై బిబిసి ప్రసారంచేసిన రెండు భాగాల సీరియల్‌కు వెనువెంటనే ఈ దాడులు జరపడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ప్రధాని నరేంద్రమోడీపై బిబిసి ఇండియా ది మోడి క్వశ్చన్ అన్న పేరిట ఈ సిరీస్‌ను విడుదలచేస్తే ఈసిరీస్‌ను భారత్‌లో ప్రసారం కాకుండా కేంద్రం ఆంక్షలు ప్రకటించింది. కంపెనీ వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన డాక్యుమెంట్లకోసం ఐటి అధికారులు పదేపదే సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఐటిశాఖ కేవలం బిజినెస్ ఆవరణలు మాత్రమే సోదాచేసిందని వారా ప్రసార విభాగాల జోలికి వెళ్లలేదని ఐటిశాఖప్రతినిధులు చెపుతున్నారు. కేవలం కార్యాలయం వరకూ మాత్రమేనని ఎవరి ఇళ్లలోను, లేదా ప్రమోటర్లు, డైరెక్టర్ల నివాసాల్లో ఎక్కడా సోదాలు నిర్వహించలేదని తేలింది. ఈ దాడులను కాంగ్రెస్ పార్టీ భయాందోళనలకు గురిచేసే జిమ్మికులని ప్రకటించింది. ఆదాయపు పన్ను సర్వే ఆపరేషన్ బిబిసి కార్యాలయాల్లో జరుగుతున్న తీరును బట్టిచూస్తే మోడీ ప్రభుత్వం విమర్శలంటే ≫2

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపికి ఓ ఛాన్స్ ఇవ్వండి

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్




మంగళవారం కీలపూడి సమీపంలో జరిగిన సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**పిచ్చాటూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి చెందాలంటే టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కీలపూడి సమీపంలో మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ టిడిపి కంచుకోటగా ఉన్న సత్యవేడు నియోజకవర్గం ఓటమి ఎదుర్కొన్నాం. ఈ ఎన్నికల్లో టిడిపి నాయకులు ఏకతాటిపైకి నిలిచి టిడిపి పార్టీ విజయానికి కృషి చేసి మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. టిడిపి కంచుకోట చెక్కు చెదరలేదని నిరూపించాలని టిడిపి శ్రేణులుకు పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంథాను మారుస్తు వైకాపా ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వం ఘాటు వ్యాఖ్యలు చేస్తూ అడుగడుగునా నీరాజనాలు అందుకుంటూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా హామీలు ఇస్తు ఆప్యాయత పలకరిం పులతో ముందుకు సాగుతున్న లోకేష్ పాదయాత్రలో ప్రజల చేత నారా వారిఅబ్బాయి పాదయాత్రతో రాటు తేలేదు అంటూ మహిళలు హారతులు పడుతూ బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో పసుపు దళం నూతనోత్సాహంతో పాదయాత్రలో జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌తో ముందుకు కొన సాగుతున్నారు. నారాయణవనం మండలం నుంచి పిచ్చాటూరుమండలంలోని ప్రవేశించిన పాదయాత్ర సత్యవేడు టిడిపిపార్టీ ఇంచార్జి హెలెన్ స్థానిక టిడిపి నాయకులు గజమాలలతో స్వాగతం పలికారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ప్రకృతి వనరులు దోచుకున్నారంటూ మండిపడ్డారు.ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి 18నెలలుగా ఇసుకదోపిడి చేస్తూ ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇసుక అక్రమ రవాణా పై మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇసుక ట్రిప్పర్ 10వేలుకు దొరికితే నేడు వైకాపా ప్రభుత్వం హయాంలో లక్ష రూపాయలు విక్రయిస్తున్నారు. సామాన్యుడు ఇసుక కొనే పరిస్థితి లేదన్నారు. నాగలాపురం మండలం సురుటపల్లినందనం, బయటకొడియంబేడు వద్ద అక్రమఇసుకరవాణా చేస్తూ కోట్లు దోచుకుం ≫2

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ రద్దు 2లో

15-02Pg2exHMNWJQE:Layout 1 2/15/23 12:30 AM Page 1





మంగళవారం వర్చువల్ విధానంలో బటన్ నొక్కి పర్యాటక పోలీసు స్టేషన్లు ప్రారంభిస్తున్న సీఎం జగన్

# అతడిని గంటలోపే అరెస్టు చేశాం

≫ కలిగితే ప్రభుత్వం స్పందిస్తోందని తెలిపారు.మంగళవారం మంత్రి వనిత మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసారు.అంధ బాలిక హత్యకేసులో నిందితుడు గంజాయి తీసుకోలేదన్నారు. మద్యం సేవించాడన్నారు.నిందితుడు హతురాలు ఇరుగుపోరుగు వారని తెలిపారు. నిందితుడు వ్యక్తిగతకక్షలతో ఈ ఘా తుకానికి పాల్పడినట్లు వివరించారు.అతన్ని కఠినంగా శిక్షిస్తామన్నారు.ముఖ్యమంత్రి జగన్ గంజాయిపై ఉక్కుపాదం మోపారన్నారు.గంజాయి తోటలు ధ్వంసం చేయించి,గిరిజన ప్రాంతాల్లోని ఈ సాగుదారులకు పరివర్తన కార్యక్రమం కింద ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు,సాగుపంటలను కల్పిస్తున్నారన్నారు.గతంలో టీడీపీ హయంలో అనేక అక్రమాలు,మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరిగితే ప్రభుత్వం నిందితుల పక్షాన నిలిచి రాజీలు చేసారన్నారు.పుష్కరాలల్లో తొక్కిసలాట జరిగి 29చనిపోతే చంద్రబాబు ఎందుకు రాజీనామా చేయలేదన్నారు.కందుకూరు,గుంటూర్లుల్లో కలిసి చంద్రబాబు కార్యక్రమాల్లో 11 మంది చనిపోతే ఆయన ఎం దుకు ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయలేదన్నారు.

# బిబిసి కార్యాలయాల్లో ఐటి సోదాలు

≫ జడిసి పోతున్నదని తెలిపారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ తమ పార్టీ ఆదాని వ్యవహారంపై సంయుక్తపార్లమెంటరీ కమిటీ విచారణను డిమాండ్‌చేస్తోంటే ప్రభుత్వం బిబిసి వెంటపడుతోందని ఎద్దేవాచేసారు. కేంద్ర ప్రభుత్వం వినాశకాలే విపరీతబుద్ధే అన్నట్లు వ్యవహరిస్తోందని ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ మేం ఆదాని అంశంపై జెపిసి డిమాండ్‌చేస్తుంటే ప్రభుత్వం మాత్రం బిబిసి వెంటపడుతోందని విమర్శించారు. బిబిసి కార్యాలయాల్లో సోదాలకు సంబంధించి బిజెపి కూడా స్పందించింది. బిబిసి భారత్‌పై విషపూరిత ప్రచారంచేస్తోందని, ఈ ప్రచారానికి కాంగ్రెస్ అజెండా కూడా మద్దతుగా ఉన్నదని విమర్శించింది. ఈ ప్రచారం మొత్తం కాంగ్రెస్ మద్దతుతోనే జరుగుతోందని బిజెపి జాతీయ ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. ప్రపంచంలోనే బిబిసి అత్యంత అవినీతికరమైన సంస్థ అని విమర్శించిన బిజెపి ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ హయాంలో బిబిసిని భారత్‌లో నిషేధించిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానిమోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లో మంచి ప్రతిష్టతో ముందుకుపోతుంటే బిబిసి కావాలనే విషం చిమ్ముతోందని ఆయన విమర్శించారు. అదేసమయంలో రాహుల్ గాంధీ, ఆపార్టీ నాయకులు, ఇతర విపక్షాలు కూడా భారత్ అభివృద్ధి చెందడంపట్ల ఎంతో బాధపడుతున్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేసారు.

# ఇక ప్రత్యేక పోలీసు స్టేషన్లు

≫ చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉదో ్యగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు,ఇబ ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఏర్పాటు చేసామనా న్నరు.ఫోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు.మహిళా సంరక్షణ దిశగా ఏర్పాటుచేసిన దిశ యాప్‌లను 1.20కోట్లు డౌన్‌లోడ్ చేయించామన్నారు.దీని ద్వారా 6వేలమందికిపైగా యాప్‌లద్వారా సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి సహకరించామన్నారు.పోలీసులు దిశ యాప్ ద్వారా ఎస్ ఓఎస్ బటన్ నొక్కిన తరువాత క్షణం ఆలస్యం చేయకుండా రక్షణకు ఉపక్రమిస్తున్నారన్నారు.సమాచారం అందించిన వెంటనే స్పందిస్తున్నారన్నారు.అన్నలు,అక్కలు మాదిరిగా బాధితులకు సహకారం అందిస్తున్నారు. అందుకే ఈ యాప్‌లోడ్ చేసుకుంటే ఒక అన్న, తమ్ముడు,అక్క అందుబాటులో ఉన్నారను కొవచ్చునన్నారు.గతంలో ఎన్నడులేని విధంగా ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. పోలీసులు మీ స్నేహితులే అనే భావనను తీసుకుని రాగలిగామన్నారు.ఇంతకు ముందు జరగని రీతిలో పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు.పోలీసు స్టేషనల్లో మహిళా కానిస్టేబుళ్ళను రిసెప్షపి నిస్టులుగా పెట్టి తోడుగా నిలిచే కార్యక్రమం చేపట్టామన్నారు.పర్యాటకులకు అన్ని విధాలుగా భద్రతను కల్పించేందు కోసమే ఈ పోలీసుస్టేషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. యాత్రికులు నిర్భ యంగా పర్యాటక ప్రదేశాల్లో గడపేందుకు ఈ పోలీస్‌స్టేషన్లు ఉపయోగపడుతున్నాయన్నారు. ఇవన్ని పర్యాటకులు,భక్తులు కీలకంగా మహిళా భద్రతతో పాటుగా ఆ ప్రాంతంలో వారికి అసౌకర్యం కలుగకుండా చేసేందుకు చర్యలుగా చేపట్టామన్నారు.పర్యాటక పోలీసు స్టేషన్లుకు సంబంధించి ప్రత్యేకమై టెలిఫోన్ నెంబరు.రేడియో సెట్,ఫస్ట్ ఎయిడ్ బాక్స్,ఆ ప్రాంతానికి సం బంధించి మ్యాపు.అత్యవసర టెలిఫోన్ నెంబర్లు ఇచ్చి, ఆ ప్రాంతంలో ఉన్న పర్యాటకులు, యాత్రికులు నిర్భయంగా ఉండేం దుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తద్వారా పర్యాటక ప్రాంతాల్లోను, ఆధ్యాత్మిక ప్రాంతాల్లోను నిర్భయంగా గడిపెందుకు అవసరమైన భరోసా కల్పించే దిశగా ఇక మీదట ఈ పర్యాటక పోలీసు స్టేషన్లు పనిచేస్తాయన్నారు.ఇక ఈ స్టేషనల్లో సగం మంది మహిళా పోలీ సులుంటారన్నారు.వీరు మహిళా యాత్రికులు, భక్తులకు అండగా ఉంటారన్నారు.ఈ సదుపా యాలతో పర్యాటకులందరికి మంచి జరుగుతుం దన్నారు.ఈ స్టేషనుల్లో పనిచేసే సిబ్బంది అంకిత భావంతో వ్యవహరిం చాల న్నారు.ప్రభుత్వం తరపున,తన పక్షాన అందరికి పర్యాటక పోలీసుస్టే షన్లు ఏర్పాటు సందర్భంగా మంచి జరగాలనే కోరుతున్నారు.81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో హోంశాఖా మంత్రి తానేటి వనిత,డీజీపీ కేవీ రాజేంద్రనాద్‌రెడ్డి, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌భార్గవ్, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 250 విమానాల కొనుగోలు

≫ డియా చేపట్టిన తొలి ఆర్డర్‌కాగా ఎయిర్‌ఇండియాను సాధించినతర్వాత చేపట్టిన తొలి ఆర్డర్‌కూడా ఇదే. 17 ఏళ్లక్రితం బోయింగ్‌నుంచి 68, ఎయిర్బస్ నుంచి 43విమానాలను ఎయిర్‌ఇండియా కొనుగోలు చేసింది. అంతేకాకుండా తాజాగా 250 ఎయిర్బస్, 220 బోయింగ్ విమానాల కొనుగోలు విలువ మొత్తం 150 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. వచ్చే ఎనిమిదేళ్లపాటు వీటిని తయారీ సంస్థలు డెలివరీచేస్తాయి.

ఎయిర్‌బస్‌తో ఎయిర్‌ఇండియా ఒప్పందంపై ప్రధానిమోడీ ప్రశంసలుకురిపించారు. ఈ ఒప్పందం కారణంగా భారత్‌ఫ్రాన్స్ మధ్య వ్యూహాత్మక బంధం మరింత బలోపేతం అవుతున్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మరింత వృద్ధిచెందాలన్న భారత ఆకాంక్షలను చేరుకోవడంలోనూ ఈ డీల్ ఉపయోగపడనుందన్నారు. గడచిన 8 ఏళ్లలో విమానాశ్రయాల సంఖ్య 74నుంచి 147కి పెరిగిందన్నారు. ఉడాన్ స్కీంద్వారా మారుమూల ప్రాంతాలకుసైతంవిమాన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసిందని, రానున్న 15 ఏళ్లలో భారత్‌కు దాదాపు రెండువేల విమానాలు అవసరం ఉంటుందన్నారు. భారత్‌ఫ్రాన్స్ స్నేహపూర్వక బంధానికి ఈ ఒప్పందం మరోమైలురాయి అవుతుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మ్యాక్రాన్ అన్నారు.



నిందితుడిని మీడియాకు చూపిస్తున్న పోలీసులు

## అంధబాలిక హత్యకేసులో

# నిందితుడు రాజు అరెస్ట్

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లిలో అంధబాలిక ఏస్తేరు రాణి హత్య కేసులో నిందితుడు కుక్కల రాజును పోలీసులు అరెస్ట్ చేసారు.మంగళవారం అతన్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు.జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ వకుల్ జిందాల్ ఈ అంశంపై మాట్లాడుతూ బాలికతో రాజు అసభ్యంగా ప్రవర్తించడాని ఆమె తల్లి మందలించింది. అది మనస్సులో పెట్టుకున్న అతను మరుసటి రోజు ఆమె గొంతుకోసి హత్యచేసాడు. మద్యం మత్తులోనే నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని గంజాయి తీసుకోలేదని పోలీసులు తెలిపారు.ఇప్పటి వరకు రాజుపై రౌడీషీట్ లేదని తెలిపారు. ఎన్టీఆర్ కట్టపై నివశించే హతురాలు ఏస్తేరుది అత్యంత పేద కుటుంబం.ఆమె తల్లి మనోహరమ్మ కూలీ పనులు చేస్తుంటుంది.తండ్రి గన్నవరం దగ్గర కూలీపనులు చేస్తుంటారు. రాణికి చిన్న వయస్సులోనే కంటి చూపు దెబ్బతింది.తల్లి ఆమెను ఇంటివద్దనే ఉంచి పనులకు వెళ్ళు తుంది. ఈ క్రమంలోవారి ఇంటికి దగ్గరలో ఉంటే నగపోగు దయానందరాజు అలియాస్ కుక్కల రాజు(30) గంజాయి తాగి ఆదివారం సాయంత్రం రాణి ఇంట్లో చోరబడ అసభ్యంగా వ్యవహరించడంతో ఆమె ప్రతిఘటించింది. దాంతో వెళ్ళిపోయాడు. మనోహరం ఇంటికి వచ్చిన తరువాత జరిగింది తల్లికి వివరించింది. ఆమె తన సోదరితో కలిసి రాజును నిలదీయగా అతను తప్పయిందని చెప్పడంతో,పెద్ద మనుష్యుల జోక్యంతో మందలించి వచ్చారు.దీంతో కక్ష పెంచుకున్న రాజు ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఇంట్లోకి చోరబడ్డాడు. రాణిపై దాడి చేసాడు. నిందితుడు తనకు తానుగా పోలీసులకు లొంగిపోగా, అతన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు మీడియాకు తెలిపారు.

# టిడిపికి ఓ ఛాన్స్ ఇవ్వండి

≫టున్నారు. జిల్లా మంత్రి పెద్ది రెడ్డి కనుసన్నల్లోనే ఇసుక రవాణా చేస్తూ కోట్లు దోచుకుంటున్నారు. జిల్లా మంత్రి పెద్ది రెడ్డి కనుసన్నల్లోనే ఇసుక గ్రావెల్ దోపిడి జరుగుతుందని ఆరోపించారు. జగన్‌ది అధికార బలం అయితే మనది యువగళం అన్నారు. నాడు ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి మధ్యం నిషేదం దశలవారీగా అమలు చేసి అక్క చెల్లెమ్మలు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతాను అన్నారు. నేడు ప్రభుత్వం దశల వారిగా మధ్య దుకాణాలు పెంచుకుంటూ పోతున్నారని ఎద్దేవా చేసారు. టిడిపి పభుత్వం హయాంలో చెరుకు ప్యాక్టరీలు నాలుగు చెరుకు క్రషింగ్ చేస్తున్నాయి. నేడు ప్యాక్టరీలు మూతపడి రైతులకు బకాయిలు చెల్లించుకుండా ప్యాక్టరీ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారు. ధర స్థిరీకరణ చేసి రైతులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరల ఇస్తున్నారన్నారు. నేడు రైతులకు ధరల పక్కన పెడితే కనీసం చెరుకు కటింగ్ చేసుకునే పరిస్థితులు లేవన్నారు.



బెంగళూరులో ఏరో ఇండియా సందర్భంగా నిర్వహించిన రక్షణమంత్రుల సదస్సులో రాజ్‌నాథ్ తదితరులు

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:14/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 764655
2nd Prize Rs.7000/- 72206
3rd Prize Rs.3500/-
16576 20667 34901 50292 51273
68919 86281 89232 95366 97338
4th Prize Rs.200/-
1686 1986 2902 3131 3527 4720 4772
5031 5226 6027
5th Prize Rs.100/-
3448 3927 4361 4544 6723 7485 8028
8378 9014 9939
6th Prize Rs.50/-
0096 1610 3318 4891 5844 7445 9227
0378 1634 3421 4899 6035 7663 9281
0642 1637 3453 4966 6242 7800 9436
0653 1785 3556 5001 6309 7836 9475
0698 1806 3726 5212 6432 7841 9496
0764 1917 3763 5283 6513 8241 9630
0790 1954 3986 5322 6618 8413 9668
0819 1997 4067 5420 6635 8474 9864
0821 2037 4156 5500 6697 8523 9910
0930 2092 4581 5532 6774 8593 9915
1004 2200 4714 5656 6896 8633
1190 2373 4788 5660 6901 8778
1302 2631 4826 5718 7014 8812
1439 2775 4857 5719 7030 9126
1501 2805 4889 5838 7304 9165

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 185167
2nd Prize Rs.7000/- 49014
3rd Prize Rs.3500/-
00343 01819 17534 31196 36672
45314 47843 50125 51063 81434
4th Prize Rs.200/-
0213 2180 4646 5072 5181 5579 6510
6775 7394 7854
5th Prize Rs.100/-
3727 3843 4323 4669 5482 6182 6656
8927 9767 9846
6th Prize Rs.50/-
0193 1280 3566 4588 5924 7296 8961
0254 1371 3600 4614 6076 7433 8971
0273 1845 3629 4663 6198 7584 9024
0391 1959 3640 4665 6324 7585 9043
0484 2081 3784 4781 6415 7643 9094
0716 2143 3815 4974 6442 7699 9256
0771 2187 3949 4987 6481 7732 9417
0854 2200 3963 5002 6691 7873 9769
0881 2432 4076 5010 6826 8166 9804
1007 2802 4090 5425 6892 8291 9968
1081 2829 4124 5432 6922 8420
1188 2896 4185 5751 6948 8545
1202 2929 4201 5824 6958 8561
1231 3016 4407 5916 7133 8562
1264 3087 4467 5919 7243 8800

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:14/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 691743
2nd Prize Rs.7000/- 13082
3rd Prize Rs.3500/-
04145 24893 32640 40082 41777
41892 47633 59690 80498 96933
4th Prize Rs.200/-
1166 1327 2320 2555 4368 4391 6089
7892 8554 8626
5th Prize Rs.100/-
0041 0056 2540 3974 4021 4563 5513
7024 7518 9024
6th Prize Rs.50/-
0021 1704 3023 4813 5946 7419 9358
0038 1744 3039 4830 6065 7587 9373
0296 1748 3070 4843 6357 7708 9424
0376 2054 3382 4851 6413 7785 9508
0490 2096 3423 4958 6488 7825 9589
0571 2110 3618 5082 6494 7912 9719
0653 2211 3621 5312 6495 8037 9776
0845 2249 3784 5375 6560 8198 9929
0919 2295 4050 5505 6619 8340 9951
0934 2583 4051 5585 6624 8401 9997
1351 2646 4064 5601 6661 8594
1526 2679 4102 5660 6673 8743
1677 2810 4119 5793 6832 9014
1681 2853 4485 5828 7112 9214
1683 2854 4567 5857 7391 9264

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 564469
2nd Prize Rs.7000/- 90179
3rd Prize Rs.3500/-
11621 20981 33968 37732 46939
48389 56176 61898 63497 87481
4th Prize Rs.200/-
0218 0663 1079 2120 5178 5670 7602
7972 8418 9817
5th Prize Rs.100/-
1291 3072 6152 6900 8184 8553 8766
9209 9226 9809
6th Prize Rs.50/-
0013 1651 4192 5620 7030 8068 9372
0256 1823 4199 5717 7046 8073 9606
0310 2030 4272 5933 7180 8219 9627
0345 2222 4312 5965 7232 8318 9638
0346 2248 4364 5974 7246 8337 9711
0428 2484 4382 5986 7318 8408 9798
0482 2661 4687 5990 7416 8497 9833
0672 2696 4776 6123 7427 8630 9890
0880 3084 4802 6162 7589 8882 9897
0898 3208 4930 6453 7812 8960 9917
1339 3302 5170 6456 7868 8973
1340 3311 5551 6639 7901 9094
1369 3485 5573 6839 7924 9192
1402 3561 5587 6913 7999 9236
1580 3882 5603 6965 8002 9342

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:14/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 239128
2nd Prize Rs.7000/- 93910
3rd Prize Rs.3500/-
14482 15408 19823 22227 41745
56430 84843 85171 95581 97476
4th Prize Rs.200/-
0537 1505 2105 2367 4497 5014 5299
6239 8694 8725
5th Prize Rs.100/-
0600 4024 4415 5886 6124 6283 6345
7295 7334 9295
6th Prize Rs.50/-
0026 1275 2311 3969 5108 7550 8573
0044 1276 2381 4043 5250 7570 8839
0138 1329 2410 4099 5470 7580 8880
0308 1494 2710 4236 5696 7784 8896
0362 1526 2777 4278 5832 7788 8986
0369 1563 2857 4320 5870 7924 9049
0451 1658 2928 4371 5991 7991 9372
0596 1743 2975 4420 6253 8000 9850
0650 1842 2985 4596 6567 8110 9889
0706 1875 3112 4707 6568 8350 9890
0800 1906 3275 4875 6815 8368
0828 2168 3406 4885 6895 8420
1024 2209 3450 4988 7049 8495
1139 2242 3800 4995 7071 8496
1201 2301 3922 5030 7307 8562

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 328584
2nd Prize Rs.7000/- 06485
3rd Prize Rs.3500/-
11136 26144 26490 30508 35035
37104 61370 68927 73403 80346
4th Prize Rs.200/-
0486 0528 1076 2380 3154 4130 4262
4921 7202 9668
5th Prize Rs.100/-
0021 1354 1641 3030 3368 4355 5013
7975 8549 9404
6th Prize Rs.50/-
0120 1236 3769 5645 6544 7717 8725
0235 1244 4069 5649 6671 7908 8912
0316 1358 4127 5662 6735 8018 9243
0417 1457 4356 5836 6838 8022 9391
0461 1865 4466 5901 6868 8096 9423
0482 2045 4504 5949 7001 8119 9446
0625 2086 4543 5954 7169 8120 9496
0684 2095 4674 5967 7254 8154 9617
0798 2176 4824 6020 7306 8189 9640
0817 2197 4883 6071 7312 8359 9837
0819 2326 4979 6088 7343 8537
0829 2613 5187 6098 7523 8539
0894 2766 5252 6134 7525 8566
1105 3249 5311 6305 7633 8638
1227 3281 5626 6539 7690 8644

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:14/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 542920
2nd Prize Rs.7000/- 91830
3rd Prize Rs.3500/-
08052 15107 16178 29373 44688
46844 52053 57333 75772 92837
4th Prize Rs.200/-
1277 1691 3887 4672 5186 5806 6311
7856 8092 9949
5th Prize Rs.100/-
1092 2568 3625 4253 4516 5204 5506
5749 6402 9956
6th Prize Rs.50/-
0014 1074 2126 3836 5338 7106 8720
0050 1098 2437 4113 5520 7116 8750
0311 1176 2481 4308 5585 7156 8781
0391 1280 2929 4310 5703 7206 8900
0408 1294 2983 4364 5867 7498 8904
0409 1332 3006 4417 6143 7862 8910
0448 1337 3037 4471 6184 7916 9347
0459 1412 3084 4472 6245 7985 9468
0552 1442 3189 4575 6404 8208 9598
0684 1479 3325 4591 6406 8259 9691
0790 1517 3394 4613 6430 8429
0808 1656 3525 4716 6617 8483
0962 1899 3599 4798 6877 8566
1005 2072 3793 4906 6929 8632
1068 2097 3800 5009 7035 8634

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 941352
2nd Prize Rs.7000/- 46290
3rd Prize Rs.3500/-
06438 07603 24861 28466 36180
48291 71591 77822 83730 84552
4th Prize Rs.200/-
1707 2664 3031 5525 6568 7937 8193
8367 8608 9515
5th Prize Rs.100/-
0306 2085 3242 5940 6794 7175 7507
9136 9366 9437
6th Prize Rs.50/-
0081 1870 3493 4853 5905 7920 9067
0162 1881 3618 4929 6107 7996 9135
0203 1953 3769 5155 6312 8097 9308
0464 2024 3902 5251 6423 8155 9416
0469 2109 3978 5308 6739 8329 9463
0670 2139 4162 5317 6761 8376 9466
1055 2275 4252 5405 6922 8384 9469
1134 2367 4358 5406 7137 8694 9690
1227 2568 4413 5447 7214 8752 9942
1267 2634 4430 5516 7326 8776 9968
1275 2668 4473 5527 7359 8791
1337 2818 4553 5536 7406 8817
1513 3005 4636 5577 7491 8852
1643 3186 4638 5578 7757 8860
1747 3401 4739 5658 7826 9002

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:14/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 275845
2nd Prize Rs.7000/- 59181
3rd Prize Rs.3500/-
00068 08199 19316 21745 26153
28364 30398 36872 44594 68872
4th Prize Rs.200/-
0075 0680 2405 2656 3545 4367 5858
5986 6030 7733
5th Prize Rs.100/-
0732 1028 1049 3785 3854 4717 5107
6300 6532 7898
6th Prize Rs.50/-
0097 1791 3588 5780 7133 8379 9342
0159 2008 3829 5794 7148 8435 9345
0297 2185 4375 5927 7184 8504 9366
0521 2244 4390 5940 7187 8746 9441
0549 2303 4427 5966 7269 8797 9465
0630 2455 4790 5990 7277 8808 9519
0635 2490 4796 6026 7334 8819 9587
0755 2831 4848 6038 7374 8861 9615
0801 2835 4967 6116 7462 8882 9627
0894 2892 5081 6117 7540 8986 9809
1168 3052 5165 6130 7549 9025
1320 3098 5243 6402 7567 9081
1336 3376 5319 6486 7591 9204
1618 3525 5532 7053 7603 9295
1647 3575 5590 7123 7944 9319

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 134817
2nd Prize Rs.7000/- 54409
3rd Prize Rs.3500/-
18022 18209 18923 21252 21811
31474 53269 66843 69574 73819
4th Prize Rs.200/-
1304 2064 3567 4421 4707 4974 7414
7467 8843 9046
5th Prize Rs.100/-
0702 0722 1522 2810 3195 4399 5281
6441 8735 8779
6th Prize Rs.50/-
0375 1801 3207 4627 6079 7473 9124
0387 1885 3289 4642 6138 7502 9279
0427 1893 3341 4772 6167 7629 9338
0509 1948 3515 4921 6338 7882 9466
0662 1970 3606 5115 6492 8024 9548
0769 1992 3676 5122 6539 8107 9566
0921 2168 3776 5191 6737 8173 9666
0987 2221 3936 5208 6806 8184 9748
1088 2250 4044 5318 6857 8400 9873
1258 2296 4121 5334 7018 8648 9890
1362 2332 4166 5416 7170 8728
1364 2508 4274 5435 7208 8802
1536 2817 4330 5731 7216 8808
1687 2858 4394 6031 7237 8825
1707 2919 4447 6037 7375 8986

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:14/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 952147
2nd Prize Rs.7000/- 52968
3rd Prize Rs.3500/-
17219 17708 28631 39443 41636
52365 63801 74320 85229 96521
4th Prize Rs.200/-
0979 2901 4558 5514 6910 7502 7863
8028 8801 9736
5th Prize Rs.100/-
1890 2617 3539 5869 5879 7508 7669
8834 9052 9260
6th Prize Rs.50/-
0030 1036 2836 3750 5113 6152 8690
0056 1091 2859 3754 5198 6206 8731
0342 1094 2872 3950 5226 6509 8830
0343 1550 2911 3984 5361 6955 9061
0354 1796 3037 4026 5395 6996 9139
0518 1833 3173 4033 5462 7062 9414
0525 2034 3191 4140 5463 7097 9658
0618 2077 3216 4203 5504 7127 9794
0630 2232 3226 4450 5522 7487 9861
0691 2257 3283 4484 5625 7646 9926
0821 2261 3481 4531 5670 7767
0844 2519 3601 4635 5712 8012
0845 2587 3625 4653 5984 8157
0892 2610 3642 4766 6073 8230
0975 2628 3731 4889 6142 8443

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 638490
2nd Prize Rs.7000/- 51854
3rd Prize Rs.3500/-
16703 27620 38747 49474 51381
62414 73292 73766 84221 95109
4th Prize Rs.200/-
1669 2622 2641 3069 3220 4756 5212
6122 6211 6930
5th Prize Rs.100/-
0270 0345 0574 1241 4225 4358 5930
6197 8762 9626
6th Prize Rs.50/-
0074 1449 2907 4249 5939 8031 8969
0151 1451 2915 4270 6106 8050 8970
0325 1478 3174 4363 6343 8057 8973
0354 1532 3203 4535 6454 8252 9081
0468 1544 3285 4577 6469 8298 9261
0555 1648 3384 4691 6696 8301 9348
0669 1744 3559 4782 6797 8330 9593
0809 2016 3562 4986 6818 8369 9841
0898 2082 3637 5353 6867 8413 9864
1139 2483 3711 5371 7300 8510 9913
1195 2489 3830 5512 7513 8610
1202 2543 3869 5534 7603 8831
1349 2589 3884 5579 7610 8844
1358 2645 4158 5605 7661 8882
1370 2881 4168 5822 8011 8893

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ రద్దు

## జస్టిస్ లావు నాగేశ్వరరావు నాయకత్వంలో ఏకసభ్యకమిటీ ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌క్రికెట్ అసోసియన్ కమిటీ రద్దు అయింది. భారత సర్వోన్నత న్యాయస్థానం తీర్పుచెపుతూ ప్రస్తుతం హెచ్‌సిఎలో ఉన్న కమిటీని రద్దుచేసి ఆస్థానంలో ఏకసభ్య కమిటీని నియమించింది. ఈ నూతన కమిటీకి జస్టిస్ లావునాగేశ్వరరావు నాయకత్వంలోపనిచేస్తుంది. ఇకపై హెచ్‌సిఎ వ్యవహారాలన్నీ ఈ కమిటీయే చూసుకుంటుందని స్పష్టంచేసింది. కొత్త కమిటీ ఆధ్వర్యంలోనే హెచ్‌సిఎ ఎన్నికలు నిర్వహించాలని సీనియర్‌న్యాయవాది సిద్ధార్థదవే కోరారు. గతంలో లావునాగేశ్వరరావు ఆధ్వర్యంలోనే ఇండియన్ ఒలింపిక్‌సంఘం ఎన్నికలకళావాల ఖరారయిందని ఆయన సుప్రీంకోర్టుకు నవివరించారు. ఇప్పటికే ఐఓఎ ముసాయిదా రాజ్యాంగాన్ని పర్యవేక్షిస్తుననఆనరనికూడా తెలిపారు. ఆయన వాదనలు విన్న సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. జస్టిస్ లావునాగేశ్వరరావుఇచ్చే నివేదికను బట్టి తదుపరి ఆదేశాలు జారీచేస్తామని ప్రకటించింది. హెచ్‌సిఎలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని చాలా రోజులుగా ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. టీమిండియా మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ నేతృత్వంలోఉన్న హెచ్‌సిఎపై ఇదే కమిటీలోనిమరికొందరు విమర్శల వర్షం కురిపించారు. అలాగే గత ఏడాది టి20 మ్యాచ్ సమయంలో టికెట్ల అమ్మకాలపరంగా పెద్ద రగడ జరిగింది. అన్ని టికెట్లు ఆన్‌లైన్లఓ అమ్మాలని డిమాండ్లు వచ్చాయి. అయితే వీటిని అజహర్ కార్యవర్గం పట్టించుకోలేదు. దీనిపై తెలంగాణ క్రీడామంత్రి కూడా సీరియస్ అయ్యాయి. టికెట్ల అమ్మకాల్లో లోపాలుంటే సహించబోమన్నారు. మరికొన్ని రోజుల్లోనే ఐపిఎల్‌ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉప్పల్‌స్టేడియంలో మ్యాచ్‌లు ఉంటాయి. వీటి టికెట్లను ఎలా అమ్ముతారో అని ఇప్పటికే కొందరు సందేహాలు వెలిబుచ్చారు. ఇలాంటిక్రమంలో సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. వర్గపోరుతో హెచ్‌సిఎలో కుమ్ములాటలు జరుగుతున్నాయని వినిపిస్తున్న నేపథ్యంలోకొత్త కమిటీ అయినాపరిస్థితిని చక్కదిద్దుతుందన్న ఆశలతో క్రికెట్ ఫాన్స్ ఎదురుచూస్తోంది.

# తెలంగాణలో 11వేల సభలకు ప్లాన్

## బిజెపి భయంతోనే కాంగ్రెస్, బిఆర్ఎస్ దగ్గరవుతున్నాయి

### బిజెపి తెలంగాణ ఇంచార్జ్ తరుణ్‌చుగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు బిజెపి అన్ని ప్రయత్నాలు చేస్తుందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో త్వరలోనే జన సంఘ్ సభలు నిర్వహిస్తామన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌తో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ భేటి అయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ నుంచి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ఎవరైనా గెలుస్తామని చెప్తారు. కానీ కాంగ్రెస్ నేతలు ఓడిపోతామని చెపుతున్నారని అన్నారు. ఓడిపోతామని తెలిసికూడా యాత్రలు ఎందుకూ అంటూ ప్రశ్నించారు. 119 స్థానాల్లో బిజెపి గెలుస్తుందని, ఎన్నికలకు ముందు సపరేటుగా పోటీ చేసి ఎన్నికల తరువాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటే అది ప్రజలను మోసం చేయడమే అన్నారు. మోడి నిజాయితీ పరులు కాబట్టి ప్రజలు మాకే ఓటేస్తారని ధీమా వ్యక్తంచేశారు. సిఎం కెసిఆర్ ఇంకా ఈటల రాజేందర్ తన మనిషి అనుకుంటున్నారన్నారు. తెలంగాణ నూతన సచివాలయంపై మరోసారి స్పందించారు. సచివాలయం డోమ్ కూల్చివేస్తామన్న మాటలకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ సచివాలయంపై తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా రూపొందిస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, లెఫ్ట్ పార్టీలు కలిసి పోటీ చేస్తాయని, దీనిపై ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. అనంతరం తరుణ్‌చుగ్ మాట్లాడుతూ త్వరలోనే ప్రజాసంగ్రామ యాత్ర రెండో దశ మొదలవుతుందన్నారు. మార్చి 31వ తేది వరకు ఈ సమావేశాలు సభలు నిర్వహిస్తామన్నారు. ప్రధానమంత్రి బహిరంగ సభ త్వరలో నిర్ణయిస్తామన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధానమంత్రిపై, బిజెపిపై నమ్మకం ఉందన్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి, కుటుంబ పాలన కొనసాగుతుందని మండి పడ్డారు. తెలంగాణలో అవినీతి గల్లీ స్థాయి నుంచి ఢిల్లీ పంజాబ్ స్థాయి వరకు వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రజల సమస్యలపై కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానిని విమర్శించేందుకు పెట్టుకున్నారన్నారు. సిఎం కెసిఆర్ డిప్రెషన్‌లో ఉన్నాడని, కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్‌పై ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కలలుగనేది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కలలు కంటుందని వ్యంగ్రాస్త్రాలు సంధించారు. కుటుంబ పాలన, అవినీతి పాలన, రైతుల వ్యతిరేక పాలన, నిరుద్యోగ వ్యతిరేక పాలన బిఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీ టీం కాంగ్రెస్ పార్టీ అని, ప్రధానమంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన బిజెపి తెలంగాణ అధికారంలోకి వస్తుందన్నారు. 119 స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందన్నారు. పార్టీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ నేతృత్వంలో ప్రజాగోస బిజెపి భరోసా నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా 11వేల సభలు నిర్వహించనున్నట్లు చుగ్ చెప్పారు. ప్రతి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100కు తగ్గకుండా సభలు జరుపుతామని స్పష్టం చేశారు. ఈ మీటింగ్స్‌కు కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరవుతారని అన్నారు. చివరగా హైదరాబాద్‌లో ప్రధాని మోడి అధ్యక్షతన భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నట్లు తరుణ్‌చుగ్ చెప్పారు. రాష్ట్రంలో బిజెపి బలోపేతం కోసం బండి సంజయ్ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారని ప్రశంసించారు.

## వారం - వర్జ్యం

**15-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ

దశమి రా.12-51; జ్యేష్ఠ రా.08-32

వర్జ్యం లేదు

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చిరు వ్యాపారులకు పోటీ.

**వృషభం:** హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్థిరాస్తులు లభిస్తాయి.

**సింహం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి. చర్చలు వాయిదా.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగం లభిస్తుంది. సొంతింటి స్వప్నం సాకారం.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృశ్చికం:** పెట్టుబడులు లాభిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** సాహస నిర్ణయాలు అమలు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

15-02Pg3exHMNWJQE:Layout 1 2/15/23 12:30 AM Page 1



# నేటి నుంచి మూడవ రైల్వే లైన్ నిర్మాణం పనులు

**రైలు రవాణా వ్యవస్థకు అంతరాయం**

**పలు రైళ్ల రద్దు**

**మరికొన్ని పాక్షికం..**

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్, ఖాజీపేట-బల్హార్షా సెక్షన్ లోని మకోడి-విరుర్ రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న 3వ రైల్వేలైన్ నిర్మాణపు పనులు తుది దశకు చేరుకున్నాయి. దీంతో ఈ రైలు వర్గానికి రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే నాన్-ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడం తోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఖాజీపేట నుంచి బల్హార్షా వెళ్లే నెంబర్ 17035 ఎక్స్‌ప్రెస్ రైలును ఫిబ్రవరి 15 నుంచి 24 వరకు రద్దు చేశారు. అలాగే బల్హార్షా నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 17036 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 25 వరకు, సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్ నగర్ వెళ్లే నెంబర్ 12757 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12758 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు నాందేడ్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07854 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 24 వరకు, నిజామాబాద్ నుంచి నాందేడ్‌వెళ్లే నెంబర్ 07853 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 16 నుంచి 25 వరకు, కాచిగూడ నుంచి కరీంనగర్‌వెళ్లే నెంబర్ 07793 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 నుంచి 24 వరకు కరీంనగర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07794 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 14 నుంచి 24 వరకు, పూర్ణా నుంచి ఆదిలాబాద్‌వెళ్లే నెంబర్ 07776 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్07596 ఎక్స్‌ప్రెస్, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, ఖాజీపేట నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వెళ్లే నెంబర్ 17003 ఎక్స్‌ప్రెస్, బల్హార్షా నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 17004 ఎక్స్‌ప్రెస్‌ను, సిర్పూర్ టౌన్ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07766 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను కరీంనగర్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07894 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 14 నుంచి 24 వరకు రద్దు చేశారు. కరీం నగర్ నుంచి సిర్పూర్ నగర్ వెళ్లే నెంబర్ 07765 ఎక్షప్రెస్‌ను, నిజామాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07893 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 16 నుంచి 25 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు:** డోన్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 14 నుంచి 24 వరకు నాందేడ్-నిజామాబాద్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 14 నుంచి 24 వరకు నాందేడ్-నిజామాబాద్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. నిజామాబాద్ నుంచి పూణే వెళ్లే నెంబర్ 11410 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు, పంఢాపూర్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 01414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి 24 వరకు, నిజామాబాద్ నుంచి పంఢాపూర్ వెళ్లే నెంబర్ 01413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 25 వరకు నిజామాబాద్-నాందేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఆదిలాబాద్ నుంచి పర్లి వెళ్లే నెంబర్ 07775 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 25 వరకు ఆదిలాబాద్-పూర్ణల మధ్య, భద్రాచలం నుంచి బల్హార్షా వెళ్లే నెంబర్ 17033 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు వరంగల్లు- బలా ర్హాల మ ధ్య, సిర్పూర్ టౌన్ నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్ 17034 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 నుంచి 24 వరకు సిర్పూర్ టౌన్-వరంగల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపనలు



**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రమంత్రి ఏపీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమరావతి పట్టణ ప్రాంతంలో ఆయన కేంద్ర పురావస్తు శాఖకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. అంతకు ముందు పట్టణంలో వేంచేసియున్న పురాతన శ్రీఅమరలింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శించి, పూజలు జరిపారు. ఆయనకు ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమరలింగేశ్వరస్వామివారి ఆలయం ఎంతో పురాతనమైందన్నారు. ఆ చారిత్రక విశిష్టతకు అనుగుణంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు అవసరమైన నిధులను అందిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా, బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రూ.84లక్షలతో తిరుపతి ఎస్వీహైస్కూల్ మైదానం అభివృద్ధి

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి సంబంధించి తిరుపతిలో ఉన్న ఎస్వీహైస్కూల్ మైదానాన్ని 84లక్షల రూపాయలతో అభివృద్ధిచేయనున్నామని టిటిడి జెఇఓ సదాభార్గవి తెలిపారు. ఈ మైదానంలో టిటిడి ఉద్యోగులు రెగ్యులర్‌గా పలురకాల క్రీడలు ఆడుకునేందుకువీలుగా తీర్చిదిద్దే పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. టిటిడి ఉద్యోగులు ఎస్వీ మైదానంలో ప్రస్తుతం క్రికెట్, వాలీబాల్, షటిల్ కోర్టులతో బాటు రిక్రియేషన్ హాల్లో టేబుల్ టెన్నీస్, క్యారమ్స్, చెస్ క్రీడలూ ఆడేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. రానున్న ఆరునెలల్లో ఇతరక్రీడా పరికరాలను సమకూర్చి, గోడలకు క్రీడాంశాలతో కూడిన చక్కటి పెయింటింగ్‌తో మైదానాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఉద్యోగులుసంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండి భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలని జెఇఓ సదాభార్గవి కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగసంఘాల నాయకుడు చీర్లకిరణ్ డిప్యూటీ ఇఓ స్నేహలత, ఇఇ మురళి పాల్గొన్నారు.

## రైళ్లపై రాళ్లు విసరడం చట్టరీత్యా నేరం

### రైల్వే ఆస్తులకు నష్టం కలిగించవద్దు

### ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రైళ్లపై రాళ్లు విసరడం, రువ్వడం వంటి దుశ్చర్య కార్య కలాపాలకు పాల్పడటం ద్వారా రైల్వే ఆస్తులకు నష్టం కలిగించ వద్దని దక్షిణ మధ్య రైల్వే ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది. జాతీయ ఆస్తులలో అంతర్భాగమైన రైల్వే శాఖ ఆస్తులపై, రైళ్లకు విఘాతం, రైల్వే వ్యవస్థకు నష్టం కలిగించే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే హెచ్చరించింది. కేవలం సేవ దృక్పథ భావంతో, అనేక విపత్కర పరిస్థితుల్లో దేశ ప్రజల అవసరాలను, దేశాభివృద్దిని దృష్టిలో ఉంచుకుని జాతీయ రైల్వే 160 సంవత్సరాలుగా దేశ ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న రైల్వే శాఖకు చెందిన రైళ్లపై, వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై గుర్తు తెలియని వ్యక్తులు రైళ్లపై రాళ్లు వినడం/రువ్వడాన్ని రైల్వేశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఈ తరహా సంఘటనలు, సంఘ వ్యతిరేక, విద్రోహ చర్యల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగటమే కాకుండా, రైల్వే వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైల్వే శాఖ పేర్కొంది. కావున రైళ్లపై రాళ్లు విసరడం/రువ్వడం వంటి దుశ్చర్య కార్యకలాపాలకు పాల్పడటం ద్వారా రైల్వే ఆస్తులకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతుందని, రైల్వే ఆస్తులకు ఎలాంటి నష్టం కలిగించ వద్దని ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# దేశంలో టెర్రరిజం తగ్గుముఖం

### రాజధానిగా విశాఖ మంచి నిర్ణయం

### తిరుమలలో అఖిలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి ఛైర్మన్ బిట్టా



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశంలో టెర్రరిజం తగ్గుముఖం పట్టిందని, ఇతర దేశాలకు భారత్ ధీటుగా నిలబడుతోందని అఖిలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి ఛైర్మన్ మణీందర్ సింగ్ జీత్ బిట్టా వ్యాఖ్యానించారు. నార్కో టెర్రరిజాన్ని అంతమొందించడానికి విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నారు. ఉగ్రవాదం పట్ల ప్రధాని మోదీ ఎక్కడా రాజీపడటం లేదని అన్నారు. భారతదేశం అభివృద్ధి ధ్యేయంగా పనితీరు సాగిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకుని కేంద్ర బలగాలు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల ముందు వచ్చినప్పటికంటే ఆంధ్రప్రదేశ్ ఇప్పుడుబాగా అభివృద్ధి చెందిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తోందని బిట్టా కితాబిచ్చారు. విశాఖ రాజధానిగా నిర్ణయించడం మంచి నిర్ణయమని అన్నారు. పేదప్రజలకు అందిస్తున్న పథకాలు దేశానికే ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా ఉం దన్నారు. టర్కీపాలకులు పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉన్నా ఆపద సమయంలో మాన వత్వంతో భారత్ ఆదుకుంటుందన్నారు. తమిళనాడు ప్రభుత్వం ఎల్‌టిటిఇ ప్రభాకరన్ విధానాలకు అనుకలమా?లేక భారతదేశపు విధానాలకు అనుకూలమా అనేది స్పష్టం చేయాలని పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీని చంపినవారిని కూడా విడిచిపెట్టామని బిట్టా తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యను అందించినపుడే భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అఖిలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి ఛైర్మన్ బిట్టా మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆయన వేం కటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బిట్టా అతిధిగృహంలో మీడి యాప్రతినిధులతో పలు అంశాలపై మాట్లాడారు.



జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

## మావోయిస్టుల ప్రాబల్యం తగ్గింది

### గిరిజన యువతకు ఉపాధి కల్పనపై పోలీసులు కృషి

### రంపచోడవరం ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తూర్పుమన్యంలో మావోయిస్టులు ప్రాబల్యం తగ్గిందని రంపచోడవరం ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా వచ్చారు. ఎఎస్పీకి రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయుధ గదిని చూసారు. స్పందన సెల్‌ను చూసి, రికార్డుల తనిఖీలను నిర్వహించారు. పాత్రికేయులుతో మాట్లాడుతూ గిరిజన యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జిడి కానిస్టేబుల్స్‌కు ఎంపికలో గిరిజన యువకులకు రంపచోడవరంలో వైటిసి సెంటర్ నందు ఉచిత వసతులతో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. స్ఫూర్తి, ప్రేరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. గంజాయి, సారా వంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్ళకుండా పరివర్తన అనే కార్యక్రమం ద్వారా తమ పోలీసులు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు నిబంధనలు పాటించని వాహనదారులకు అపరాధ రుసుం వేస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపటంపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను వాహన తనిఖీల్లో చేస్తున్నారన్నారు. ఏరియా డామినేషన్, కల్వర్టు చెకింగ్ వంటి విధులను చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థులు మరలా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి, సారా వైపు వెళ్ళే వారిని నివారిస్తూ ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పనకు పోలీసులు కృషి చేస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, ఎస్ఐలు కె.షరీఫ్, తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, అడిషినల్ ఎస్ఐ యం.యస్. యన్.రాజు, ఎఎస్ఐలు వై.యస్.లత, పి.సత్తిబాబు, హెడ్‌కానిస్టేబుల్‌లు కిషోర్, కేశవ్, మధన్, పాండురంగ, కానిస్టేబుల్ గంగాధర్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కైలాసనాథుని ధ్వజారోహణం



ధ్వజస్థంభంపై చీరలు అధిరోహించిన అనంతరం పూలవర్షం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రో క్తంగా, కన్నుల పండుగా కైలాసనాథుని తిరునాళ్ళకు ధ్వజపూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారంభించారు. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్స వాలకు శ్రీకారం కాగా స్వామి ధ్వజారోహణ ప్రారంభోత్సవం అని చెప్ప వచ్చు. ఉదయం పట్టణ ప్రజలకు దాతలు అందించిన కొత్త వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజ స్థంభం తూర్పు అభిముఖంగా దర్శనమిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. ఆలయ ప్రధానర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్స్ డాక్టర్ స్వామినాధన్(చియ్యా) గురుకుల్ వరదా గురుకుల్, వేదపండితులు, పౌరోహితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు, పంచపాలకులు, వరుణదేవుని కలశాల్ని ప్రతి ష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు, పత్రి, పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. ఆలయ సంప్రదాయం మేరకు సుమారు రెండు గంటలకుపైగా వేదపండితుల వేదఘోషతో కార్యక్రమాలు సాగాయి. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజ మింటిని ఆధిరోహించారు. ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజస్థంభంమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీతమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థంభానికి అభిషేకాలు జరిపారు. బలి ముద్దల నివేదన జరిపాక ఉత్సవర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు. అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిశాయి. అనంతరం ధ్వజస్తంభానికి పూలవర్షంతో కనువిందు చేయడం కమనీయదృశ్యంగా మారింది. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మకుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఓ వికె సాగర్‌బాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఇ మురళీధర్ రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్సెపెక్టర్ రఘునాధ్‌రెడ్డి, ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్, వెంకటమునిరెడ్డి సుదర్శనం, పిఆర్ఓ సుబ్రమణ్యం రెడ్డి పర్యవేక్షణలో ,వారి సిబ్బంది పర్యవేక్షించారు.

కాగా ఈ కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, స్థానిక శాస నసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సతీమణి బియ్యపువాణి, తనయ పవిత్రారెడ్డి, సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, శ్రీదేవి, పాలమంగళం నీల, గోపి గౌడ్, పాలమంగళం రవి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**కాకినాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** నేటినుండి మూడు రోజులపాటు కాకినాడజిల్లాలోని పలు గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పర్యటనను విజయవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్‌లు కోరారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని వారు తెలిపారు. 15వ తేదీ సాయంత్రం గం: 3.00లకు మధురపూడి విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడనుండి రోడ్డు మార్గాన కోరుకొండ, గుమ్మళ్ళదొడ్డి మీదుగా గోకవరం చేరుకుని, అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి స్థానిక ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. అనంతరం కొత్తపల్లి మీదుగా జగ్గంపేట చేరుకుని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. 15న రాత్రి జగ్గంపేటలో బస చేసి, 16నఉదయం జగ్గంపేట నియోజకవర్గం పార్టీ శ్రేణులతో ఫోటో షూట్‌లో పాల్గొంటారన్నారు. అనంతరం పెద్దాపురం నియోజకవర్గంనకు బయదేరి వెళ్తారని నెహ్రూ, నవీన్‌కుమార్‌లు తెలిపారు. అనంతరం చంద్రబాబు పాల్గొనే సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ మంచిజరగాలని ప్రార్ధించా

### తిరుమలలో తెలంగాణ మంత్రి హరీశ్‌రావు

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్ధించినట్లు తెలంగాణ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## ఎపి ఎఫ్‌సిఐ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా గొర్లె శ్రీనివాసనాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత ఆహార సంస్థకు కన్సల్టేటివ్ సభ్యుడిగా గొర్లె శ్రీనివాస నాయుడు నామినేట్ చేయబడ్డారు. ఈ నియామక పదవి కాలం రెండు సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది. ఈక్రమంలో గొర్లె శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నాకు రెండవసారి ఈ పదవి ఇచ్చిన పార్లమెంట్ (రాజ్యసభ) సభ్యులు జివిఎల్ నరసిం హారావుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

అలాగే కేంద్ర వినియోగదారుల వ్యవ హారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రి పీయూష్ గోయల్, సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌటిలు తనను కమిటీ సభ్యునిగా నామినేట్ చేసినందుకు ధన్య వాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేటట్లు చేస్తూ రైతన్నలు పంపించే పాడికి రవాణా ఖర్చులు, గన్ని బ్యాగ్‌లు అందేటట్లు అధికా రులతో సమన్వయం చేస్తూ రైతులు అభివృద్ధికి కృషి చేస్తానని తెలియచేశారు.

## సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య మృతి



సీతారామయ్య(ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య (72) మంగళవారం ఉదయం 10:30కి నిజాంపేట ప్రగతినగర్‌లోని తన నివాసంలో గుండె సంబంధిత సమస్యతో కన్నుమూశారు. ఆయనకు భార్య సీతా రత్నకుమారి, కూతురు సంధ్యా మాధురి, కుమారుడు నవీన్‌కుమార్ ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన సీతారామయ్య ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, వార్తతోపాటు వివిధదినపత్రికల్లో పనిచేశారు. కథారచయితగా కూడా ఆయన సుపరిచితులు. స్టాక్‌మార్కెట్ స్పెషలిస్టుగా రాణించిన మారేమండ పలు బిజినెస్ పత్రికలను కూడా నిర్వహించారు. కాగా సీతారామయ్య కుమార్తె అమెరికా నుంచి రావడం ఆలస్యం కారణంగా అంత్యక్రియలను 16న నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు నవీన్ కుమార్ తెలిపారు.

# కేశోపనిషత్తుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరాలయ నిర్మాణం

### చారిత్రక కట్టడాలకు కొలువు శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దర్శించటానికి దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. పురాతనమైన, అపూరపమైన కళాఖండాలను కాపాడటానికి ఎప్పటికప్పుడు పాలకులు ఎంతో కృషిచేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి సూచనలతో ఇటు శివరాత్రి బ్రహ్మోత్సవాల్ని, మరో వైపు పరిపాలనా సంస్కరణల్ని అమలు చేస్తూ, తిరుపతి హాథీరాంజీమఠం అదనపు బాధ్యతల్ని పర్యవేక్షించుకుటూ మహాశివరాత్రి నిర్వహిస్తున్నారు. సాధారణంగా పురాతనమైన ఆలయాలను పురావస్తుశాఖ స్వాధీనం చేసుకున్నపుడు వాటి ప్రాధాన్యతను వివరిస్తూ శిలాశాసనాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే కోట్లు రూపాయలు ఆదాయ వనరు లు కల్పిస్తున్న దివ్యక్షేత్రంలో కనీసం గోపురాలకు సంబంధించిన సమాచారం లేకపోవటం గమనించదగ్గ విషయం. ఈ గోపురాన్ని ఎవరునిర్మించారు. ఎప్పుడు నిర్మించారు అనే వివరాలు కూడా లేదు. దాంతో ఇక్కడకువచ్చిన భక్తులు కేవలం 'సర్పదోష నివారణ' పూజలకే పరిమితమౌతున్నారు.

**కేశోపనిషత్తుకు నిదర్శనంగా నిర్మించిన ఆలయం:** కేసోపనిషత్తుకు'నిదర్శనంగా, మానవుడు ఆచరించాల్సిన ధర్మాలకుఅనుగుణంగా ఆలయనిర్మాణంజరిగింది. అయితే ఈచరిత్రను భక్తులకు వివరించే గైడ్స్ కూడా కరువయ్యారు. దాంతో 'సర్పదోష నివారణ' పూజలు మినహా ఇక్కడకు వచ్చినభక్తులకు ఎలాంటి సమాచారం అందటంలేదు. దాంతో చారిత్రక కట్టడాల ప్రాధాన్యత చెప్పే దిక్కులేదు.

**ఏక శిలాస్తంభం గురించి తెలిసేదెలా?:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 40 అడుగుల ఎత్తున ఏకశిలా స్తంభాన్ని 1516లో విజయయాత్రను సాగిస్తు శ్రీకాళహస్తికి వచ్చిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయచిహ్నంగా ఏర్పాటు చేశారు. దానిపై రాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే భక్తుల సౌకర్యార్ధం ఆయన 16 కాళ్ళ మండపానికి సమీపంలో నేడు రాహు-కేతు దోషనివారణ సాధారణ పూజలు జరిపే మండపాన్ని నిర్మించారు. దీనిని నూరుకాళ్ళ మండపం లేదా రాయలవారి మండపం అని పిలిచేవారు. నేడు ఆ పేరు కనుమరుగు అయింది. రాయల వంశంలో చివరి రాజు అచ్యుత దేవరాయులు శ్రీకాళహస్తిలో రాజుగా పట్టాభిషేకం జరిపించుకున్నారు. ఆయన పట్టాభిషేక మహోత్సవం జరుపుకున్న మండపమే కోటా మండపం. అయితే ఈ పేర్లను తారుమారు చేసి నేటి అవసరాలకు దేవస్థానం వాడుకొంటుంది. దాంతో పవిత్రత అట్టకెక్కింది. సుమారు 15సంవత్సరాల క్రితం ఆలయంలో శిల్పకళ ఎంతో ఆకర్షణీయంగా ఉండేది. ఈ శిల్పాలల్లో నాటి రాజుల చరిత్ర, జీవనవిధానం బావితరాలకు తెలిసేలా ఉండేది. కాని నేడా పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా గేట్లు, దార్లులంటూ గ ందరగోళం సృష్టిస్తున్నారు. ఒకనాడు ఆలయంలో ప్రధానద్వారాల వద్ద నిలబడితే ఎంతో కన్నుల పండుగగా ఉండేది. ఏకశిల విజయస్తంభం, ధ్వజస్తభం చూడటానికి ఉండేది. నేడు ఇక్కడ ఇనుప గ్రిల్స్ వేసి స్తంభాలను బంధించినట్లు చేశారు. గతంలో చూడని వారునేడు ఆ భాగ్యం కొల్పాయారు.

**రాయలవారి గోపురం:** శ్రీకాళహస్తిలో మరో చూడదగ్గ గోపురం. పట్టణానికే తలమానీకంగా సుమారు 15 కిలో మీటర్ల వరకు దర్శనమిచ్చే ఈ రాజగోపురాన్ని శ్రీకృష్ణదేవ రాయులు నిర్మించారు. ఈ గోపురం నుంచి శివరాత్రి బ్రహోత్సవాల్లో స్వామిఅమ్మవార్లు వస్తారు. దీనిని నాడు సుమారు 139అడుగుల ఎత్తుతో నిర్మించారు. దీన్ని నిర్మాణానికి ధర్మరాజుల ఆలయం వద్ద నుంచి రాంప్ వేసినట్లు చెబుతారు. అయితే గోపురం నిర్మాణానికి పనిచేసినా కూలీలు పగలంతా కష్టపడి సాయంత్రం సువర్ణముఖి నదిలో మునిగితే వారుపడ్డ కష్టానికి తగినట్లు బంగారం దొరికేదని ప్రశస్తి అలాంటి మహోన్నతమైన కట్టడం 500 సంవత్సరాల పాటు దేదీప్యమానంగా భక్తుల మనోభావాలకు ప్రతీకగా నిలిచి చివరకు గత ఏడాది మే 26రాత్రి కుప్పకూలింది. ఇక్కడ సుమారు రూ.60కోట్లతో నవయుగ కన్‌స్ట్రక్షన్స్ వారు నూతన రాజగోపురాన్ని నిర్మించారు. దీనికి చుట్టు బంధించినట్లు గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఆహ్లాదకర వాతావరణం ఉన్నాచూడటానికి అవకాశం లేకుండా ఉంది.

**శివయ్యగోపురం:** ఆలయంలో బిక్షాలగోపురం నుంచి ప్రవేశించి బాలజ్ఞానాంబిక గోపురం నుంచి లోపలికి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది పాతాళ వినాయకుడు. ఆ ఆలయానికి ఎదురుగా ఉన్న గోపురం శివయ్య గోపురం. ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లు ఈ గోపురం నుంచి బయటకువెళతారు.

**తిరుమంజనం వారి గోపురం:** ఆలయంలో స్వామి అమ్మవార్లనుదర్శించుకొని బయటకు వచ్చే భక్తులకు దర్శనమిచ్చేది తిరుమంజనం వారి గోపురం ఈ గోపురం గుండా స్వామి అమ్మవార్ల సద్యోముక్తి ఉత్సవానికి పవిత్ర సువర్ణముఃఖ నదివద్దకు వెళతారు. గతంలో ఈ గోపురం పక్కనేఆలయ జీర్ణోద్ధారణకు కృషిచేసిన నాటుకోటుచెట్టియార్ రామనాధం చెట్టియార్ నిలువెత్తు విగ్రహం ఉండేది. దానినినేడు దక్షిణ గోపురం వద్దకు మార్చారు.



శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలచే ఏర్పాటు చేసిన రాతి విజయస్థంభం

**దక్షిణగోపురం:** నేడు ఇది విఐపిల రహదారిగా మారింది. గతంలో ఆలయానికి అతిధి గృహాలు లేని రోజుల్లోఈ గోపురం పవిత్రకు సూచకంగా ఉండేది. కాని నేడు ఈమార్గం గుండానే విఐపిలు, అధికారులు, పాలకులు వస్తుంటారు. పూర్వం బిక్షాల గోపురం నుంచి వచ్చే విఐపిలు నేడు దక్షిణ గోపురం గుండా ప్రవేశిస్తున్నారు. అయితే ఈ గోపురానికి సంబంధించిన ప్రాశస్త్యంను ఎవరూ పట్టించుకోరు. అవసరమైతే గోపురంలో కూడా దుకాణాలు ఏర్పాటుకు అనుమతిస్తారు. ఇలా ఎంతో ప్రాశస్త్యం కల్గిన ఆలయాన్ని శివరాత్రి రోజు దర్శించుకోవటం పుణ్యఫలానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

e-Auction Notice

Rc. No.21/2022/F1/plots Dated.14.02.2023

The VMRDA, Visakhapatnam is proposed to sell the following plots available in various layouts of VMRDA to the public, on **"as is where is basis"** and applications are invited through GOAP e-auction portal (https://Konugolu.ap.gov.in) as detailed below:-

| | | |
|---|---|---|
| For 37 Plots | Registration from 15-02-2023 to 24-02-2023 | Auction date 27-02-2023 |

For more details visit at VMRDA **website www.vmrda.gov.in / Email: e.auctionvmrda@gmail.com/(Help desk Konugolu portal) 08645-246370/71/72/73/74. VMRDA, Contact details: 9989999479, land line No.0891-2755554**

Sd/- METROPOLITAN COMMISSIONER, VMRDA

15-2Pg4 :Layout 1 2/15/23 12:29 AM Page 1



వార్త

ముందుచూపు మరీ మించకూడదు. అసలే లోపిస్తే తెలివితక్కువ అవుతుంది.

-సి సెసిల్

# మహిళా రక్షణ ప్రశ్నార్థకం?

భారతదేశం అంటే సంస్కృతీ, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. కానీ సమాజంలో పూజ్యనీయులైన మహిళల ధన,ప్రాణ రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించలేక పోతున్నాం. మాటల్లోచూపే పూజ్యభావాలే చేతల్లో చూపలేకపోతున్నాం. చట్టసభల్లో మహిళాబిల్లు ఏనాడో అటకెక్కించారు. అన్నిరంగాల్లోనూ సగభాగం మహిళలకు ఇవ్వాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే మహిళారక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తను చేసుకుపోతున్నదని పాలకులు పదేపదే చెప్తున్నా మహిళా రక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేస్తున్నా మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు, హత్యలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. బయటకు చెప్పుకోలేక అటు పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక కుల, మతవర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. సమాజం ఏవైపు నడుస్తున్నదో అర్థంకాదు. ఇక ప్రేమ వివాహం పేరుతో చేస్తున్న మోసాలు అన్నీ ఇన్నీకావు. మోసపోయిన యువతులు మోసం చేసినవారి ఇంటిముందు ధర్నాలు, నిరాహారదీక్షలు చేసిన సంఘటనలు కోకొల్లలు. కొందరు మోసపోయిన వారు పోలీసు స్టేషన్‌కు వెళ్తుంటేమరికొందరు కుమిలి కుమిలి ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. ఇక వేధింపుల గురించి చెప్పక్కర్లేదు. ఈ సంఘటనలలో ఎక్కువశాతం నిందితులు మద్యం, మాదకద్రవ్యాలు సేవించి ఆ మత్తులో వారేం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో దారుణాలకు ఒడిగడుతున్నారు. దళిత అంధ బాలికపై ఒక యువకుడు గంజాయి మత్తులో అసభ్యంగా ప్రవర్తించడంతో పెద్దలు మందలించినందుకు ఆదివారం రాత్రి బాలిక ఇంట్లోకి జొరబడి కత్తితో విచక్షణంగా నరికి చంపిన దారుణసంఘటన చోటు చేసుకున్నది. అసలే విధివంచిత చిన్నతనంలోనే కంటిచూపు కోల్పోయిన ఆ బాలికపై కన్నేసిన ఒక యువకుడు ఆదివారం సాయం త్రం ఇంట్లో ఎవరులేని సమయంలో ప్రవేశించి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె తీవ్రంగా ప్రతి ఘటించడంతో వెళ్లిపోయాడు. ఈ విషయం తల్లిదండ్రు లు వచ్చిన తర్వాత ఆ యువతి వారికి చెప్పింది. దీంతో అక్కడున్న ఇరుగుపొరుగువారు యువకుడిని గట్టిగా మందలించారు. తప్పుజరిగిందంటూ మళ్లీ చేయనంటూ బతిమాలుకొనడంతో పెద్దలు కూడా పోలీసులకు ఫిర్యాదు ఎందుకని నచ్చచెప్పడంతో వారు ఇంటికి వెళ్లిపోయారు. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో తల్లి బయటకు వెళ్లడం గమనించిన యువకుడు కత్తితో ఇంట్లోకి జొరబడి ఆ యువతిపై దాడిచేసి తలపైన, మెడపైన ఇష్టానుసారంగా నరికాడు. ఆస్పత్రికి తరలించగా సోమవారం ఉదయం ఆ యువతి ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు యధాప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాస్తవంగా ఆ యువకుడికి గతంలో కూడా నేరచరిత్ర ఉన్నట్లు పలుకేసులు నమోదైనట్లు చెప్తున్నారు. ఇక తాను కోరిన భూమి తనకు ఇవ్వలేదని,నవమాసాలు మోసి కనిపెంచిన తల్లి తలనరికి చేతిలోపట్టుకొని పరిసరాల్లో తిరిగిన ఒక ప్రబుద్ధుడు ఆ తర్వాత తాపీగా పోలీసులకు లొంగిపోయాడు.జనగాంజిల్లా మడిగడలో జరిగిన ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రోజూ ఎన్నో కేసులు జరుగుతున్నాయి. కొన్ని పోలీసుల దృష్టికి రావడం లేదు. ఇలాంటి నేరాలు నిరోధించేందుకు ఎంతమంది పోలీసులను నియమించినా అడ్డుకోవడం కష్టతరమేననే విషయం కొంతమేరకు వాస్తవమే అయినా పోలీసులు,చట్టంపట్ల భయభక్తులు సన్నగిల్లడమే ఇందుకు కారణమని చెప్పొచ్చు. తాడేపల్లిపోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన అంధబాలిక హత్య ఉదంతాన్ని తీసుకున్నా కూతవేటు దూరంలో పోలీసులు ఉన్నారు. చట్టప్రకారం శిక్ష తప్పదని ఆ యువ కుడికి కూడా తెలుసు. అయినా ఈ దారుణానికి ఒడిగట్టాడు. మాదకద్రవ్యాల మత్తే ఆ యువకుడిని అలా రాక్షసుడిని చేసిందని చెప్పొచ్చు. మద్యం, మాదకద్రవ్యాల మత్తులో చేయరాని,చేయకూడని దారుణాలకు ఒడిగడుతున్నారు.ఏదిఏమైనా మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, అత్యాచారాలు, వెంటబడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు.వీరిని రాక్షసులతోపోల్చడం రాక్షసులకే అవమానం. తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంఘటనలు పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాల పరిస్థితి నేరస్తులను కట్టడిచేయలేని నిస్సహాయతను చూస్తే ఎప్పటికీ ఈ నేరాలను నియంత్రించలేమోననిపిస్తున్నది. అలాని పాలకులు ఏమీచేయడం లేదని చెప్పడం లేదు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. చట్టాలు చేస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అవసరం అయితే చట్టాలకు మరింత పదునుపెట్టాలి. పోలీసుశాఖలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మహిళా భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

బాధ్యతగల వారికి సూది బెజ్జమంత దారి చాలును. బాధ్యతలేని వారికి ప్రపంచమంత వెడల్పు ద్వారం ఉన్నా చాలదు.



శామ్యూల్ జాన్సన్

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.



డేవిడ్ హ్యూమ్

## ప్రజావాక్కు



### ఎందుకీ బేలతనం?

మన రాష్ట్రరాజధాని ఏదంటే మాజీఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుగారు సూటిగాసమాధానం చెప్పలేని పరిస్థితి. కేంద్ర మంత్రిగా వారు స్వయంగా అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమంలోపాల్గొన్నారు.విభజన హామీలవిషయంలో కూడా చిత్తశుద్ధితో కృషి చేశారు.అలాగే ప్రధానిగారు స్వయంగా అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన రాష్ట్రానికి రెండు సార్లుపర్యటనకు వచ్చినాఅమరావతి పురోగతిపై పెదవి విప్పలేదు. అయితే ముఖ్యమంత్రి గారి సోదరిపై తెలంగాణ పోలీసులు దురుసుగా ప్రవర్తించిన వైనాన్ని మాత్రం ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించడం వారి ప్రాధాన్యతలకు అద్దం పడుతున్నది. ఇంతటి భావదారిద్ర్యం గతంలో ఎన్నడూ చూడలేదు. అందరి ఆమోదంతో శాసన వ్యవస్థ ద్వారా ఏర్పడిన రాష్ట్రరాజధాని అమరావతి? అదేన్యాయస్థానం ధృవపరిచింది. అమరావతి రాష్ట్ర రాజధానా కాదా అన్నది కోర్టు విచారణలో లేదు. కోర్టు విచారణలో ఉన్నది శాసన వ్యవస్థ అధికారం మీదనే? ఇంకా ఈ పెద్దలు ముఖం చాటేయడం ఏమిటో ఎలా అర్థం చేసుకోవాలి? వీరి వ్యవహారశైలితో ప్రజలకు వీరిపై మరింత చులకన భావన కలుగుతుందని చెప్పకతప్పదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రేసు కోర్టు నిర్మించాలి

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర రోడ్‌లపై నిర్వహిస్తున్న ఫార్ములా రేసుచూసేందుకు ముచ్చటగా ఉన్నా ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది.అలాగే ఫార్ములారేసు నిర్వహించాలంటే రోడ్‌లు విస్తారంగా ఉండాలి. పైగా ఫార్ములా రేసు ఒక పెద్ద నగరాలకు బ్రాండ్‌గా ఉంటుంది. కావున తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర శివార్లలో రేసు కోర్టు అద్భుతంగా నిర్మించి ఫార్ములా రేసు పోటీలు నిర్వహిస్తే బాగుంటుంది. అలాగే జాతీయ అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు హైదరాబాద్‌లో మైదానాలు నిర్మించాలి.

-డి.చాంద్‌బాషా,కర్నూలు

### పరాజయాలకు ఫుల్‌స్టాప్ పడేనా!

రాహుల్‌గాంధీ ఈ మధ్య చేసిన భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన లభించింది. లక్షలాది మంది జనంతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఆయనతో కలిసి నడిచారు. తమ మద్దతును ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం పెరిగింది. రాహుల్ చేసిన పాదయాత్ర ఎన్నికలలో పార్టీ విజయానికి దోహదపడుతుందని వారు నమ్ముతున్నారు. ఏమవుతుందో ఏంటో?

-మిథునం, హైదరాబాద్

### సముద్రంలో చేరుతున్న వ్యర్థ జలాలు

తీర ప్రాంతాల్లోని కొన్ని పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుండడంతో వ్యర్థజలాలన్నీసాగరాన్ని చేరుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థాలు, జలాలను శుద్ధిచేశాకనే బయటకు వదిలిపెట్టాలి. అలాచేయక యధేచ్ఛగా వదిలి వేస్తుండడంతో సముద్ర జీవరాశులు మృత్యువాతపడడమే కాక సమీప భూగర్భజలాలు కూడా కలుషితం అవుతున్నాయి. తాగేందుకు ఈ జలాలను ఉపయోగిస్తున్న ప్రజలు కిడ్నీ, కేన్సర్ వంటి అనారోగ్య సమస్యలు, వివిధరకాల చర్మవ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమలు ఎఫిలియంట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ఏర్పాటు చేసుకునివ్యర్థాలను,కలుషిత జలాలను శుద్ధిచేయాలి. లేదా వ్యర్థాలు ఆవిరయ్యేలాజీరోలిక్విడ్ డిశ్చార్జ్,మల్టిపుల్ ఎఫెక్ట్ ఎవాపరేటర్ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలి. కొన్ని పరిశ్రమలు ఈ నిబంధనలను పాటించక సముద్రాన్ని కలుషితం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేకప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం,బ్రహ్మంగారి మఠం, యాగంటి, మహానంది, కాళహస్తి, ద్వారకాతిరుమల,అన్నవరం ఇలాఅనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి. ఒక్కొక్కసారి యాత్రలకు వచ్చిన యాత్రికులు అస్వస్థతకు గురవుతుంటారు. వారికి వైద్యం అవసరం. ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడతల,రజని ఈవిషయాలను గమనించి పుణ్యక్షేత్రాలలో వైద్యసదుపాయాలు మెరుగుపరచాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### మంత్రిగారి గుడ్డు కథ!

రాష్ట్రంలో ఈ-కార్ రేసులు ఎప్పుడు నిర్వహిస్తారన్న ప్రశ్నకు మంత్రి అమర్‌నాథ్ గారి గుడ్డు కథ విచిత్రంగా ఉంది. వారి భాషలోనే చెప్పాలంటే ఆ కోడినాలుగు సంవత్సరాలుగా బొక్కు తాంది కానీ గుడ్లు పెట్టిన దాఖలాలు లేవు. పాత కోడి పెట్టిన గుడ్లను కూడా పొదగడం ఇష్టం లేక పొడిచి ధ్వంసం చేసింది. మరి ఈనిజం మంత్రిగారికి అర్థం అవుతుందా?రాష్ట్రం ఏర్పాటై ఎనిమిది సంవత్సరాలు అయింది. పాలకుల నిర్వాకంతో రాష్ట్రానికి రాజధానే లేకుండాపోయింది. ఇలా కోడి కత్తి, కోడి గుడ్డు, గొడ్డలి వేటు వంటి కథలు చెప్పుకొని ప్రజలు తృప్తిపడాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జాతీయ ప్రత్యామ్నాయ వ్యూహం ఫలించేనా?

*తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనకోసం రెండు దశాబ్దాలక్రితం పార్టీ పెడుతుంటే హేళన చేసిన గళాలే ఇప్పుడు జాతీయ ప్రత్యామ్నాయ శక్తి కోసం భారత రాష్ట్రసమితి ఏర్పాటు చేస్తుంటే అవేవ్యాఖ్యలు అవే హేళనలు. కానీ భారత రాష్ట్రసమితి ప్రకటించిన కొద్ది నెలల్లోనే వివిధ రాష్ట్రాలనుండి బిఆర్‌ఎస్‌లో చేరడానికి మద్దతు తెలపడానికి అనూహ్య స్పందన వస్తుంది. నాడు టిఆర్‌ఎస్ కేంద్రంగా రాష్ట్ర సాధన కోసం అడుగులు వేసి గమ్యాన్ని ముద్దాడిన విధంగానే నేడు దేశ రాజకీయాలలో గుణాత్మకమార్పు కోసం జాతీయ ప్రత్యామ్నాయ నిర్మాణపరంపరలో బిఆర్‌ఎస్ నివేదికగా కెసిఆర్ మలచబోతున్న తీరుపై దేశం ఆసక్తిగా ఎదురుచూస్తుంది.*

**డాక్టర్ తిరునవారిశేషు**

పంతొమ్మిదివందల డెబ్బైఏడు తర్వాత భారతదేశ జాతీయ రాజకీయాలలో జనతాపార్టీ, జనతాదళ్, భారతీయ జనతాపార్టీ వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్‌ని ఎదిరించి అధికారంలోకి వచ్చిన బలమైన ప్రాంతీయ రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టాయి. భారతదేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అటు కేంద్ర రాజకీయాలలో ఇటు అనేక రాష్ట్రాలలో తన పూర్వపు వైభవాన్ని ప్రాబల్యాన్ని కోల్పోతుంది. 2014 తరువాత వరుసగా కేంద్రంలో మోడీ నాయకత్వంలో భారతీయజనతా పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర రాజకీయాలలో బలమైన పార్టీగా బిజెపి ఎదిగింది. కానీ తెలంగాణ బెంగాల్, బీహార్, తమిళనాడు, ఢిల్లీ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ లాంటి అనేక కీలక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బలమైన ప్రాంతీయ పార్టీలు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను విభజన రాజకీయాలను వ్యతిరేకిస్తున్నాయి. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా బలమైన కేంద్రం బలహీన రాష్ట్రాలు అనేక పందాలో పనిచేస్తుందని భావిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా కెసిఆర్ మోడీకి వారి విధానాలకు వ్యతిరేకంగా దేశంలో గుణాత్మకమైన మార్పు తీసుకురావాలనే సంకల్పంతో బలమైన జాతీయ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని తీసుకొచ్చే క్రమంలో భారత రాష్ట్ర సమితిని దాని అజెండాను ప్రజల ముందు పెడుతున్నారు. ఉత్తరాది ఆధిపత్యం ఉన్న జాతీయ రాజకీయాలలో దక్షిణాది పార్టీల నాయకుల పాత్ర నామమాత్రం అనే చెప్పాలి. ఈ దేశానికి 14 మంది ప్రధానులుగా పనిచేస్తే దక్షిణాది నుండి కేవలం ఇద్దరు మాత్రమే ప్రధాన మంత్రులుగా పనిచేశారు. కానీ సందర్భం, అవకాశం వచ్చినప్పుడు దక్షిణాదికి చెందిన నాయకులు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన నాయకులు జాతీయ రాజకీయాలలో తమదైన ముద్రవేసి తమ ప్రత్యేకతను విలక్షణతను చాటుకున్నారు. అలాంటి వారిలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డి, దేశాన్ని క్లిష్ట పరిస్థితుల ఉండి బయటపడేసి ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన మాజీ ప్రధాన మంత్రి పివి నరసింహారావు, నేషనల్ ఫ్రంట్‌ద్వారా కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా బలమైనజాతీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసిన ఎన్‌టిరామారావు జాతీయ రాజకీయాలను తమదైన శైలిలో ప్రభావితం చేసిన వారే. మళ్లీ ఇప్పుడు కెసిఆర్ రూపంలో ఒక తెలుగు వాడు జాతీయ రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరించడానికి బిఆర్‌ఎస్‌తో ముందుకు కదులుతున్న వేళ చరిత్రను పునరావృతం చేయబోతున్నారనే చర్చ రాజకీయ వర్గాలలో విస్తృతంగా జరుగుతుంది. దేశంలో గుణాత్మకమైన మార్పు కోసం బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంద్వారా ఈసారి దేశంలో రైతు రాజ్యం అజెండాను కెసిఆర్ ప్రతిపాదిస్తున్నారు. హాలం పట్టిన చేతులు కలంపట్టి ప్రభుత్వాలలోకి వస్తే దీర్ఘకాలికంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరికి




దేశం అమెరికా, చైనాల స్థాయిలో అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నారు. వ్యవసాయ సంస్కరణలు రైతు సమస్యల పరిష్కారం దేశవ్యాప్తంగా రైతుబంధు ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, దేశంలో నిర్మించాల్సిన ప్రాజెక్టులు సాగులోకి తీసుకురావలసిన భూమి, రైతాంగానికి ఉచిత విద్యుత్, దళిత సాధికారత కోసం దేశవ్యాప్తంగా దళితబంధు, ప్రభుత్వరంగాల బలోపేతం లాంటి విధానాలు దేశ ప్రజలను నాయకులను ఆలోచింపచేస్తున్నాయి. దేశంలో అన్నిరకాల వనరులుఉన్నా అభివృద్ధిచెందాల్సిన స్థాయిలో దేశం అభివృద్ధి చెందకపోవడానికి ఇప్పటివరకు భారతదేశాన్ని పాలించిన పార్టీలదే పూర్తి బాధ్యతగా భావిస్తున్నకెసిఆర్ తాను ప్రతిపాదిస్తున్న అజెండాతో దేశవ్యాప్తంగా బిఆర్‌ఎస్‌ని విస్తరించి జాతీయ రాజకీయాలలో తనదైన ముద్రవేయాలని భావిస్తున్నారు. బలమైన అజెండా రూపకల్పనలో భాగంగా కెసిఆర్ దేశంలోని మేధావులు, విషయ నిపుణులు వివిధరంగాలకు చెందిన నిష్ణాతులు మేధావులు రైతుసంఘాలు, కార్మిక సంఘాల నాయకులతో విస్తృతమైన సంప్రదింపులు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో విజయం సాధించిన కెసిఆర్ 2023లో జరిగే శాసనసభ ఎన్నికలలో విజయంపై పూర్తి ధీమాతో ఉన్నారు. 2024లో లోక్‌సభ ఎన్నికలకు ముందు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో సాధించే హ్యాట్రిక్ విజయం జాతీయ రాజకీయాలలో కెసిఆర్ మరింత బలం పెంచుకోవడానికి దోహదం చేస్తుందనటంలో సందేహంలేదు. తెలంగాణ రాష్ట్రంలో తాము అనుసరిస్తున్న విధానాలు సంక్షేమ కార్యక్రమాలు మరొకసారి విజయం సాధించడానికి సోపానాలుగా నిలుస్తాయని భావిస్తున్న కెసిఆర్ తాను తెలంగాణలో అనుసరిస్తున్న విధానాలను దేశవ్యాప్తం చేసి తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నినాదంతో బలమైన జాతీయ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని నిర్మించాలని కెసిఆర్ బలమైన ఆకాంక్షగా కనిపిస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనకోసం రెండు దశాబ్దాలక్రితం పార్టీ పెడుతుంటే హేళన చేసిన గళాలే ఇప్పుడు జాతీయ ప్రత్యామ్నాయ శక్తి కోసం భారత రాష్ట్రసమితి ఏర్పాటు చేస్తుంటే అవేవ్యాఖ్యలు అవే హేళనలు. కానీ భారత రాష్ట్రసమితి ప్రకటించిన కొద్ది నెలల్లోనే వివిధ రాష్ట్రాలనుండి బిఆర్‌ఎస్‌లో చేరడానికి మద్దతు తెలపడానికి అనూహ్యస్పందన వస్తుంది. నాడు టిఆర్‌ఎస్ కేంద్రంగా రాష్ట్ర సాధన కోసం అడుగులు వేసి గమ్యాన్ని ముద్దాడిన విధంగానే నేడు దేశ రాజకీయాలలో గుణాత్మకమార్పు కోసం జాతీయ ప్రత్యామ్నాయ నిర్మాణపరంపరలో బిఆర్‌ఎస్ నివేదికగా కెసిఆర్ మలచబోతున్న తీరుపై దేశం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఖమ్మంలో నిర్వహించిన తన మొదటి బహిరంగ సభతో ప్రారంభమైన బిఆర్‌ఎస్ ప్రస్థానం నాందేడ్ మీదుగా భువనేశ్వర్ వైపు పయనిస్తూ దేశవ్యాప్త ప్రయాణానికి సిద్ధమవుతుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర నుండి ప్రజాప్రతినిధులు టిఆర్‌ఎస్‌లో చేరడం, ఛత్తీస్‌గఢ్ నుండి అమిత్ జోగి, గుజరాత్‌నుండి మాజీ ముఖ్యమంత్రి శంకర్ సింగ్ వాగేలా బిఆర్‌ఎస్‌లో చేరడానికి సిద్ధపడటం,ఆమ్ ఆద్మీపార్టీ సమాజ్ వాది పార్టీ, వామపక్షాలు,జనతాదళ్ సెక్యులర్ విసికె లాంటి పార్టీలు టిఆర్‌ఎస్‌తో కలిసి నడవడానికి అంగీకరించడం, దేశంలోని మరొక తొమ్మిది రాజకీయ పార్టీలు భవిష్యత్తులో కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండాతో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తితో కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కెసిఆర్ లాంటి సుదీర్ఘరాజకీయ అనుభవం ఉన్న నాయకుడు ఉద్యమనేత దేశ రాజకీయాలలో గుణాత్మకమైనమార్పు సాధనలో విజయం సాధిస్తే అది దేశానికి ఉపయోగం. ●

# ‘శ్రీ గంధం’ అక్రమ రవాణాను ఆపలేరా!

**దాసరి ఆళ్వారస్వామి**

తెలుగు రాష్ట్రాల్లో శ్రీగంధం చెట్ల దొంగతనాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.ఈవిషయంలో చర్యలు తీసుకోమని సంబంధిత అధికారులకు రైతులు మనవి చేసుకుం టున్నారు. తెలంగాణ శ్రీగంధంరైతు పరస్పర సహకార పొదుపు సంఘం 2021లోనే తెలంగాణ రాష్ట్ర చీఫ్‌సెక్రటరీకి వినతి పత్రం సమర్పించుకుంది. శ్రీగంధం పెంపకం వల్ల రైతులకు ఆదాయం సమకూరటంతో పాటు ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఆదాయం సమకూరుతుం దని ఆ వినతిపత్రంతో వివరణలు ఇచ్చారు. ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి కె.రవీంద్రరెడ్డి,అధ్యక్షులు పి ఇస్తారపురెడ్డి,ఆంధ్రప్రదేశ్ శాండల్ వుడ్ అండ్ రెడ్ శాండర్స్ గోయర్స్ అసోసియేషన్ 2022 నుంచి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్ర క్రిమినల్ చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్‌ఫారెస్ట్స్,ఎపిలకు వినతి పత్రాలు పంపుతూ శ్రీగంధం చెట్ల దొంగతనాలు అరి కట్టించాలని కోరుతూ, ఆ దొంగతనాల వల్ల ప్రభుత్వాలు లక్షల రూపాయలు కోల్పోతున్నాయని వివరణ ఇచ్చారు. ఈ సంస్థ జి.పి.రావు రాష్ట్రాల ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పిం చుకున్నా శ్రీగంధం ఎగుమతి అవకాశాలు మెరుగుపడలేదు. సరికదా దొంగతనాలు మాత్రం పెరిగిపోతూఉన్నాయి. రైతులకు నిద్రపట్టని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలోని కోదాడ, మహబూబ్‌నగర్, శంషాబాద్ లాంటి చోట్ల శ్రీగంధం చెట్లు నరుక్కు పోవడంతో రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆంధ్రాలోని కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా శ్రీగంధం చెట్లు దొంగలు నరుక్కుపోగా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఆ సంస్థ అధ్యక్షులు జి.పిరావు, రాష్ట్ర డిజిపి ఫారెస్ట్ కన్జర్వేటివ్‌లకు కూడా ఆ దొంగతనాలను అదుపు చేయమని విన్నవించుకున్నారు. దొంగలను అదుపు చేసిన సంఘటనలు ఇంతవరకూ వెలుగు చూడలేదు. దొంగత నాలు మాత్రం పెరిగిపోతున్నాయి. జి.పి.రావు శ్రీగంధం దొంగి లించడం వల్ల ప్రభుత్వాలకు జిఎస్టీ, ఇతర సుంకాల ద్వారా ఎంతమేరకు నష్టం వాటిల్లుతుందో వివరణ ఇవ్వడం కూడా జరిగింది. తెలంగాణలో అడ్డాకుల మండలం, ముత్యాలం పల్లెకు చెందిన విజయభాస్కరరెడ్డి పొలంలోని తొమ్మిది శ్రీగంధం చెట్లను దొంగిలించిన సంగారెడ్డి జిల్లా ఝుతాసంగం మండలం,



పూర్వనాయక తండాకు చెందిన రాథోడ్ రవీందర్, రాథోడ్ శ్రావన్, రాథోడ్ గోపాల్‌ను అరెస్టు చేసి, రిమాండుకు తరించినట్లు భూత్పూరు సి.ఐ రజితారెడ్డి మీడియాకు తెలిపారు. రమేష్ రాథోడ్ ఖుర్దూస్ అనే మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కూడా సి.ఐ వివరించారు. ఇంతకు మించి శ్రీగంధం దొంగలను అరెస్టు చేసిన సంఘటనలు వెలుగు చూడలేదు. ఇటీవల కృష్ణాజిల్లా, నూజివీడు డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ శ్రీగంధం రైతుల సదస్సును ఏర్పాటు చేసి శ్రీగంధం చెట్లను కాపాడుకోవడానికి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఏ గ్రామంలో ఏ రైతు ఎన్ని శ్రీగంధం చెట్లు పెంచుతున్నారో తెలుసుకునేందుకు పోలీసుశాఖ ప్రయత్నా లు చేస్తుందన్నారు. నూజివీడుకు సమీపంలోని ఒక గ్రామం రెండు రోజుల క్రితం శ్రీగంధం చెట్ల దొంగతనం జరగడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. పోలీసులు ఈ విషయంలో చర్యలు చేపట్టకుంటే శ్రీగంధం సాగు ఆగిపోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ శ్రీగంధం రైతుల సహకారసంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఆంధ్రచీఫ్ సెక్రటరీ పంపిన పత్రంలో శ్రీగంధం అతి విలువైనది.అనేక నాణ్యమైన ఉత్పత్తుల తయారు చేయడానికి పనికివస్తుంది. విదేశాలకు ఎగుమతి చేసే అతి విలువైనది అని వివరించారు. అలాంటి శ్రీగంధం దొంగలు పెరిగిపోతున్నారు. ఇందిరాపార్కు నుంచి జూపార్కు నుంచి శ్రీగంధం చెట్లు దొంగిలించబడ్డాయి. ఈ సంఘటనలతో భయకంపితులైన రైతుల పొల్లాల్లో కూడా ఈ చెట్లు దొంగిలించడం ప్రారంభమైంది. ఈ దొంగతనాలను అరికట్టి రైతుల ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్నికోరారు. రక్షణ సెల్ఫ్‌ప్రొటెక్షన్ ఏర్పాటు చేసి లైసెన్స్ ఆయుధాలను కూడా అందించాలని విన్నవించుకున్నారు. శ్రీగంధం సాగులో ఉన్న ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రిపూట గస్తీ పెంచాలని కూడా విన్నవించారు. శ్రీగంధం లైసెన్స్ దారులను గుర్తించి వారి వద్ద ఉండే స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి, వారు ఏ రైతు వద్ద శ్రీగంధం కొంటున్నారు? ఎవరికి అమ్ముతున్నారు? అనే వివరాలను ప్రభుత్వ అధికారులు సేకరించగలిగితే రైతుల చెట్లను నరుక్కుపోతున్న స్మగ్లర్ల చర్యలు తగ్గి, దొంగతనాలు తగ్గుతాయని కూడా వివరించారు. శ్రీగంధం రైతులకు ‘నైట్ విజన్’ సిసి కెమెరాలు సబ్సిడీతో అందించి సోలార్‌ఫెన్సింగ్లను, సోలార్ కెమెరాలను కూడా సబ్సిడీతో అందించాలి. శ్రీగంధం నూనెతీసే పరిశ్రమలు కూడా ప్రభుత్వం స్థాపించాలని ఆ వినతి పత్రంలో సూచించారు. ఇవి నెరవేరితే శ్రీగంధం సాగు పెరుగుతుంది. ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. ●

# ఉక్కు ప్రైవేటీకరణపై రెండేళ్లుగా ఆందోళనలు

**రామకిష్టయ్య సంగనభట్ల**

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెరలేచి రెండుళ్లు అయింది. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి.అమృతరావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమం ఫలితంగా నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు ఆరువేల ఎకరాలను, 1970లో దానం చేశారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలు అయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి పదివేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ. 3,897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యంగల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవడానికి 20ఏళ్లు పట్టింది. పూర్వసంయుక్త రష్యాసహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సిఎం బ్రహ్మానందరెడ్డి కృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ అండ్ కోసమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల,రూపకల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పం దం కుదిరింది. 1982జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యో గస్తుల పట్టణానికి శంకుస్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్‌నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కుసంస్థగా విడివడిగా గుర్తింపు పొంది నది. వైజాగ్ స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారత దేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీదారు. ఇది విశాఖపట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడిం ది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9వేల కోట్లకు



చేరుకుంది. 1992ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి నరసింహారావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటిసారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతర సంస్థలపై ఆధారపడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలాపరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ, విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80 శాతం జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా,దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారతదేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎంటిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3 ఎం.టికి పెంచే రూ.8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పాలనలో దాని ఉత్పత్తిసామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం భారతదేశం, ఆసియా మైనర్ లలోనే అతిపెద్దది.సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ముడిపదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగమన కారణాల వల్ల 7.3 మిలి యన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గింది. విశాఖస్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడంవల్ల యేటా విశాఖ స్టీల్ సుమారు మూడువేలకోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటా స్టీల్,స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడిసరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడిబొగ్గు సరఫరాపై విశాఖప్లాంట్ ఆధారపడి ఉండటం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలురావడం తథ్యమనే భావనతో కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కుసంస్థ నేడు ప్రైవేట్‌పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేకపోతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్నిరాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజలహక్కు అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్సార్సీపీతోపాటు టిడిపి, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్, ఆల్‌ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఇండియన్‌నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లతో కూడిన ఉమ్మడి కార్యాచరణకమిటీ పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖస్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్రప్రభుత్వం

# విశాఖలో టూరిస్టు పోలీస్‌స్టేషన్ ప్రారంభం

(7వ పేజీ తరువాయి)





విధానంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి తానేటి వనిత, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, డీసీపీలు సుమిత్ సునీల్, ఆనందరెడ్డి, నాగన్న, ఏడీసీపీలు గంగాధరం, ఎమ్మార్క్ రాజు, ఈస్ట్ ఏసీపీ మూర్తి, త్రీటౌన్ సీఐ కె.రామారావు, పోలీస్‌అధికారులు, టూరిస్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిన్నింటి వాసాలు లెక్క బెట్టాడు

(7వ పేజీ తరువాయి)

పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు క్రైమ్ డిసిపి నాగన్న, ఎడిసిపి గంగాధరం, సీపీఎస్ ఎడిసిపి శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు ద్వారక సబ్ డివిజన్ సిఐ, డివిజన్ సిఐ. టి.ఇమ్మానియల్ రాజు ఎస్.ఐ సురేష్ కుమార్, సిబ్బంది ఏఎస్సై కిశోర్‌బాబు, పీసీలు ప్రసాద్ అప్పలరాజు, రాంబాబుతో ఒక టీమ్‌ను ఏర్పాటు చేశారు. దర్యాప్తు అనంతరం ఫిర్యాదు రాజేశ్వరి వద్ద పనిచేస్తున్న కారు డ్రైవరు నేరం చేసినట్టు గుర్తించారు. నిందితుడిని వెంకోజిపాలెంవద్ద చాకచక్యంగా అరెస్ట్ చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

# ఫార్మాసిటిలో జర్నలిస్టుల క్రికెట్ పోటీలు

పరవాడ, ఫిబ్రవరి14, ప్రభాతవార్త



జర్నలిస్టులు నిరంతరం వార్త సేకరణలో ఉంటారని అలాంటివారిలో క్రీడా సూర్పి ఉన్నవారికి ఆటవిడుపుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం ఫార్మాసిటిలో గల రాంకీ ఫౌండేషన్ కార్యాలయంలో ఫార్మాసిటిలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటుకు దివంగిత పాత్రికేయుడు కారునాయుడు పేరుతో మెమెరియల్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్న సందర్భంగా క్రికెట్ లోగో, కప్, షీల్డులు, క్రికెట్ ఆటగాళ్లకు యూనిఫాం వంటివాటిని క్రికెట్ టోర్నమెంటు సభ్యులతో కలసి రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఫార్మాసిటి గ్రౌండ్‌లో బుధవారం నుండి ఈ క్రికెట్ పోటీలు పాల్గొననున్నాయని వీటిలో 7 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు.గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ తరుపున రాఘువరెడ్డి,శ్రీకాంత్ ,తదితరులుతో పాటు స్థానిక క్రికెట్ టోర్నమెంటు సభ్యులు,క్రికెట్ వెల్ఫేర్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ తమర్భ నరసింగరావు

## - ఉత్తర్వులు జారీ చేసిన వైద్యవిధాన పరిషత్ కమిషనర్





పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా (గైనిక్ విభాగ అధిపతిగా) వైద్యనిపుణులు డాక్టర్ తమర్భ నరసింగరావును ఆంధ్రప్రదేశ్ వైద్యవిధానపరిషత్ కమీషనర్ డాక్టర్ వినోద్‌కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.కాంట్రాక్టు పద్దతిపై డాక్టర్ నరింగరావును కమీషనర్ నియమించారు.నెలకు 3లక్షల రూపాయలు వేతనంతో కూడిన జీతం వైద్యవిధానపరిషత్ చెల్లించ నుంది.కాంట్రాక్టు పద్దతిపైఏడాది పాటు నియిమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.డాక్టర్ ఫెర్ఫామెన్స్‌ను బట్టీ కొనసాగించే అవకాశాలు ఉంటాయని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులైన గైనిక్ నిపుణులు డాక్టర్ తమర్భ నరసింగరావు పాడేరు జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిజరీయన్ ఆపరేషన్ థీయేటర్‌లో పలు శ స్త్ర చికిత్సలు చేస్తూ విజయవంతంగా శస్త్ర చికిత్సలను పూర్తి చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.పాడేరు ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్లు వైద్యులను సమన్వయం చేస్తూ శస్త్ర చికిత్సలు చేస్తూ ఉత్తమ వైద్యసేవలు అందిస్తూ ఉన్నారు.గతంలో డాక్టర్ నరసింగరావు చేసిన శస్త్ర చికిత్సలు విజయవంతం కావడంతో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా వెళ్లి సిఎం చేత అభినందనలు కూడా డాక్టర్ నరసింగరావు అందుకున్నారు.పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి భర్త కావడంతో ప్రభుత్వ పరంగా జిల్లా ఆస్పత్రిలో రోగులకు నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండేలా తన కున్న అవగాహనతో పలు సౌకర్యాలు సమకూర్చడంతో డాక్టర్ నరసింగరావు సఫలీకృతుల య్యారు.పాడేరు లో మెడికల్ కాలేజీ మంజూరు నుంచి నిర్మాణపనులు ప్రారంభం అయ్యేంత వరకూ డాక్టర్ నరసింగరావు తన భార్య పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ద్వారా త్వరితగతిన పనులు జరిగేలా తన వంతు కృషిచేస్తూ వస్తున్నారు.గిరిజనులకు జిల్లా ఆస్పత్రిలో అన్నీ సదుపాయాలు,వైద్యులు అందుబాటులో ఉండేలా ఖాళీల భర్తీకి తన కృషి ఎంతో ఉంది.అలాగే ఏ చిన్న ప్రమాదం జరిగినా ఎముకలు విరిగినా మైదాన ప్రాంతాలకు ఆపరేషన్ నిమిత్తం తరలించే పరిస్థితిని ఈ ప్రాంత గిరిజన ప్రజలు పడుతున్న ఆర్థి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మైదాన ప్రాంతాలకు వెళ్లకుండా పాడేరు జిల్లా ఆస్పత్రిలోనే శస్త్రచికిత్సలు జరిగేలా ఆపరేషన్ థీయేటర్ ఏర్పాటు జిల్లా కలెక్టర్‌తో,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితో సంబందిత వైద్య ఆరోగ్య ఉన్నతధికారులతో ఆపరేషన్ థీయేటర్ ఏర్పాటు అవస్యకతను వివరిస్తూ పాడేరు జిల్లా ఆస్పత్రికి ఆర్తోశస్త్ర చికిత్స ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు ఎంతగానో డాక్టర్ నరసింగరావు కృషి చేసారు.అంతేకాకుండా ఆర్తో శస్త్ర చికిత్స ఆపరేషన్ థీయేటర్ ఏర్పాటు అయిన తర్వాత ఏజెన్సీ చరిత్రలో జిల్లా ఆస్పత్రి చరిత్రలో రెండు మేజర్ ఆపరేషన్లు చేసి రికార్డు సృష్టించారు.అలాగే ఈ ఆర్తో శస్ట చికిత్స ఆపరేషన్ థీయేటర్ ఏర్పాటు తర్వాత అనేక అపరేషన్లు వైద్యులను సమన్వయం చేస్తూ విజయవంతంగా ఆపరేషన్లు చేస్తూ నిరుపేద ప్రజలకు మేమున్నామంటూ భరోసాకల్పిస్తూ ఉత్తమ సేవలను డాక్టర్ తమర్భ నరసింగరావు అందిస్తూ వస్తున్నారు.డాక్టర్ నరసింగరావు పాడేరు నియోజక వర్గంలో రాజకీయపరంగా తన భార్య పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి సలహాలు సూచనలు ఇస్తూ వైసిపి ని నియోజకవర్గంలో పటిష్టం చేస్తూ అటు వృత్తి పరంగా జిల్లా ఆస్పత్రిలో సేవలందిస్తూ వస్తున్నారు.డాక్టర్ తమర్భ నరసింగరావుకు అన్ని అర్హతలు ఉండటంతో గైనిక్ విభాగ అధిపతిగా అసిస్టెంట్ సివిల్ సర్జన్‌గా కాంట్రాక్టు పద్దతిలో నియమించారు.

# రాత్రివేళ గ్రావెల్ కొండ అక్రమ తవ్వకం... మైనింగ్ అధికారుల దాడి

(7వ పేజీ తరువాయి)

గ్రావెల్‌పై దాడులు నిర్వహించవలసిన మైనిగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. గత ఆరునెలల కాలంనుంచి అక్రమ గ్రావెల్ త్రవ్వకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. అప్పట్లో అనకాపల్లి మైనింగ్ ఏడికి ప్రభాతవార్త అక్రమ గ్రావెల్ తవ్వకాలు దృష్టికి తీసుకురాగా తాను తనతో పాటు ఒక సిబ్బంది ఉండటం వల్ల జిల్లాలోని అన్ని ప్రాంతాలు తిరిగి గ్రావెల్ అక్రమాలను అరికట్టలేకపోతున్నామని పాయకరావుపేటలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాల విషయం తమ దృష్టికి వచ్చిందని ధీమాగా అప్పట్లో సమాధానం చెప్పారు. ఆయన చెప్పిన దాన్ని బట్టిచూస్తే సిబ్బంది కొరతవల్ల అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు పూర్తిస్థాయిలో అరికట్టలేమని చేతులెత్తేసినట్లు తెలిసింది. అయితే మైనింగ్ అధికారులు ఎవరి ఒత్తిడితో వచ్చారో తెలియదుకానీ ఎట్టకేలకు మండలంలోని కందిపూడి రెవెన్యూ పరిధిలోగల ఒక కొండ గ్రావెల్ తవ్వుతుండగా రాత్రి సమయంలో మైనింగ్ ఢిపార్టుమెంటు అధికారులు ఆకస్మాత్తుగా దాడులు నిర్వహించి గ్రావెల్ త్రవ్వడానికి ఉపయోగిస్తున్న ఒక ప్రోక్లైన్ గ్రావెల్ లోడుతో నిండుగా ఉన్న రెండు లారీలను స్వాధీనం చేసుకుని పాయకరావుపేట పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. వీరిపై ఎలాంటి కేసునమోదు చేసారో ఎంత జరిమానా విదించారో ఎన్ని వాహనాలు సీజ్ చేసారో లేదో ఇంకా తెలియదు. దీనిపై అనకాపల్లి మైనింగ్ ఏడి సుబ్బారెడ్డిని వివరణ కోరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉంది. కాగా పాయకరావుపేట దాడులకు వచ్చిన మైనింగ్ అధికారులు పేటలో అనుమతి లేకుండా వేలాది ట్రాక్టర్ లారీలతో పూడ్చివేసిన స్థలాలపై కూడా దాడిచేసి ఉంటే జరిమానా రూపంలో మైనింగ్ అధికారులవల్ల ప్రభుత్వానికి మరింతగా ఆదాయం వచ్చేది. ఇది ఇలా ఉండగా కందిపూడి రెవెన్యూ పరిధిలో అక్రమంగా గ్రావెల్ కొండను త్రవ్వుతున్న వారిని పట్టుకున్న మైనింగ్ అధికారులతో హైరేంజ్‌లో లాబీయింగ్ జరుగుతున్నట్లు తెలుస్తుంది. అసలు లాబింగ్ జరిగిందా లేదా అన్న విషయం కేసు నమోదులో వేసిన సెక్షన్‌లు,గ్రావెల్ వాహనాలకు వేసిన జరిమానా,స్వాధీనం చేసుకున్న వాహనాలను సీజ్ చేస్తున్నారా, కేసు నమోదును బట్టి అన్నీ ఆదారపడి ఉంటాయి. మైనింగ్ అధికారులు జిల్లాలోని అన్ని ప్రాంతాలతో పాటు పాయకరావుపేటలో కూడా ప్రత్యేక దృష్టిసారించి గ్రావెల్ అక్రమరవాణాను అరికట్టాలని తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేవిధంగా వ్యవహరిస్తే మైనింగ్‌పట్ల ప్రజలకున్న అపోహలు తొలగిపోతాయి.

# విద్యార్థులకు వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి : జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలలో వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కెడిపియమ్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆశక్తిగా పరిశీలించి, వాటిని రూపొందించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న మేధో సంపత్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థుల నైపుణ్యతను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టుల రూపకల్పనలో విజయం సాధించాలన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వత్తిడికి గురి కాకుండా చక్కని ప్రణాళికతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ మెమోంటో జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగర సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వండి : జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, ఫిబ్రవరి14ప్రభాతవార్త

నగర సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బీచ్ రోడ్డులోని జోడుగుళ్ళపాలెం నుండి ఋషికొండ బీచ్ వరకు అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణ కొరకు, ప్రాధాన్యత ఇచ్చి, ఇపటికే చేపట్టిన ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్టర్ చే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయించి నిర్ణయిత సమయానికే పనులు పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గుడ్లవానిపాలెం అమ్మవారి గుడి నుండి జూ పార్క్ గేటు వరకు రోడ్డు మార్జిన్‌లో మట్టితో కప్పి మొక్కలు ఏర్పాటు చేయాలని, బీచ్‌రోడ్డులోను అనువైన ప్రాంతాలలో పార్కింగ్‌తో పాటు చిల్లర వర్తకులు వ్యాపారాలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసిరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, డిసిపి పద్మజ, ఎఎంఓహెచ్ డా.ఎన్.కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌కు ఏర్పాట్లు

## జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి

విశాఖపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 26 నుండి జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌కి పకడ్బందీగా ఏర్పాట్లు గావించాలని అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షలు జరుగు రోజులలో విద్యుత్‌కి అంతరాయం లేకుండా చూడాలని ఏపిఈపీడిసిఎల్ అధికారులకు తెలిపారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు ఏర్పాటుకు వైద్యాధికారులకు ఆదేశించారు మంచినీటి సదుపాయం, శానిటేషన్ పనులు జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. అందరు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీ సర్ ఉమారాణి మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 7 మార్చి వరకు ఇంటర్మీడియట్ జనరల్ కోర్సెస్, 20 నుండి 7 మార్చి వరకు ఉదయం 9 నుండి 12గం. వరకు, మధ్యాహ్నం 2గం. నుండి 5గం. వర కు ఒకేషనల్ కోర్సెస్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఈ నెల 15న 10గం. నుండి 1గం. వరకు, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఈనెల 17న ఉదయం 10 నుండి 1గం. వరకు జరుగునని మొత్తం 126 సెంటర్స్‌లో నిర్వహిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు సహాయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. డిఐఈఓలు, జీవీఎంసీ, వైద్య, ఆర్టీసీ, ఏపీఈపిడిసిఇఎల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన గోదావరి రివర్ బోర్డు మెంబర్స్

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఆంధ్రా ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని గోదావరి రివర్ బోర్డు మెంబర్ సెక్రటరీ అజగేషన్‌తో కూడిన బృందం సందర్శించారు. జల వివాదాలను ఎప్పటి కప్పుడు పరిష్కరించుకోవడానికి గోదావరి రివర్ బోర్డును ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మంగళవారం గోదావరి రివర్ బోర్డుకు చెందిన అజగేషన్‌తో పాటు ఎక్స్‌పర్ట్ మెంబర్ (విద్యుత్తు) ఆర్ఎం. రంగ రాజన్‌ల బృందం మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రాన్ని మొదట సందర్శించారు. వించ్ మార్గంలో మాచ్ ఖండ్‌ను చేరుకుని విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాజెక్టులో విద్యుత్ జనరేటర్ల వినియోగం విద్యుత్ ఉత్పత్తిపై ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పరిధిలో వర్షపాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జోలాపుట్టు జలాశయాలను పరిశీలించారు. జలాశయ గేట్లు పనితీరు, ప్రధాన జలాశయ సొరంగ మార్గంలో వెళ్లి సందర్శించి, లీకేజీలు పరిశీలించారు. అనంతరం జలాశయ అధికారులతో మాట్లాడి లీకేజీలు, జలాశయంపై ఆధారపడి ఉన్న విద్యుత్ కేంద్రాల వివరాలను ఆరా తీశారు. అత్యంత పురాతన నిర్మాణం అయినప్పటికీ నాటి ఇంజనీర్ల పాటించిన నాణ్యత ప్రమాణాల వలనే నేటికి చెక్కు చెదరకుండా ఉందని, ప్రాజెక్టులో కల్పించాల్సిన సౌకర్యాలపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రెండు రోజుల పాటు విద్యుత్ కేంద్రాలు సీలేరు, డొంకరాయిలను పరిశీలించనున్నట్లు, 16న హైదరాబాద్ తిరిగి పయనం అవ్వనున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి రివర్ బోర్డు సభ్యులతో పాటు ఎపిజెన్‌కో సీఈ బోర్డు శ్రీధర్, మాచ్‌ఖండ్ ఎస్ఈ కె.వి. నాగేశ్వరరావు, మోతిగూడెం డీఇ బాలకృష్ణ, ఈఈ సివిల్ ఆదిత్య సామంత్రయ్, జిఆర్ఎంఎం ఈఈ హెచ్ ఎస్.సురేష్, ఏఈ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

# పివిటిజి జీవన విధానంపై అధ్యాయం

## గలగండ, జర్రిపడ గ్రామాల్లో పర్యటించిన అధ్యాయన బృందం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పివిటి గిరిజనుల జీవన విధానంపై అధ్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళ వారం మండలంలో గల పెదగూడ పంచాయితీ గలగండ, జర్రిపడ పివిటిజి గ్రామాల్లో అధ్యాయన బృందం పర్యటిచారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఆఫైర్స్ సెక్షన్ అధికారి కమరాజ్ మాలిక్‌తో ప్రత్యేక అధ్యాయన బృందం గలగండ, జెర్రిపడ గ్రామాల్లో వెళ్లగా గిరిజనులు బృందానికి పూలమాలలు వేసి వారి సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. బృంద సభ్యులు పివిటిజి గిరిజనులతో సమావేశం అయ్యారు. పివిటిజి గిరిజనుల జీవన విధానం, స్థితిగతులు, ఆచార కట్టుబాట్లు ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. పుట్టుపూర్వోత్తరాలు, భాషా విధానాలు, వ్యవసాయం పండించే పంటలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఎన్ఆర్ఈజీఎస్ పనుల కల్పన ప్రభుత్వ రాయితీలపై ఆరా తీశారు. పిటివిట్ గిరిజనుల జీవనం పై అధ్యాయన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు అందజేయనున్నట్లు అధ్యాయన బృందం సభ్యులు తెలిపారు. గ్రామాలను కలుపుతూ రోడ్లు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు, కమ్యూనిటీ భవనం, పంటలకు గిట్టుబాటు ధరలు, ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయాలని వంటి సమస్యలను పెదగూడ సర్పంచ్ బాబూరావు, ఆ ప్రాంత గిరిజనులు అధ్యాయన బృందం దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో విశాఖ టిసీఆర్‌టిఎం ఈడి జి.చిన్నబాబు, ఐటిడిఏ పీటీజీ ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీటీజీ గణపతి, వెలుగు ఏపీఎం దేవమంగ, సిడిపివో రాజేశ్వరి ఏపివో సూరిబాబు, ఈవోపిఆర్‌డివో చిన్నాన్న, అధికారులు పాల్గొన్నారు.

# జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన టీడీపీ నేతలు

(7వ పేజీ తరువాయి)

రక్త చరిత్ర అని బేనర్ పెట్టిన చీఫ్ ఎడిటర్‌ని విచారించాలి అని వైసీపీ నేతలు, సాక్షి పేపర్ ప్రజల్ని మోసం చేశారు. 45కోట్లు సఫారీ ఇచ్చినట్లు వస్తున్న వార్తలపై దర్యాప్తు చేయాలి అని డిమాండ్ చేశారు. జగన్ సింపతి కోసం కోడి కత్తి డ్రామా ఆడారు. రాజకీయ లబ్ధి కోసమే వివేకానందరెడ్డి హత్య జరిగింది. హత్య జరిగిన ఒంటి గంట నుంచి తెల్లవారుజాము వరకూ కాల్స్‌పై దృష్టి పెట్టాలి. ప్రజలు వాస్తవాన్ని గ్రహించి జగన్‌ని నిలదీయాలి అని కోరారు. ప్రజాలకున్న అనుమానాలపై సీఎం జగన్ సమాధానం చెప్పాలి, ఎపి పోలీసులపై నమ్మకం లేదని వివేకా కుమార్తె సునీత కోర్టుకు వెళ్లడం జగన్ సిగ్గుపడాలి అని అన్నారు. ఈసమావేశంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు లొడగల కృష్ణ పుచ్చ విజయకుమార్, ఆరెటి మహేష్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎం. ప్రణవ్ గోపాల్ బిసిసెల్ అధ్యక్షు లు తమ్మిన విజయ్‌కుమార్ జిల్లా నేతలు ఆళ్ల శ్రీనివాసరావు, కోనేటి సురేష్, నడిగట్ల శంకర్రావు టి ఎన్ఎస్ఎఫ్ దెక్క ఈశ్వరరావు, గుమ్మడి గణేష్, బిమోహన్ రాజుకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కియే భూకంపం రూ.7లక్షల కోట్ల నష్టం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** తుర్కియే, సిరియాలో పెను విషాదాన్ని నింపిన భూకంపం ఆ దేశాలకు తీవ్ర నష్టాలను మిగిల్చింది. ఇప్పటికే 37 వేల మంది చనిపోయినట్లు వెల్లడికాగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలో తుర్కియేలోని వాణిజ్య సంఘాల అంచనాల ప్రకారం ఫిబ్రవరి 6న సంభవించిన ఈ భూకంప ప్రళయం మిగిల్చిన నష్టం విలువ సుమారు 80 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉండవచ్చని వెల్లడించింది. ఇది ఆ దేశ జిడిపిలో 10 శాతం కంటే ఎక్కువని పేర్కొంది. తీవ్ర భూకంపం ధాటికి ఒక్క తుర్కియేలోనే 25 వేళ ఇళ్లు

**37 వేల మంది మృతి**

దెబ్బతిన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించిరు. మొత్తంగా 42 వేల ఇళ్లు కూలిపోవడమో, అత్యవసరంగా కూల్చాల్సిన పరిస్థితి తలెత్తిందని తుర్కియే పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మురాత్ కురుమ్ వెల్లడించారు. ఇలా కేవలం నివాస ప్రాంతాలు దెబ్బతినడం వల్లే 70.75 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు టర్కిష్ ఎంటర్‌ప్రైజ్ అండ్ బిజినెస్ కాన్ఫెడరేషన్ ప్రాథమికంగా అంచనావేసింది. జాతీయాదాయానికి 10.4 బిలియన్ డాలర్ల పనిరోజుల పరంగా 2.91 బిలియన్ డాలర్ల నష్టం కలిగించినట్లు తెలిపింది. ఇలా భూకంపం సృష్టించిన విలయంతో మొత్తం తుర్కియేకు 84 బిలియన్ డాలర్ల నష్టం జరిగిందని అంచనా వేసింది. ఇది ఆ దేశ జిడిపిలో 10 శాతం కన్నా ఎక్కువని పేర్కొంది. వీటితో పాటు మరణాల సంఖ్య భారీగా పెరగవచ్చని సుమారు 72 వేల మంది ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని తాజా నివేదికలో వెల్లడించింది. తుర్కియేలో 1999లోనూ భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అయితే ఆ ఘటనలో 20 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. నాటి ఘటనలో సుమారు 17 బిలియన్ డాలర్లు నష్టపోయినట్లు అంచనా వేశారు. మరోవైపు సిరియాలోనూ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 6 వేలకు చేరుకుంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు74

# దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,274

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 74 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,274 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,703మంది కోలుకోగా 1818 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,753కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,296కి చేరగా,79,88,790 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,161కి చేరింది.అందులో 67,57,343మంది కోలుకున్నారు.71,579మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,216చేరింది.అందులో 40,32,774మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,732కి చేరింది.అందులో 35,56,636 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# టర్కీ, సిరియా భూకంపం విరాళాల పేరుతో మోసం

**అంకర, ఫిబ్రవరి 14:** భూకంపం సృష్టించిన పెను విధ్వంసానికి టర్కీ ప్రజలు అల్లాడుతున్నారు. అయినవారు దూరమై జీవచ్ఛవాలుగా మిగిలిపోయిన వారు ఎందరో, శిథిలాల కింద ఆప్తుల కోసం వెతుక్కుంటున్నారు మరికొందరు. టర్కీతో పాటు సిరియాలోనూ భూకంపం విలయం సృష్టించింది. రెండు దేశాల్లో చనిపోయిన వారి సంఖ్య ఇప్పటి వరకు 36 వేలు దాటింది. ఇంకా వేల సంఖ్యలో జనం శిథిలాల కింద చిక్కుకుని ఉన్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే, వీరి కష్టాలను కూడా క్యాష్ చేసుకునేందుకు మరికొంతమంది ప్రయత్ని స్తున్నారు. భూకంప దృశ్యాలతో వీడియోలు చేసి విరాళాలు సేకరిస్తూ సొంత జేబులు నింపుకుంటున్నారు. నిలువ నీడ లేకుండా రోడ్డున పడ్డ టర్కీ, సిరియా ప్రజలకు సాయం చేయండంటూ టిక్ టాక్‌లో చాలా వీడియోలు కనిపిస్తున్నాయని సైబర్ సెక్యూరిటీ నిపుణులు చెబుతున్నారు. అందులో కొన్ని మోసపూరితమైనవని హెచ్చరిస్తున్నారు. భూకంప బాధితుల పేరు చెపిప్ప సొంత ఖాతాల్లో డబ్బులు జమ చేయించుకుంటున్నారని తెలిపారు. వీడియోలలోని దయనీయ దృశ్యాలను చూసి సాయం చేయడానికి ముందుకొచ్చే వారిని దోచుకుంటున్నారని వివరించారు. దీనిపై టిక్‌టాక్ అధికార ప్రతినిధి మీడియా సంస్థతో మాట్లాడుతూ, టర్కీ, సిరియాలో నిరాశ్రయులుగా మారిన వారిని ఆదుకోవడానికి తమ సంస్థ కృషి చేస్తోందని చెప్పారు. పలువురు టిక్ టాక్ యూజర్లు కూడా విరాళాలు సేకరిస్తున్నారని వివరిస్తూ అందులో చాలా మంది సదుద్దేశంతోనే చేస్తుండగా, కొంతమంది మాత్రం మోసానికి పాల్పడుతున్నారని తెలిపారు. విరాళాల ద్వారా సేకరించిన సొమ్మును ఖాతాల్లోకి బదలీ చేసుకుంటున్నారని, ఇది అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

# మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీలో కాల్పులు ముగ్గురు మృతి, 10 మందికి గాయాలు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. ఇటీవల జరిగిన కాల్పుల ఘటనల్లో పదుల సంఖ్యలో మృతి చెందగా, తాజాగా మరో ఘటన చోటు చేసుకుంది. అమెరికాలోని ఈస్ట్ లాన్సింగ్‌లోని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీలో ఓ దుండగుడు విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. ప్రధాన క్యాంపస్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్న వారిపై కాల్పులు జరపడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 8.30గంటల ప్రాంతంలో దుండగుడు మిచిగాన్ యూనివర్సిటీలోకి చొరబడి రెండు భవనాల వద్ద కాల్పులకు తెగబడ్డాడు. దీంతో భయాందోళనలకు గురైన విద్యార్థులు ప్రాణాలు కాపాడు కునేందుకు పరుగులు తీశారు. గదుల్లోకి వెళ్లిదాక్కున్నారు. కాల్పుల అనంతరం నిందితుడు ఘటనా స్థలం నుంచి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాల్పుల్లో ముగ్గురు చేనిపోయారని, పది మందికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాగా అమెరికాలోని అతిపెదదన యూనివర్సిటీల్లో మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ ఒకటి. ఇక్కడ సుమారు 50వేల మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. కాల్పుల ఘటన నేపథ్యంలో 48 గంటల పాటు వర్సిటీ క్యాంపస్‌లో అనిన తరగతులు, ఇతర కార్యకలాపాలు రద్దుచేసినట్లు యూనివర్సిటీ పోలీసులు తెలిపారు. కాగా ఇటీవల కాలంలో తరచూ కాల్పుల ఘటనలు చోటు చేసుకుంటుడడం ఆందోళనకరంగా మారింది.



భీమిలీ ఆర్డీఓ భాస్కర రెడ్డి అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం లింగనిర్ధారణ చట్టరీత్యా నేరంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతున్న డా.పూర్ణేంద్ర బాబు, డా.జీవన్‌రాణి, డా.ఉమాపతి, బి.నాగేశ్వరరావు, హరీష్ పావలిస్, ఎస్.సుబ్బలక్ష్మి, టి.అమిత రాయల్, సిహెచ్.విశాలాక్షి, డా.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.(ప్రభాతవార్త,పిఎంపాలెం)




డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆధ్వర్యంలో అజాది కా అమృత్ మహోత్సవం బ్లాక్ హెల్త్ మేళాలో భాగంగా విద్యా నగర్, చినవాల్తేర్ పట్టణ ఆరోగ్య కేంద్రం దగ్గర నుంచి కేన్సర్‌పై అవగాహన తెలియచేయడం కొరకు సైక్లోతాన్ (సైకిల్ ర్యాలీ) నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఎస్.జీవనరాణి, ఎన్.రమారెడ్డి, డా.బద్రినారాయణ, బి.నాగేశ్వరరావు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, బి.నాగభూషణం, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## దేవాలయంలో బహిరంగ వేలంపాట

ఎటపాక ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంకటరెడ్డి పేట గ్రామంలో వేంచియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మార్చి 7 నుంచి జరిగే కళ్యాణ మహోత్సవంలో భాగంగా వస్తువులు అమ్ముకోవడానికి, తలనీలాలు పోగుచేయడానికి తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయడానికి ఈనెల 24న ఉదయం 10గం.కు దేవాలయం ఆవరణలో జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి లక్ష్మి కుమార్ తెలిపారు.

## జగనాసుర రక్తచరిత్ర పుస్తకం ఆవిష్కరణ



హుకుంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

హుకుంపేట మండలం బాకూరు పంచాయితీ కేంద్రంలో మండల పార్టీ నాయకుడు కొర్ర తులసీల ఆధ్వర్యంలో జగనాసుర రక్తచరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. అరకు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి అవినాష్ రెడ్డియే దోషులని ఆయన ఆరోపించారు. వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీతరెడ్డి ఆరోపిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేకపోవడం చేత రాష్ట్ర ప్రజలందరూ కూడా జగన్ కుటుంబం సభ్యులు హత్యకు ప్రధాన కారకులై ఉంటారని బలంగా నమ్ముతున్నారని తెలిపారు. స్వార్థ ప్రయోజనాలకు ప్రయోజనాల కోసం హత్య రాజకీయాలు చేయించే నైజం వయసు కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో భూదందాలు రౌడీరాజ్యం పెచ్చు మీరు పోయాయని ప్రజాక్షేత్రంలో ప్రజలే వైఎస్ఆర్ కాంగ్రెస్‌కి బుద్ధి చెప్తారని ఆయన విమర్శించారు. క్రమంలో తెలుగుదేశం నాయకులు, మండల పార్టీ కార్యదర్శి సిరిగం సూర్యకాంతం సాగర సుబ్బారావు బాకూరు సర్పంచ్ వెంకటరమణ శెట్టి లక్ష్మణుడు దారెల సర్పంచ్ పాండురంగ స్వామి తామర్ల సత్యనారాయణ గూడ సర్పంచ్ అన్న ప్రకాష్ సర్పంచ్ పాడి అచ్చులమ్మ హుకుంపేట ఎంపీటీసీ కొమ్మరమ సాగర సత్యవతి సర్పంచ్ కిముడు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి వాసవిమాత ఆలయంలో హుండీ చోరీ

మాడుగుల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలం జి.కొత్తపల్లి గ్రామంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో హుండీ చోరీ చేశారు. ఈనెల 13వ తేదీ రాత్రి ఒంటిగంట దాటిన తర్వాత ఈ చోరీ జరిగి ఉండవచ్చని కమిటీ ప్రతినిధులు భావిస్తున్నారు. ఆలయ గేటుకు వేసిన కప్ప తొలగించి లోపలకు ప్రవేశించి హుండీని తెరచి అందులో గల నగదును చోరీ చేసి ఖాళీ హుండీని పక్కనే ఉన్న తుప్పుల్లో పడవేసి వెళ్లిపోయారని చెబుతున్నారు. ఆ హుండీలో సుమారు రూ.20వేలు ఉండవచ్చని చీడికాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు పుట్ట నానాజీ చెప్పారు. ఈ మేరకు చీడికాడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితి పరిశీలించి కేసు నమోదు చేశారు.

## ప్రారంభమైన సాగరం రోడ్డు పనులు



మాడుగుల ఫిబ్రవరి 14ప్రభాతవార్త

మాడుగుల దేవి ఆడిటోరియం నుంచి ఢీ కొట్టివాడ వరకు నిర్మించ తలపెట్టిన రోడ్డు పనులు ప్రారంభమయ్యే తొలివిడతగా రూ.68 లక్షలతో మోదమాంబ కాలనీ శివారు వరకు సిమ్మెంటు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. మార్చి మొదటివారం నాటికి ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కాగలదని సంబంధిత వార్డు సభ్యుడు జే.వరహాలు చెప్పారు. ఈ రోడ్డు పనులను మంగళవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి ఓఎస్‌డి ఎం.పోలినాయుడు పరిశీలించి గుత్తేదారుకు సూచనలను చేశారు. 580 మీటర్ల పొడవు 18 అడుగుల వెడల్పుతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఇప్పటికే పక్కా కాలువ కూడా నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణం అనంతరం ఎంజిఎస్‌వై నిధులతో ఢీగోటివాడ వరకు తారు రోడ్ నిర్మాణం ప్రారంభిస్తారు. కాలనీవాసులు, రైతులు గౌటివాడ, సాగరం ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణంలో ప్రారంభం కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జగనాసుర రక్తచరిత్ర పుస్తకం విడుదల చేసిన తెలుగుదేశం

మాడుగుల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



జగనాసుర రక్తచరిత్ర బహిరంగం పుస్తకంతో తన క్రూరత్వం బయటపడుతుందన్న అక్కసుతో జగన్ రెడ్డి తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పీవీజి కుమార్ అన్నారు. మంగళవారం మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర బహిరంగం పుస్తకం విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి వల్ల న్యాయం జరగదని, కేసును తెలంగాణ లేదా కర్ణాటక రాష్ట్రాలకు బదలాయించాలని సుప్రీంకోర్టులో వివేకానంద రెడ్డి కుమార్తె మొరపెట్టుకోవడం హత్య వెనక సూత్రధారులు ఎవరో తేలతెల్లమవుతుందని పేర్కొన్నారు. వివేక హత్య కేసు తమ నాయకుడు చంద్రబాబు నాయుడుపై ఓ ఛానల్, దినపత్రికలో అబద్ధపు ప్రచారాలతో నారాసుర రక్తచరిత్ర పేరుతో ప్రచారం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పులివెందుల సీఐ గా ఉన్న జగన్ రెడ్డిపై 11 సీబీఐ కేసులు 7 ఈడి కేసులు 13 పోలీస్ స్టేషన్ కేసులు, 158 స్టే పిటిషన్లు, 320 హాజరు మినహాయింపు పిటిషన్లతో పాటు, 16 నెలల జైలు కూడు తిన్న ఘన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు. సిబిఐ విచారణతో వివేకానంద రెడ్డి హత్య కేసు తాడేపల్లి గుట్టు తేటతెల్లమవుతుందని అన్నారు. సిబిఐ విచారణ కావాలని హైకోర్టు పిటిషన్ వేసిన జగన్ రెడ్డి అధికారానికి వచ్చిన తర్వాత దాన్ని ఎందుకు ఉపసంహరించుకున్నారు? చిన్నాన్న వివేక హత్య గురించి ఆ రాత్రి తెలిసిన సీఎం పులివెందులకు వెంటనే ఎందుకు వెళ్లలేదు? సాయంత్రం వరకు ఎందుకు జాప్యం చేశారని ప్రశ్నించారు. దీనిపై ఈ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఇన్‌చార్జ్ పివిజి డిమాండ్ చేశారు. నేర చరిత్ర కలిగిన జగన్ రెడ్డి అనేక కేసులు ఉండడంతో పాటు జైలు కూడా వెళ్లి వచ్చారన్నారు. ఇటువంటివారు చంద్రబాబు నాయుడు లాంటి వారిపై తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు. తన బాబాయ్ వివేక హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సిబిఐకి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, జిల్లా అధికార ప్రతినిధి, ఎక్స్ జడ్పిటిసి పి.సత్యవతి, క్లస్టర్ ఇన్‌చార్జిలు గొల్లపల్లి శ్రీరామ్మూర్తి, పుప్పాల రమేష్, యూనిట్ ఇన్‌చార్జులు, లెక్కల కాసుబాబు, రంజిత్ వర్మ, మజ్జి బాల్జి, కళ్ళ రాజు, జెర్ర సూర్యప్రకాశరావు, అప్పన భాస్కరరావు, వర్మ, సర్వారావు గండి గోవింద్, పేలూరి రామ శంకర్రావు, పుట్ట సంతోష్, తనకాల శివ, అప్పారావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నేతపై దాడిని ఖండించండి : ఎస్ఎఫ్ఐ

పాడేరు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త

కృష్ణా విశ్వవిద్యాలయంలో ఉన్న విద్యార్థుల సమస్యలపై వైస్ ఛాన్సలర్ (విసి)కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులను దుస్తులు ఊడదీసేలా ఈడ్చుకెళ్లడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని శాంతి యుతంగా నిరసన చేయటం తప్పా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా విద్యార్థుల హక్కులు కారులు విద్యార్థుల నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.చిన్నా రావు అన్నారు. దాడికి పాల్పడిన విసి,డి. వాసుని, ఇతర కానిస్టేబులిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సీతారామరాజు జిల్లా నాయకులు బి.నరేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయక సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ వద్ద ధర్నా

పాడేరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



గ్రామ రెవెన్యూ సహాయక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం అల్లూరి సీతా రామరాజు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాడేరు తహశీల్దార్ ఆఫీస్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ, అనంతరం ధర్నా జరిగినది. అనంతరం కలెక్టర్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు, విఆర్ఏ అల్లూరి సీతా రామరాజు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొర్రి కొండ బాబు, ఆర్సీహెచ్ శేఖర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో రాకముందు పాదయాత్రలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, కంటిజెన్సీ కార్మికు లందరికీ రెగ్యులర్ చేస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలో వచ్చినటువంటి వైసిపి ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు రెగ్యులర్ చేయకపోగా కనీస వేతనాలు కూడా పెంచక పోవడం దారుణమని అన్నారు. ఈ క్రమంలోనే జిల్లాలో అనేకమంది రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో వీఆర్ఏలు గా అనేకమంది ఏళ్ళ తరబడి పనిచేస్తున్నప్పటికీ, నేటికి రెగ్యులర్ చేయకపోగా, కనీస వేతనాలు కూడా లేకుండా పనిచేస్తూ ఉన్నారని గత ప్రభుత్వం ఇచ్చి నటువంటి వేతనంతో ప్రస్తుతం పెరుగుతున్న ధరలు కనుగుణంగా జీతాలు సరిపోక, సంక్షేమ పథకాలు కోతలు పెడుతుండడంతో ఇబ్బంది పడుతున్నారు, కావున పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, నామిని వీఆర్ఏలకు ఉద్యోగం కల్పించాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వో, ఓఎస్ వాచ్‌మెన్లు, డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని, డిఏ రికవరి ఆపాలని, వీఆర్ఏలకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, వీఆర్ఏలకు ముఖహాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమానికి రంప చోడవరం డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, దేవిక, ఎస్.అప్పారావు సహాయకులు పాల్గొన్నారు.

## మోదాపల్లి పంచాయితీలో టిడిపి సీనియర్లు ఇదేంకర్మ కార్యక్రమం



పాడేరు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం మోదపల్లి పంచాయితీలో మోదాపల్లి, రాజాపురం, గుర్రగరువు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు, రూరల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపట్టినటువంటి దుర్మార్గమైనటువంటి ప్రజా వ్యతిరేక పాలనపై గిరిజనులకు చేస్తున్న ద్రోహం ఎండగడుతూ ప్రజల్లో అవగాహన కల్పించారు. గిరిజనులకు మూడు ఎకరాలు ఉన్నాయని వారి పెన్షన్లు తీసేయడం జరిగిందని సీనియర్లు ఆరోపించారు. గిరిజనులకు అభివృద్ధి జరిగిందంటే కేవలం తెలుగుదేశం పార్టీ వల్ల జరిగిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎం.మణికుమారి, మాజీ జిసిసి చైర్మన్ ఎమ్‌వివి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాకూరి బాలరాజు, వణుకు దేవుడు, రాములమ్మ వినోద్ నాయుడు బారా సత్యనారాయణ పాల్గొన్నారు.

## రోడ్లు నిర్మాణపు పనులు తనిఖీ చేసిన ఐటిడిఏ సిఓ

పాడేరు ఫిబవరి14 ప్రభాతవార్త



మండలంలోని మారుమూలం గ్రామాల్లో ఐటిడిఏ పాజెక్టు అధికారి రోణంకి గోపాల కృష్ణ పర్యటించి అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఐనాడ పంచాయితీ పూలగరువు పివిటిజి గ్రామానికి సిసిడిపి నిధులు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణాలను మంగళవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చీమలాపల్లి పంచాయితీ రోడ్డు నుంచి పూలగరువు గ్రామానికి సీసీ రోడ్డు నాణ్యతలు పరిశీలించారు. రోడ్డు కిరువైపులా బెర్ములు నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్డులు పది కాలాల పాటు ఉండేలా నాణ్యతలు పాటించాలని సూచించారు. పూల గరువు గ్రామస్తులతో మాట్లాడి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరికీ ఆధార్ కార్డులు ఉన్నది లేనిది ఆరా తీశారు. గ్రామానికి గ్రావిటీ పథకం సదుపాయం ఉందని అదనంగా జోరు మంజూరు గ్రామస్తులు కోరారు. అంతకు ముందు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో వెలుగు దుకాణాన్ని సందర్శించారు. ఆన్‌లైన్ బిల్డింగు విధానాన్ని అమలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివిఆర్ఎం.రాజు, డిఇ అనుదీప్, ఐనాడ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్పోర్ట్స్ మీట్




యలమంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆవరణలో ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ డి.ఈశ్వరరావు, శ్రీ చైతన్య ఆర్ఐ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు శారీరక మానసిక పెరుగుదలకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని విద్యార్థులందరూ పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు మార్చి ఫస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిషికేశ్ దాస్, డీన్ దత్తు ఇన్‌చార్జిలు శ్రీలక్ష్మి శాంతి ఏవో ప్రకాష్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మన్యంపాలెంలో విద్యార్థులకు మెడికల్ క్యాంప్

యలమంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



యలమంచిలి మండలం ములకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) ఆధ్వర్యంలో పురుషోత్తపురం హైస్కూల్, పురుషోత్తం ఎలిమెంటరీ స్కూల్ కొత్తలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, పిఎన్ఆర్ పేట ఎంపీపీ స్కూల్ ములకలాపల్లి, మన్యంపాలెం స్కూల్ పిల్లలకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 156 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) వి.హెచ్. చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ మెడికల్ క్యాంప్స్ నిర్వహించడం జరిగిందని విద్యార్థులకు టెస్టులు చేసిన తర్వాత ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సాంబమూర్తి డా.ప్రియడాక్టర్ నరేష్‌కుమార్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు యలమంచిలి మండలం ఎంఈఓ విశ్వనాథం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పిఎన్ఆర్ పేట గ్రామ సర్పంచ్ గొన్నబత్తుల శివ బయ్యవరం గ్రామ సర్పంచ్ మగలపల్లి సత్యనారాయణ సీనియర్ డిజిఎం (పి అండ్ ఏ) ఎల్ శ్రీనివాసరావు ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లాక్ డే సందర్భంగా అమర జవాన్లకు క్రీడాకారుల నివాళి



యలమంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

దేశం కోసం అసువులు బాసిన అమర జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం టైక్వాండో క్రీడాకారులు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. నాలుగేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ పుల్వామా జిల్లాలోని జాతీయ రహదారిపై విధి నిర్వహణలో ఉన్న 40 మంది వీర జవాన్లు ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన ఘటన గుర్తు చేస్తూ వీర మరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని టైక్వాండో క్రీడాకారులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, జై జవాన్, వీర జవాన్ అమర్ రహే నినాదాలతో క్రీడాకారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ పుల్వామా ఘటనకు సంబంధించిన వివరాలను చిన్నారులకు తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో జాతీయ క్రీడాకారులు జి.విజయకుమార్, జి.మోహన్, సాయికుమార్, మోహిత్, రవితేజ, ఆర్.పల్లవి, భవాని, ఆర్ఎస్ఎస్ బి.నాగేంద్ర, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 17న రేఖపల్లి ఎఎస్‌డిఎస్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

### ఎఎస్‌డిఎస్ డైరెక్టర్ వి.గాంధీబాబు



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని ఎఎస్‌డిఎస్ స్వచ్ఛంధ సంస్థ కార్యాలయంలో 17వ తేది శుక్రవారం అలోక విజన్ ప్రోగ్రాం, ఎఎస్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎఎస్‌డిఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు మంగళవారం తెలిపారు. అనేక మంది కంటి చూపు సమస్యలతో బాధపడుతు న్నారని, దూర ప్రాంతాలకు వెళ్ళి చూపించుకునే స్తోమతలేక ఇబ్బందు పడు తున్నారని గాంధీబాబు అన్నారు. అలాంటి వారికి ఆధునిక పరికరాలతో అందుబాటులో కంటి వైద్య సేవలు అందించటం కోసమే ఈ శిబిరం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా అందివ్వబడునన్నారు. శాస్త్ర చికిత్స అవసరమైన రోగులకు అవసరమైన ఏర్పాట్లు తమసంస్థ ద్వార కల్పించటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వి.ఆర్.పురం మండల ప్రజలు, పరిసరమండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గాంధీబాబు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆశ్రమ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన సీఐ



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు నిర్వహించుటకు గూడెంకొత్తవీధి గిరిజన ఆశ్రమ పాఠశాలను సిఐ అశోక్ కుమార్, తహశీల్దార్ రాజకుమార్, ఎస్ఐ అప్పలసూరి స్థల పరిశీలన చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు, గొడవలకు తావు లేకుండా ఎన్నికలు సాఫీగా జరిగేటట్టు అన్ని విధాల చర్యలు చేపడుతూ రక్షణ ఏర్పాట్లు చేయుటకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కలి గణేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం దారకొండ దుప్పులవాడ పంచాయితీ పరిధిలో ఉత్తరాంధ్ర పట్టబద్రులు వైఎస్ఆర్సిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతము రాజు సుధాకర్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు మద్దతి ఇచ్చి వైసీపీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, దుప్పులవాడ సర్పంచ్ కేలేబు కుమారి ఎంపీటీసీ మాడి రామన్న, వైసిపి నాయకులు పిల్ల బుజ్జి, గంగాధర్ మోహన్ పాల్గొన్నారు.

## వీర జవాన్ల త్యాగాలను మాతృభూమి ఎన్నటికి మరవబోదు

### ఎస్ఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ వెంకటేష్



వి.ఆర్.పురం, కూనవరం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త

దేశ రక్షణ కోసం జమ్మూకాశ్మీర్ పల్వామా, పాకిస్తాని ఉగ్రమూకల చేతిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల త్యాగాలను మాతృభూమి ఎన్నటి మరువబోదని, వి.ఆర్.పురం ఎస్ఐ తెల్లం దుర్గాప్రసాద్, కూనవరం ఎస్ఐ వెంకటేష్‌లు పేర్కొన్నారు. పల్వామా దుర్ఘటనకు నాలుగేళ్ళు పూర్తి కావటాన్ని పురస్కరించుకొని, మంగళవారం కూనవరంలో వి.ఆర్.పురం, కూనవరం పోలీసులు సమ్యుక్తంగా విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీర జవాన్లకు జోహార్లు అర్పిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్ఐ దుర్గాప్రసాద్, వెంకటేష్‌లు మాట్లాడారు. భారత పౌరుల రక్షణ కోసం సైనికులు రేయనకా, పగలనకా, ఎండనకా, వాననకా, ఎముకలు కొరికే చలిలో ప్రతీ క్షణం ప్రహారాకాస్తుంటారన్నారు. దేశం కోసం తమ కుటుంబాలకు దూరంగా ఉంటు పహరాకాసే సైనికుల సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రతీ విద్యార్థి దేశ రక్షణలో తానొక భాగస్వామికావాలని, అందుకోసం తానొక సైనికుడినై మాతృభూమి ఋణం తీర్చుకోవాలనే సంకల్పంతో చదువులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంటిసోరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కిసింగ్, ఉపాధ్యాయులు రూబిసింగ్, సాయిరాం, జాన్సన్, విద్యార్థులు, వి.ఆర్.పురం ఎఎస్ఐ రాధాకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్ళు నిర్మల్, విక్టర్, కానిస్టేబుల్ శ్రీను, కూనవరం హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుల్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సహజ సిద్ధ ఎరువులపై అవగాహన

నర్సీపట్నం ఫిబ్రవరి 14ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం ధర్మనగరం పంచాయితీలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఎ అనిత మాట్లాడుతూ రైతులకు యూరియా, ఎపి ఎరువులను వాడకుండా ప్రకృతి సహజ సిద్ధంగా ఉన్న జీవన ఎరువులను వాడినట్లయితే చీడపీడలు దరి చేరవన్నారు. సొంతంగా తయారు చేసుకున్న ఎరువులను వాడి మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు. మాస్టర్ ట్రైనర్ కె.వరలక్ష్మి మాట్లాడుతూ రైతు పండించే పంటలకు దిగుబడి వచ్చే విధంగా జీవన ఎరువులు జీవామృతాలు వాడాలన్నారు. రైతులు ఎక్కువగా భూమిలో సారం పెంచుకోవడానికి పచ్చిరొట్టె ఎరువులు జీవన ఎరువులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. 18 రకాల విత్తనాలు రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వాటిని శుభ్రపరచుకునే విధానం ఎరువులు వాడే విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. జీవామృతం తయారు చేసుకునే విధానంపై రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రకృతి సిద్ధమైన ఎరువులను పూర్తిస్థాయిలో వాడినట్లు అయితే భూమి సారవంతమై పంటలు మంచి దిగుబడులు వస్తాయన్నారు. చీడ పీడల నివారణకు రైతులే స్వయంగా చీడపీడ ద్రావణాలు తయారు చేసుకోవచ్చునన్నారు. అనంతరం రైతులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసి ఆర్పిఎస్ నాగేశ్వరరావు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## మార్చి 18 నుంచి జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మార్చి 18 నుంచి 26వరకు జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. మంగళవారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. సోమవారం విజయవాడలో సీఎం జగన్ శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. ఈ సమావేశంలో ఈ నెల 20 నుంచి జరగాల్సిన జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా మార్చి 18 నుంచి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మార్చి 1వ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉన్నందున గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు పింఛన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మార్చి 18 నుంచి ప్రతీ ఇంటి వద్ద కనీసం. 15 నిమిషాల పాటు మాట్లాడి టిడిపి హయాంలో పరిపాలన, ఇప్పుడు వైఎస్.జగన్మోహన్రెడ్డి పరిపాలన గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ ఇంటికి స్టిక్కర్ అతికించడంతో పాటు మిస్కాల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు.

## బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

హుకుంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



గాయాల పాలైన విద్యార్థులను పరామర్శిస్తున్న సత్యనారాయణ పాండురంగ స్వామి | మృతి చెందిన విద్యార్థిని తూబూరి ధార్మిత

హుకుంపేట మండలం ఉర్రాడబద్ద పుట్టు పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న తూబూరి ధార్మిత విద్యార్థినిపై విద్యుత్ స్తంభం పడి మృతి చెందిన విద్యార్థులు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అరకు పార్లమెంట్ అధ్యక్షుడు తోవూరు సత్యనారాయణ, దార్ల సర్పంచ్ పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకుని హుటాహుటిన పాడేరు జిల్లా ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ పసి గుడ్డు ప్రాణం పోయిందని ఈ సంఘటన జరిగిన కనీసం విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ అధికారులు పట్టించుకోకపోవడం వలనే ఈ సంఘటన జరిగిందని ఆరోపించారు. అదే కాక గిరిజన ప్రాంతంలో ఈ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎందరో విద్యార్థులు మృత్యుపాలవుతున్నారని అందువలన కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గాయపడిన ముగ్గురు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు.

## సింగనబందలో పంట తనిఖీ



భీమునిపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

రబీ 2022 సీజన్ గాను భీమిలి మండలంలో వ్యవసాయ పంటలకు సంబంధించి 870 ఎకరాలకు అలాగే ఉద్యానవన పంటలు 130 ఎకరాలు మొత్తంగా 1000 గాను ఆర్‌బికె సిబ్బంది ఆన్‌లైన్‌లో పంట నమోదు చెయ్యడం జరిగిందని ఈ ఆన్‌లైన్‌లో పంట నమోదు ప్రక్రియలో భాగంగా వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు మంగళవారం పర్యవేక్షణ తనిఖీ అధికారి (సూపర్‌వైజర్ ఆఫీసర్) డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జి.లక్ష్మణ కుమార్ భీమిలి డివిజన్‌లోని భీమిలి మండలంలో సింగనబంద గ్రామంలో తనిఖీ చేయుటకు రావడం జరిగిందని ఈ నెల 13న పద్మనాభం మండలంలో పెంట గ్రామంలో, ఆనందపురం మండలంలో బోని గ్రామంలో పర్యవేక్షక అధికారి వారు తనిఖీలు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ పంట నమోదు చేసిన జాబితా ఆధారంగా జాబితాలోని రైతులను, గ్రామ రైతులను పిలిచి పంట రకాలు, నీటి సదుపాయం వివరాలు, రైతుల వివరాలు సరిగ్గా నమోదు చేశారో లేదో అడిగి తెలుసుకున్నారు. భీమిలి డివిజన్ ఎ.డి.ఎ.బి. విజయప్రసాద్, ఆనందపురం వ్యవసాయ అధికారి సి.హెచ్.సంధ్యా రత్నప్రభ, హెచ్.ఒ. ఎమ్.ఎ.ఒ. పి.శ్రీకాంత్, సింగనబంద ఆర్‌బికె సిబ్బంది ఎల్.హరీష్, వి.ఆర్.ఓ. శ్రీనివాసులు, పంట నమోదు చేసిన రైతులు పాల్గొన్నారు.

## పుల్వామా మృతులకు ఘన నివాళి

భీమునిపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగి 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు మరణించారని పాకిస్తాన్‌లో నెలకొని కార్యకలాపాలు సాగిస్తున్న ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహమ్మద్ ఈ దాడికి బాధ్యత ఉన్నట్టుగా ప్రభుత్వం గుర్తించిందని, దాడిలో మరణించిన వీర సైనికులకు జివిఎంసి ఒకటవ వార్డు, బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు, ఉపాధ్యా యులు రమేష్ మల్లిక, నాగమణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికిల మానసా దేవి, పాఠశాల విద్యార్థులు నివాళులర్పించారు. నిరంతరం రాత్రనగా పగలనగా దేశం కోసం కష్టపడుతున్న సైనికులకు మన వంతుగా సహాయ సహకారం అందించాలని అదేవిధంగా ఎవరైతే దేశం కోసం ప్రాణాలర్పించి అమరు లైనారో వారికి నివాళులర్పించారు.

## అంతర్జాతీయ మాక్సిల్లో ఫేషియల్ సర్జర్స్ డే



భీమునిపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అంతర్జాతీయ మాక్సిల్లో ఫేషియల్ సర్జర్స్ డేను పురస్కరించుకుని అనిల్ నీరుకొండ డెంటల్ కాలేజీ, ముఖ, దవడ, నోరు శస్త్ర చికిత్స విభాగ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణపై అవగాహనతో పటు డా.రాకేష్‌చే వైద్య విద్యార్థుల నైపుణ్య శిక్షణ శిబిరాన్ని ఈ నెల 13న నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో అంతర్జాతీయ సింపోజియం, వర్క్‌షాపులో అధునాతనమైన దవడ శస్త్ర చికిత్సపై ప్రిన్సిపాల్ డా.వంశీకృష్ణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.అనిల్, ముఖ, దవడ, నోరు శస్త్ర చికిత్స విభాగ అధిపతి డా.ఫణికుమార్‌తోపాటు మిగతా సిబ్బంది పాల్గొన్నారు. డా.దర్పణ్ భార్గవ్, డా.కిషోర్, మోటూరి, డా.దల్సింగ్, డా.ప్రీతి భార్గవ్, డా.అంకిత, అంతర్జాతీయ నిపుణులు డా.సూజీ, డా.కెమీలో ఎస్టాబెన్ నోరు, దవడ సంబంధిత లోపాలను గురించి అధునాతన మైన శస్త్ర చికిత్సలు గురించి అవగాహన కలిగించారు. దవడ జాయింట్ మార్పిడి సర్జరీ, కేడవరిక్ వర్క్ షాపు జరిగిందని తెలిపారు. ఈ సింపోజియంలో వివిధ దేశాల వైద్య నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సును పురస్కరించుకుని డా.ఆర్.ఎస్.నీలకందన్, ఉపకులపతి మీనాక్షి యూనివర్సిటీ, చెన్నైని అత్యంత ప్రతిష్టాకరమైన అంతర్జాతీయ ట్రస్ట్ సీపీడీ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, అనిట్స్ ప్రిన్సిపాల్ డా.వంశీకృష్ణ రెడ్డి చేతులమీదుగా అందజేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 15 ఫిబ్రవరి 2023




శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న

## సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం


11లో

- ఆ పర్వదినాన అర్ధరాత్రి వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి

## ఘనంగా పరదేశమ్మ తీర్థ మహోత్సవం


11లో

# విశాఖలో టూరిస్టు పోలీస్‌స్టేషన్ ప్రారంభం

**-వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం జగన్ - పర్యాటకులకు భద్రత కల్పనే ప్రధాన లక్ష్యం -నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్**

విశాఖ క్రైం, ప్రభాతవార్త

పోలీస్‌శాఖలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎం జగన్ సంస్కరణలు అమలు చేస్తున్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 20 పర్యాటక ప్రాంతాల్లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ప్రారంభించారు. ఇందులో భాగంగా విశాఖ నగరంలోని ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన టూరిస్టు పోలీస్‌స్టేషన్‌ను సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ టూరిస్టు పోలీస్ స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.సీపీ మాట్లాడుతూ పర్యాటకులకు భద్రత కల్పించడం, సమాచారం అందించడమే లక్ష్యంగా టూరిస్టు పోలీస్ స్టేషన్ పని చేస్తుందన్నారు. ప్రతి ఏడాది సుమారు కోటి పది లక్షలకు పైగా పర్యాటకులు బీచ్‌ను సందర్శిస్తున్నారని





వివరించారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏపీ ప్రభుత్వం ఈ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిందన్నారు. టూరిస్టు పోలీసులు మరింత విస్తృతంగా విధులు నిర్వర్తించుటకు లారస్ కంపెనీ సౌజన్యంతో సీఎస్ఆర్ నిధులతో రెండు సాండ్ పెట్రోలింగ్ వాహనాలు, పది పోలీస్ పెట్రోల్ ద్విచక్ర వాహనాలను నగర పోలీస్ విభాగానికి అందించారన్నారు.విశాఖ పర్యాటక ప్రాంతాల్లో ఆర్కే బీచ్ ముఖ్యమైన ప్రదేశమని వివరించారు. దేశం నలుమూలల నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు ఈ బీచ్‌ను సందర్శిస్తుంటారని, పర్యాటకులు టూరిస్ట్ పోలీసుల సేవలను పొందవచ్చన్నారు. టూరిస్టు పోలీసులు సేవలకు 9490617924, 9493336633 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సౌకర్యం పర్యాటకులకు 24 గంటలూ అందుబాటులో ఉంటుందన్నారు. వర్చువల్ మిగతా 5లో

మేజర్ పోర్టుల షటిల్ బ్యాడ్మింటన్

## మహిళ, పురుషుల జట్లను అభినందించిన పోర్టు చైర్మన్



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మేజర్ పోర్టుల షటిల్ బ్యాడ్మింటన్‌లో విశాఖ పోర్టు పురుషుల, మహిళా జట్లు టీం ఛాంపియన్ షిప్‌లో సాధించడం పట్ల పోర్టు చైర్మన్ కె రామమోహనరావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘనతను సాధించిన మహిళ పురుషుల జట్ల సభ్యులను చైర్మన్ అభినందించారు. హాల్దియా డాక్ కాంప్లెక్స్‌లో ఫిబ్రవరి 3 నుంచి 6 వ తేదీ వరకూ నిర్వహించిన ఈ పోటీలలో అన్ని మేజర్ పోర్టుల నుంచి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విశాఖ పురుషుల జట్టు టీం చాంపియన్ షిప్‌తో పాటు 45ప్లస్ విభాగంలో గోల్డ్ మెడల్ ను, 45ప్లస్ సింగిల్స్ విభాగంలో సిల్వర్ మెడల్ ను సాధించింది. ఇక మహిళల జట్టు డబుల్స్ లో గోల్డ్ మెడల్ ను సాధించారు. మేజర్ పోర్టుల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పోర్టు మహిళలు,పురుషులు జట్లను పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబే, ఐఆర్‌టిఎస్ సెక్రటరీ వేణుగోపాల్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఏఓ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్‌కు విశేష ఆదరణ


9లో

## అప్పికొండ బీచ్‌లో బైకులతో స్టంట్స్

- పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు... బైకులు స్వాధీనం
- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్న సౌత్ ఎసిపి త్రినాధ్


11లో

## తిన్నింటి వాసాలు లెక్క బెట్టాడు

- పని చేసిన ఇంట్లోనే దొంగతనం - 9 తులాల బంగారు నగలు అపహరణ
- నిందితుడు అరెస్ట్... చోరీ సొత్తు స్వాధీనం

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

చెడు వ్యసనాలకు బానిపై తిన్నింటి వాసాలు లెక్కబెట్టి దొంగతనానికి పాల్పడిన ఓ కారు డ్రైవర్‌ను క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకోజిపాలెంకి చెందిన ఎదరుపాకల పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకోజిపాలెంకు చెందిన ఎదరురుపాకల నారాయనప్పుడు అలియాస్ శ్రీను చిన్న(35) చెడు వ్యసనాలకు బనిపై వ్యసనాలు తీర్చుకోవడానికి దొంగగా మారాడు. ఈమేరకు ఎంవిపికాలనీ సెక్టార్ 2లో నివాసం ఉండే ఉప్పలపాటి అప్పల రాజేశ్వరి (60) ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో వున్న సుమారు 9 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు. దీంతో బాధితులు మిగతా 5లో



## విద్యార్థులకు వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి

**జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున**



5లో

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా**


9లో

## నగర సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వండి

**జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు**



5లో

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌కు ఏర్పాట్లు


5లో

నలుగురు ఖాకీలకు

## జైలు, జరిమానా


11లో



నగరానికి విచ్చేసిన కంచి కామకోటి పీఠాధిపతి శంకర్‌విజయేంద్ర సరస్వతి స్వామిజీని మంగళవారం గాజువాక వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆయన సతీమణి జ్యోలా ఇమిలి పీఠాధిపతిని సందర్శించి వారి ఆశీస్సులను పొందారు.
(విశాఖపట్నం-ప్రభాతవార్త)

## ఇక్కడ అదృశ్యమై... అక్కడ హత్యకు గురై...

- పని కోసం విశాఖ వచ్చి అదృశ్యమైన కర్నూలు యువకుడు - ప్రకాశం జిల్లాలో హత్యకు గురైన వైనం.- హుటాహుటిన ప్రకాశంకు వన్‌టౌన్ పోలీసులు


11లో

## జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన టీడీపీ నేతలు




విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంగళవారం జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో టీడీపీ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి కేసులో దోషుల్ని శిక్షించాలి గొడ్డలిపోటుని గుండెపోటుగా చిత్రీకరించిన ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించాలి ఎన్నికల్లో వైసీపీ సానుభూతి పొందేందుకు హత్య జరిగినట్లు తెలుస్తుంది. ఐ ప్యాక్ టీం ప్రశాంత్‌కిశోర్‌ని సీబీఐ విచారించాలి అని జగన్ తల్లి విజయమ్మ ప్రచారంలో పదే పదే హత్యల కోసం మాట్లాడారు సాక్షి పేపర్‌లో నారాసుర రక్త మిగతా 5లో

## నక్కపల్లి స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ ప్రవీణ్

వార్త 11లో

## మోతుగూడెంలో 300 కేజీల గంజాయి పట్టివేత


11లో

## రాత్రివేళ గ్రావెల్ కొండ అక్రమ తవ్వకం... మైనింగ్ అధికారుల దాడి

- ప్రొక్లైన్‌తో పాటు రెండు గ్రావెల్ లారీలు స్వాధీనం - కేసు నమోదులో హైలెవెల్‌లో మైనింగ్ అధికారులతో -లాబీయింగ్ జరుగుతున్నట్లు అనుమానం



పాయకరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కొండలు గుట్టలు పోలవరం కాలువ గ్రావెల్ దేనిని వదిలిపెట్టకుండా గ్రావెల్ వ్యాపారులు గతకొంతకాలంగా గ్రావెల్ దందా పాయకరావుపేటలో నడుపుతున్నారు. రాత్రి పగలు రవాణా అవుతున్న గ్రావెల్‌పైప్రభాతవార్త గ్రావెల్ ఇక్కడ మైనింగ్ ఎక్కడ అన్న శీర్షికతో పాటు అనేక వార్తా కథనాలతో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై అనేక వార్తాకథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే. పోలీసులు రెవెన్యూ అధికారుల నామమాత్రపు దాడులు చేసి గ్రావెల్ ట్రాక్టర్లను పట్టుకునేవారు. వాస్తవానికిగ్రావెల్ అక్రమ త్రవ్వకాలు నిల్వఉంచిన మిగతా 5లో

## నడిరోడ్డుపై దారుణ హత్య

- ఉలిక్కిపడిన మండల ప్రజలు - నిందితుల కోసం పోలీసుల గాలింపు
- హతుడి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు


11లో

## అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

పాయకరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



అభివృద్ధి గురించి మాట్లాడే నైతికహక్కు వైసీపీకి లేదని పాయకరావుపేటలో వైకాపా వచ్చిన తర్వాత ఏం అభివృద్ధిచేసిందో చెప్పాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, జిల్లాఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి వల్లూరిలయంకేరి తెలియచేసారు. గతరోజు టిడిపి రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనితపై వైసీపీనాయకులు చేసిన వ్యాఖ్యలపై వీరు మంగళవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా వీరు ఖండించారు. ప్రభుత్వం వచ్చి గత మూడున్నర ఏళ్ళకాలం అయినా మెయిన్‌రోడ్ విస్తరణ పనులు మొదలుపెట్టలేదని టీడీపీ హయాంలో మెయిన్‌రోడ్ విస్తరణకు నిధులు కేటాయించడం పనులు మొదలుపెట్టడం వాస్తవం కాదానని అన్నారు. పనులు కొన్నికారణాల వల్ల నిలిచిపోయిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. తునిలో జరిగిన సమావేశంలో అనిత వాస్తవాలు మాట్లాడారని పొరపాటుగా ఏమీ మాట్లాడలేదన్నారు. మంత్రులు మాట్లాడిన వైఖరిపై వివరించి ఆ ఒత్తులు ఇలా మాట్లాడితే ప్రశ్నార్థాలలో మనపరువుపోయిందన్న ఉద్దేశ్యంతోనే అనిత చెప్పారని అన్నారు. గత 5ఏళ్ళహయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పటి ఎమ్మెల్యే అనిత ఆధ్వర్యంలో పేటనియోజకవర్గంలో ఏం అభివృద్ధిచేసారన్న విషయంపై శిలాఫలకాలు ఏర్పాటుచేసి బహాటంగా తెలియచెయ్యడం జరిగిందన్నారు. గతమూడున్నరేళ్లకాలంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో మీరేం చేసారన్నది ప్రజలు గమనించారన్నారు. అదిమీకూ మాకూ తెలిసిందే అన్నారు. అభివృద్ధిలో పోటీపడలని అంతేగాని వాస్తవాలు మాట్లాడిన అనితపై విమర్శలు గుప్పించడం తగదన్నారు. చంద్రబాబు మెప్పుకోసం మంత్రులను తిడితే పదవులు ఇచ్చేస్తారని అన్న మీరు ప్రస్తుతం ఉన్న వైసీపీ మంత్రులు ఎవరెకైతే ఉన్నారో వాళ్ళు మాట్లాడే భాష విధానాలు ప్రజలకు తెలిసిందే అన్నారు. అనితను తిరస్కరించినట్లు మాట్లాడారని అటువంటప్పుడు అనితకు రాష్ట్రంలో ఎక్కడా టికెట్ ఇవ్వకూడదని అయితే వేరేచోట గెలిపించుకుందామన్న సదుద్దేశంతో గతంలో వేరేచోట టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. అలా అయితే గతంలో వైసీపీ తరుపున ఎమ్మెల్యేను ఇక్కడ కాకుండా అమలాపురం పంపించిన సంగతి వీరు గుర్తుచేసారు. స్థానిక నాయకులు అంతా పేటనియోజకవర్గంలోఎమ్మెల్యేగా అనిత గతంలో చేసిన అభివృద్ధికార్యక్రమాలపై కొరడంతో ఇక్కడ జనార్ధనా భావ్యతలు చంద్రబాబు అప్పగించడం జరిగిందన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఈసందర్భంగా వీరు తెలియచేసారు. ఈకార్యక్రమంలో టీడీపీ పట్టణపార్టీఅధ్యక్షుడు పెదిరెడ్డిశ్రీను, ఉపాధ్యక్షులు చిరుకూరిపేర్రాజు, సూరాసుబ్రహ్మణ్యం, చింతకాయలరాంబాబు, ఎంపీటీసీ రమాకుమారి, వేములపూడిఅప్పారావు, కరిశెట్టిపత్తిబాబు, పెన్నెంటిసూరిబాబు, గంపలరాజు,ఏడిదసురేష్, మలిపెద్దిసతీష్, సూర్యనారాయణ, కుమార్, మంజులూరిదుర్గాప్రసాద్, లక్ష్మణ్ బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బియ్యం అందజేత

పాయకరావుపేటరూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం గ్రామంలో ఇళ్ళుతగలబడిన సంఘటనలో నిరాశ్రయులైన ఏడిదనాగేశ్వరరావు, ఏడిదఅప్పారావు కుటుంబాలను పాయకరావుపేట మాజీఎమ్మెల్యే చెంగలవెంకట్రావు మంగళవారం పరామర్శించి ఓదార్చారు. బాధితకుటుంబాలకు 25కిలోల బియ్యం అందచేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి మీపరిస్థితి తెలియచేసి న్యాయం జరిగేవిధంగా కృషిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గంపలసత్యనారాయణ, వార్డుసభ్యులు కాకదాసు, గంపలసుబ్బారావు, మస్నియ్య, శీలినాకరాజు, బాబూరావు, సన్యాసిరావు, అలాగే పార్టీనాయకులు కార్యకర్తలు రామభద్రపురం యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్‌లో హెటిరోడ్రగ్స్ ఫార్మాకంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాయకరావుపేటరూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధసంస్థ స్పెసెన్‌డిగ్రీకళాశాల నందు హెటిరో డ్రగ్స్ ఫార్మాకంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు మంగళవారం నిర్వహించారు. విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు చెందిన వివిధ కళాశాలల నుండి ఫైనలియర్, బిఎస్సీ, బీఫార్మసీ, ఎమ్మెస్సీ, కెమిస్ట్రీ, ఎంఫార్మసీ చదువుతున్న అభ్యర్థులు సుమారు 250మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈక్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరైన సంస్థ హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హెటిరో డ్రగ్స్‌కంపెనీ గురించి ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులకు పూర్తివివరాలను తెలియచేసారు. సంస్థకు సంభందించిన పద్ధతులు నియమాలను తెలియచేసి ఎంపిక ప్రక్రియ వివరించారు.తదుపరి సెలక్షన్ విధానంలో భాగంగా విద్యార్థులకు ఆప్టిస్ వ్రాతపరీక్షలు నిర్వహించి సెలక్టు అయిన 121విద్యార్థులకు హెచ్‌ఆర్ రౌండులను నిర్వహించారు. ఎంపిక ప్రక్రియను సక్రమంగా పూర్తిచేసిన సుమారు 80మంది విద్యార్థులు హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ క్వాలిటీ అనాలసిస్ ప్రొడక్షన్ విభాగాలలో పనిచేసేందుకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవీరాజు తెలియచేసారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ సిహెచ్‌వికె నరసింహారావు, సహాయకార్యదర్శి విజయప్రకాష్ అభినందనలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఆర్ వంశీ, మణికంఠ,క్వాలిటీకంట్రోల్ మేనేజర్ ఏడుకొండలు, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ పెనుగొండసుబ్బారావు, కెమి స్ట్రీ విభాగాధిపతి వి శివగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డలకు సత్వర మెరుగైన వైద్యం అందివ్వండి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

అరకులోయ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



అరకులోయ ఏరియా ఆసుపత్రిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సందర్శించి, గిరిజన బిడ్డలకు సత్వర వైద్యం అందివ్వాలంది. ఈ మేరకు కమిషన్ సభ్యులు సీతారాం, ఆదిలక్ష్మి త్రిపుర్ల ఆసుపత్రి ని సందర్శించిన అక్కడి పిల్లల వార్డు లో ఉంటున్న వైద్య సేవలపై ఆరా తీసారు. ఆసుపత్రిలోని సదరం ధృవీకరణ పరీక్షలు జరుగుతున్న పిల్లల తల్లిదండ్రులు, వైద్యులు నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఈ ఏడాది ఇంతవరకు నమోదైన బెడ్ పేషెంట్ల సంఖ్య, పిల్లల కేసుల సంఖ్య, వ్యాధుల బారిన పడుతున్న పిల్లల వివరాలు గురించి తెలుసుకున్నారు. ఆటువ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు, రక్త హీనత తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలు గుర్చి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరి, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో ఐసిడిఎస్ పిడి ఎస్ సూర్యలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, సీఆర్పీఎఫ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బి లవకుశ, ఫోరం ప్రతినిధులు కె ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది బాధ్యతాయుతంగా శతశాతం విధులు నిర్వహించండి

అరకులోయ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, అధికారులు శత శాతం విధులు నిర్వహించి పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం, ఆదిలక్ష్మి త్రిపుర్ల అన్నారు. మంగళవారం అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా అరకులోయ మండలంను సందర్శించారు. దీనిలో భాగంగా అరకులోయ రవ్వలగుడ అంగన్వాడీ కేంద్రంను సందర్శించారు. పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లల ఎదుగుదలకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసారు. కోడి గ్రుడ్ల బరువు, నాణ్యత ను పరిశీలించారు. రికార్డు లతో స్టాకును పరిశీలించారు. అంగన్వాడీ లబ్ధిదారుల పిల్లల తల్లులతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రాల పని తీరు, సరుకుల పంపిణీ , అంగన్వాడీ సిబ్బంది సమయ పాలన, వారు అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. అనంతరం సీతారాం, ఆదిలక్ష్మి త్రిపుర్ల లు మాట్లాడుతూ ప్రభుత్వాలు పిల్లల్లో పోష్టికాహార లోపం లేకుండా బలవర్థకమైన ఆహారాన్ని బాల్యం నుండే అందివ్వాలన్న లక్ష్యంతో ఏర్పాటైన అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది బాధ్యతా యుతంగా విధులు నిర్వహించకపోతే, గిర్జాలరేలు, గిరిజనేతర వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కు విఘాతం కల్పిస్తున్నట్లు అందుతున్న ఫిర్యాదులు బాధాకరమని అన్నారు. వీటిపై కమిషన్ దేశ శక్తి తో పర్యవేక్షణ జరుపుతుందని, అటువంటి వారిపై క్రమ శిక్షణ చర్యలతో పాటు అవసరమైతే పూర్తిగా ఉద్యోగాల నుండి తొలగించేందుకు ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు చేయడంకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎస్ సూర్యలక్ష్మి, సిడిపిఓ కె శారద, సూపర్ వైజర్ అరుణ శ్రీ , జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రమేష్, జిల్లా సీఆర్పీఎఫ్ కన్వీనర్ డాక్టర్ బి లవకుశ, అరకు మండల కన్వీనర్ కె ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకుల భద్రత కోసమే టూరిస్టు పోలీస్‌స్టేషన్

### అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

అరకులోయ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:




పర్యాటకుల భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం టూరిస్ట్ పోలీసు స్టేషన్ లను ప్రారంభించిందని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకుల భద్రత ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వర్చువల్‌గా టూరిస్టు పోలీసు స్టేషన్‌లను ప్రారంభించింది. దీనిలో బాగంగా అరకులోయలో ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియం వద్ద అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ టూరిస్టు పోలీసుస్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగ విలేకరులతో ఆయన మాట్లాడుతూ టూరిస్టు భద్రతే లక్ష్యమంగా టూరిస్టు పోలీసు స్టేషన్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. సందర్శిత ప్రాంతాలను తిలకించడానికి విచ్చేసే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, అలాగే వారికి ఎటువంటి సమాచారం కావాలన్న అందివ్వడం కోసం, పర్యాటకులకు అన్ని విదాలుగా సహకరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ స్టేషన్ లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలియజేసారు. రాష్ట్రంలో 26 టూరిస్టు పోలీసు స్టేషన్ లు ప్రారంభం అయ్యాయని, వీటిలో అల్లూరి జిల్లా లో మూడు స్టేషన్‌లు ప్రారంభం అయ్యాయని చెప్పారు. అరకులోయ లో గిరిజన మ్యూజియం వద్ద, అనంతగిరి మండలం లో బొర్రా అలాగే రంపచోడవరం దేవి పట్నం వద్ద టూరిస్టు పోలీసు స్టేషన్ లను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ స్టేషన్‌లు యాత్రికులకు అన్ని రకాలుగా ఉపయోగపడతాయని, వారు పర్యాటక ప్రదేశాల్లో నిర్భయంగా గడపగలుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి డి బాబు , అరకులోయ సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగపల్లి..సాలికమల్లవరంలో ఘనంగా గ్రామ దేవతల పండుగ

గొలుగొండ పిబ్రవరి 14,ప్రభాతవార్త



గ్రామాలకు అండగా పిలవడుతున్న గ్రామ దేవతలు తలుపులమ్మ తల్లి..గంగాదేవి పండగలు నర్సింగపల్లి..సాలికమల్లవరంలో ఘనంగా నిర్వహించారు. తమ గ్రామాలు శుభిక్షంగా ఉండేందకు మెదటి పండగగా తమ గ్రామ దేవతులు పండకు ఘనంగా ఏర్పాటు చేసినట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలియజేసారు. గ్రామంలో భారీ స్థాయిలో విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేసి పండగ వాతావర్ణంలో గ్రామ ప్రజలు తమ తోబుట్టువులను, అప్పులను,అభిమానులను పిలుచుకోన్నారు. అలాగే మెక్కులు, కానుకలు సమర్పించేందుకు గ్రామాన్ని అనుకోని ఉన్న అమ్మవారిని దర్పించి తమ కోర్కెలు తీర్చాలని మెక్కుకున్నారు. తమ గ్రామాలను పరిక్షిస్తు తమ బ్రతుకులకు అండగా నిలవలిని ఏడాది పాటు తమకు అంగా ఉంటూ నిత్యం తమను నిడిపించాలని కోరున్నారు. గ్రామం అన్ని విదాల అభివృద్ధిలో ఉండాలని ప్రజలు సుకసాతులతో పిల్లలు అయురాగ్యోలతో ఉండాని కోరుతూ ప్రతీ ఏటా ఏంతో ఘనంగా గ్రామ దేవతులకు పండగా నిర్వహిస్తు వస్తున్నామని తెలిపారు. పండగ సందర్భంగా మహిళలకు ముగ్గులు పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందించారు. చిన్న పాటి తీర్థాలు ఏర్పాటు చేయడంతో మహిళలు,పిల్లలు తమ అబిరుచులకు తగ్గట్టుగా బోమ్మలు,గాజులు,అటవస్తువులు కోనుగోలు చేసు ఉత్సాహంగా తిరిగారు. అలాగే భారీ డప్పులు మెతలతో సంబరం వెంట మెక్కులతో మహిళలు నడ చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఆనందం రెట్టింపు ఉత్సాహంగా సాగింది. అనతరం అమ్మవారి మెక్కలు సమర్పించడంతో పండగ సంబరం ముగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సిపల్లి సత్యనారాయణ,నిద్ర అప్పలనాయుడు,నర్సిపల్లి రమణ, సాలికమల్లవరం సర ్పంచ్ పెదిరెడ్ల నూకరత్నం,అప్పలనాయుడు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులపై సర్పంచ్‌లు ఫైర్

పాయకరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలసమావేశానికి హాజరుకాని రెవెన్యూ అధికారులపై సర్పంచ్‌లు ఫైర్‌అయ్యారు. మంగళవారం ఉదయం శ్రీశక్తిభవనంలో మండలపరిషత్ సర్వసభ్యసమావేశం ఎంపీపీ ఇసరపుపార్వతి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఎంఎస్‌పేట, కేశవరం తదితర గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు జగనన్న ఇళ్ళస్థలాలు ఇంకా కొంతమందికి రాలేదని ప్రశ్నించారు. ముందుగా పెట్టుకున్న వాళ్ళకు ఇళ్ళస్థలాలు ఇచ్చారని కాస్త ఆలస్యంగా పెట్టుకున్నవారికి స్థలాలు రాలేదన్నారు. ఈప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు తాసిల్దార్‌గాని రెవెన్యూకు సంభందించిన ఎవరూ రాకపోవడంతో రెవెన్యూ అధికారుల తీరుపై సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తంచేసారు. అధికారులు అందరూ రాకపోతే సమస్యలు ఎలాపరిష్కారం అవుతాయని నిలదీసారు. అదేవిధంగా హౌసింగ్ బిల్లులు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని పలువురు సర్పంచ్‌లు హౌసింగ్ అధికారులు ప్రశ్నించారు. అదేవిధంగా మండలంలో ప్రతిగ్రామంలోనూ కోతుల సమస్య ఎక్కువగా ఉందని దీనివల్ల రైతులకు పంటనష్టం జరుగుతుందని అధికారులు తక్షణమే స్పందించి కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయాగ్రామాల ఎంపీటీసీలు కోరారు. అవసరమైతే కోతులను పట్టుకునేందుకు అయ్యేసొమ్ము రైతులు సమకూరు స్థారని అన్నారు. సమావేశానికి హాజరైన పలువురు అధికారులు తమతమశాఖలకు సంభందించి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సాంభశివరావు, జెడ్పీటీసీ లంకాసూరిబాబు, వైస్ఎంపీపీలు ధనిశెట్టిమాధురి, మణికంఠస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామచంద్రమ్మవారి పండుగ

పరవాడ,ఫిబ్రవరి14, ప్రభాతవార్త



వాడచీపురుపల్లి ప్రజల ఆరాధ్య దేవత రామచంద్రమ్మవారి పండుగ మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నె అమ్మవారి ఆలయంకు భక్తులు చేరుకుని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన వారిలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి,మాజీ ఎంపిపి ఉత్సవ కమిటి ఛైర్‌మేన్ మాసవరపు అప్పల నాయుడు,తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షులు వియ్యపు చిన్నా,నాయకులు కూండ్రపు మధు, సారిపల్లి జోగినాయుడు తదితరులు ఉన్నారు. మంగళవారం రాత్రి వరకు భక్తులు అమ్మవారి దర్శనం కోసం ఆలయంకు వస్తునే ఉన్నారు. రాత్రికి అమ్మవారికి ఘటాల సమర్పన తరువాత పండుగ కార్యక్రమం పూర్తి కానుంది.


## మహాశివరాత్రి మహోత్సవాలు సందర్భంగా షటిల్ టోర్నమెంట్

పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త

పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర మహాశివరాత్రి మహోత్సవాలు సందర్భంగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షటిల్ టోర్నమెంట్ పాడేరు పట్టణం మోదమాంబ హైస్కూల్ వెనుక నిర్వహించనున్నామని క్రీడాకారులు గమనించాలని ఆయన తెలిపారు.ఈ టోర్నమెంట్ ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీవరకూ నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.ప్రతీ రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 10.30 నిమిషాల వరకూ షటిల్ టోర్నీ నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎంట్రీ ఫీజు 400 రూపాయలు చెల్లించి పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు.ఈ షటిల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి సాధించిన విజేతలకు రూ/-10,116 నగదు బహుమతిని పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుళ్లి ఉషరాణి,గ్రామ పెద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు నగదు స్పాన్సర్ చేసారని అలాగే రెండవ బహుమతి విజేతలకు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడురూ/-8,016 రూపాయలను స్పాన్సర్ చేయనున్నారని ఆలయ ధర్మకక్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు తెలిపారు.ఈ టోర్నమెంట్ ఆర్గనేజింగ్ కమిటీ చైర్మన్ కొట్టగుళ్లి మోహన్‌కృష్ణ, సభ్యులుగా లకే రాంబాబు మజ్జి, వంజరి అప్పలనాయుడు,తమర్బ బాలయ్యపడాల్, జి.ప్రశాంత్ కుమార్,వి.భీమ్‌నా యుడు,కొట్టగుళ్లి సదానందం,కె. తిరు,కె.సురేష్,శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి అధ్యాత్మిక సేవకులు ఉప్పల వెంకటరత్నం, సిద్దినాతి కొండలరావు,శివరాత్రి శ్రీనివాసకుమార్,కొట్టగుళ్లి రమేష్‌రాయుడు, కొట్టగుళ్లి రామారావు, కొట్టగుళ్లి పోతురాజు,పలాసి బాలన్న,దాసరి నాగు తదితరులు వ్యవహరించనున్నారని ఆలయ ధర్మకర్త సింహచలం నాయుడు పేర్కొన్నారు.షటిల్ టోర్నమెంట్‌కు సంబందించిన మరిన్ని వివరాల కోసం 94911 50787,9014387208,9493168537 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

## తల్లీ ఇద్దరు పిల్లలు మిస్సింగ్

### కేసు నమోదు చేసిన పేట పోలీసులు



పాయకరావుపేటరూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

తల్లీ ఇద్దరు పిల్లలు కనపడటంలేదన్న పిర్యాదుపట్ల పాయకరావుపేట పోలీసులు మంగళవారం కేసు నమోదుచేసారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం పాయకరావుపేట మండలం గజపతినగరం గ్రామానికి చెందిన బడేవెంకటలక్ష్మి (35) ఆమె కుమారుడు భవానీప్రసాద్(12) కుమార్తె రమ్య (9) ఈనెల 9వతేదీన స్కూలువద్దకు మేడం రమ్మన్నారంటూ తనభర్తతో చెప్పి వెళ్ళిన వీరంతా ఇప్పటివరకూ తిరిగిరాలేదని గతంలో భార్యాభర్తలమధ్య కుటుంభతగాదాలు ఉన్నాయని ఇప్పటివరకూ వీరి ఆచూకీ కోసం బంధువులు, చుట్టుప్రక్కల గ్రామాలను సంప్రదించి ఎటువంటి ఆచూకీ లేకపోవడంతో ఇచ్చిన పిర్యాదుమేరకు సీఐ అప్పలరాజు ఆదేశాలతో కేసునమోదుచేసి దర్యాప్తుసాగిస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## మావోయిస్టుల ప్రాబల్యం తగ్గింది

### గిరిజన యువతకు ఉపాధి కల్పనపై పోలీసులు కృషి : రంపచోడవరం ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



తూర్పుమన్యంలో మావోయిస్టులు ప్రాబల్యం తగ్గిందని రంపచోడవరం ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా వచ్చారు. ఎఎస్పీకి రాజవొమ్మంగి, జెడ్డం గి ఎస్ఐలు పుష్పగుచ్చాలను ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయుధ గదిని చూసారు. స్పందన సెల్‌ను చూసి, రికార్డుల తనిఖీలను నిర్వహించారు. పాత్రికేయులుతో మాట్లాడుతూ గిరిజన యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జిడి కానిస్టే బుల్స్ కు ఎంపికలో గిరిజన యువకులకు రంపచోడవరంలో వైటిసి సెంటర్ నందు ఉచిత వసతులతో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. స్ఫూర్తి, ప్రేరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. గంజాయి, సారా వంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్ళకుండా పరివర్తన అనే కార్యక్రమం ద్వారా తమ పోలీసులు గ్రామాల్లో అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు నిబందనలు పాటించని వాహనదారులకు అపరాధ రుసుం వేస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపటంపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను వాహన తనిఖీల్లో చేస్తున్నారన్నారు. ఏరియా డామినేషన్, కల్వర్టు చెకింగ్ వంటి విధులను చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థులు మరలా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి, సారా వైపు వెళ్ళే వారిని నివారిస్తూ ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పనకు పోలీసులు కృషి చేస్తున్నామని వివరించారు. ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, ఎస్ఐలు కె.షరీఫ్, తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, అడిషినల్ ఎస్ఐ యం.యస్. యన్.రాజు, ఎఎస్ఐలు వై.యస్.లత, పి.సత్తిబాబు, హెడ్‌కానిస్టేబుల్‌లు కిషోర్, కేశవ్, మధన్, పాండురంగ, కానిస్టేబుల్ గంగాధర్ పాల్గొన్నారు.

## దూసరపాములో అడవిరాజులు పండుగ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ దూసరపాము గ్రామసర్పంచ్ చీడి శివ ఆద్వర్యంలో మంగళవారం అడవిరాజులు పండుగను నిర్వహించారు. సర్పంచ్ పొలంలో చెట్టు క్రింద అడవిరాజులకు పూజలను చేసారు. వెదురుతో బాణాలను తయారు చేసి అత్తెసరు, పచ్చిపులుసును నైవేద్యంగా ఉంచి పూజలను చేయడం జరిగింది. సర్పంచ్ కుటుంబీకులు అడవిరాజులబాబుకు మొక్కులను తీర్చుకున్నారు. తదుపరి అన్నదా నం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, విఆర్వోలు సీతారపు నానాజీ, కనిగిరి రాజబాబు భారీ ఎత్తున ప్రజలు అన్నదానంలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి సిద్ధమవుతున్న వారాహి సహిత మధుకేశ్వరస్వామి ఆలయం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామంలో కాలువ ఒడ్డున ప్రకృతి రమణీయ నడుమ ప్రశాంత వాతావరణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ వారాహి సహిత మధుకేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రికి భక్తులు పూజలను చేసుకోవడానికి వీలుగా ఆలయాన్ని గ్రామస్థులు, యూత్, కమిటీ వారు సిద్ధం చేసారు. గత ఏడాది అక్టోబరు 27 తేదీన రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఈఆలయాన్ని సందర్శించారు. గిరిజన పూజారి, న్యాయవాది పరిశిక ప్రకాష్‌రావు ఎమ్మెల్యేతో పరమేశ్వరునికి పూజలను చేయించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు, వార్డుమెంబరు పొత్తూరి బేబీకుమారి, యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవ విధులపై కార్యదర్శులతో సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఈనెల 18 తేదీ మహాశివరాత్రి సందర్భంగా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏడు పంచాయతీలకు చెందిన కార్యదర్శులు, వలంటీర్లు సంయుక్తంగా మూడు రోజులు పాటు ఆలయం వద్ద అధనపు విధులను నిర్వహించాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర ఆదేశించారు. మంగళవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులుతో సమావేశం జరిగింది. మూడు రోజులు పాటు విధుల నిర్వహించాల్సి వారి షెడ్యూల్ వివరాలను కార్యదర్శులకు అందించారు. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను మండలపరిషత్ నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ప్రధానోపాద్యాయులుతో సమావేశం నిర్వహించి కన్సస్టెంట్ రిధమ్ యాప్‌లో పెండింగ్ ఉన్న 294 మంది విద్యార్థుల వివరాలను పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ కోసు బాపన్నదొర, కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, సిఆర్పీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఎ.కోటేశ్వరరావు, యు.శ్రీనివాస సుబ్రమణ్యం, ఎన్.వంశీకృష్ణారెడ్డి, రొంగర కిషోర్, సుమ్మర్ల రాంబాబు, వి.గోవిందరాజు, యం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాడేరు మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ ధర్నా

పాడేరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:





ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశలవారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాడేరు మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎపిటిఎఫ్ నాయకులు తహాశీల్దార్ వంజంగి త్రినాధనాయుడుకు అందజేసారు. కార్యక్రమంలో పాడేరు మండల శాఖ అధ్యక్షులు కిల్లుపోతు రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు బడ్నాయిని సోంబాబు,రేగం కామరాజు,జిల్లా ఎకడామిక్ సెల్‌కమిటీ శెట్టి శాంతకుమారి,కె.అప్పారావునాయుడు,పి.మనోజ్‌కుమార్,సీనియర్ నేతలు కె.నాగరాజు,మండల ఉపాధ్యక్షులు పి.బాబురావు,ఎస్.తిరుపతిరావు, బొంజుబాబు, భైరవమూర్తి, ఎస్.రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేలాది మంది కార్మికుల కోసం పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి తెరిపించాలి

### - డిఆర్ఓ వెంకటరమణను కోరిన సిఐటియు నాయకులు

పరవాడ,ఫిబ్రవరి14, ప్రభాతవార్త



పరవాడ మండల కేంద్రంలో వెంటనే ఇఎస్ఐ ఆసుపత్రిని వెంటనే తెరిపించాలంటు జిల్లా సిఐటయు నాయకులు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ వెంకటరమణకు వినతి పత్రం అందించారు.మంగళవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు పరవాడ, అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో సుమారు40 వేల మంది కార్మికులు వివిధ పరిశ్ర మల్లో పనిచేస్తున్నారని వీరందరికి ఉపయోగం కోసం గత నాలుగు సంవత్సరాలు క్రితం పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసిన కార్మిక రాజ్యభీమా సంస్థ అధికారులు తరువాత దానిని తెరవక పోవడం వెనుక కారణాలపై తగిన విచారణ చేసి భాద్యులపై ఖటిన చర్యలు తీసుకోవాలని సిఐటియు తరుపున అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లేఖ అందించామన్నారు. పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఉండడం ఎంతో అవసరమన్నారు. కార్మికుల వేతనాల నుండి కోట్లాది రూపాయాలు ప్రతి నెల జమచేయించుకుంటున్న రాష్ట్ర కార్మిక శాఖ అధికారులు పరవాడలో మంజూరైన ఇఎస్ఐ ఆసుపత్రిని తెరవకుండా చేయడం చాలా దారుణమన్నారు.పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యి వసతి సౌకర్యం ఉన్న తెరవని అధికారులపై వెంటనే ఖటిన చర్యలు తీసుకోవాలని తాము రాష్ట్ర ప్రభుత్వంను కోరుతున్నామని అన్నారు.ఇకనైనా రాష్ట్ర కార్మిక శాఖ అధికారులు పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి తెరిచి పూర్తిస్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలన్నారు. డిఆర్ఓను కలిసిన వారిలో సిఐటియు నేతలు గణిశెట్టి సత్యనారాయణ,బి.సింహాచలం,ఎస్ సీతారం తదితరులు ఉన్నారు.

## మానసిక రోగ పిల్లలను మనోరోగ చికిత్స ద్వారా కాపాడాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ప్రారంభ దశలో వున్న మానసిక రోగ చికిత్సకు వైద్యులు వైద్యం అందించడం ద్వారా పిల్లలు, కౌమార వయస్సులో ఉన్న వారిని కాపాడవచ్చుని జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మానసిక వైద్యశాలలో పిల్లలు, కౌమార మానసిక రోగ చికిత్స సూపర్ స్పెషాలిటీ వైద్య కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే జన్మించిన బిడ్డ నుంచి 18 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు మనోరోగ చికిత్సకు సంబంధించి వైద్యం చేయడం జరుగుతుందన్నారు.



వైద్యం కోసం వచ్చే రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించడంతో పాటు వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గించవచ్చున్నారు. అనంతరం అనసూయ వార్డును పరిశీలించారు. అనంతరం పిల్లల, కౌమార మానసిక రోగ చికిత్స వార్డును ప్రారంభించారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా దీక్షలు విరమణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు ఆదేశాల మేరకు ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ పిలుపుతో గాంధీ విగ్రహం ఆర్టీసీ కాంప్లెక్స్ విశాఖపట్నం భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల దీక్షను మంగళవారం విరమించారు. ఈమేరకు దీక్ష లో వున్న ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎన్ పి చక్రవర్తి, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడూరి సంజీవరావు తదితరులకి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి విష్ణుకుమార్‌రాజు బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్ర నిమ్మ, రసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 24గంటల నిరాహార దీక్ష కార్యక్రమం విజయవంతం అయ్యింది అన్నారు. రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా అమలుకానీ 26 పథకాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దాదాపు 10లక్షల మంది ఎస్సీ యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నది. చదువుకున్న యువత యొక్క నైపుణ్యం వృధా అవుతున్నది యువతకు ఉద్యోగాలు లేకవారి తల్లిదండ్రులు ఇంకా కూలీలు గానే బ్రతుకులు వెళ్ళ దీస్తున్నారు. రాష్ట్రంలో ఎస్సీ యువత 10వ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీలు చదివి పక్క రాష్ట్రాల్లో కూలీలుగా హోటల్ బాయ్స్‌గా సెక్యూరిటీ గార్డు లాగా పనిచేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా కూలీలుగా బ్రతుకుతూ ఎలాంటి సంపాదన లేకపోవడం వల్ల ఆహార భద్రత లేదు. ఎలాంటి వసతి లేదు చాలామంది ఉద్యోగాలు లేక వారి తలిదండ్రులు ఇంకా కూలీలు గానే బ్రతుకులు వెళ్ళ దీస్తున్నారు. రాష్ట్రంలో ఎస్సీ యువత 10వ తరగతి ఇంటర్మీడియట్, డిగ్రీలు చదివి పక్క రాష్ట్రాల్లో కూలీలుగాను హోటల్ బాయ్స్‌గా సెక్యూరిటీ గార్డు లాగా పనిచేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా కూలీలుగా బ్రతుకుతూ ఎలాంటి సంపాదన లేకపోవడం వల్ల ఆహార భద్రత లేదు ఎలాంటి వసతి లేదు చాలామంది ఉద్యోగాలు లేక ఎదురుచూసి ఉద్యోగం చేసే వయసు కూడా అయిపోయింది అని వాపోయారు. అలాంటి వారికి ప్రభుత్వం సొంత పూచికత్తుపై రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్ఎఫ్‌డిసి కింద కేంద్ర ప్రభుత్వ ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదరి పట్టిస్తున్నది అన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు కేటాయించిన నిధులను దారి మళ్లించడం గాని వృధాగా ఉంచడం కానీ నేరం కావున రాష్ట్ర వ్యాప్తంగా 10లక్ష మంది ఎస్సీ యువత అభివృద్ధి కోసం భారతీయ జనతాపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు చెప్పటడం తెలిసిందే అన్నారు. ఎస్సి యువతకు ఒక లక్ష నుంచి 50లక్షల వరకు ఎలాంటి స్యూరిటీ లేని రుణాలు ఇప్పించాలని ప్రతి ఎస్సీ లబ్ధిదారునికి మూడు ఎకరాల భూమిని ఇప్పించాలని ఎస్సీ కాలనీలో రోడ్లు డ్రైనేజీలు మెరుగుపరచాలని ఎస్సి లకు రావాల్సిన న్యాయమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టిన 24 గంటల నిరాహార దీక్షను మంగళవారం మిరమించడం జరిగింది. విశాఖలో జిల్లా ఎస్‌సి మోర్చా అధ్యక్షుడు సంజీవ్ రావు, ఎస్‌సి మోర్చా ఇంచార్జి సుబ్రహ్మణ్యం కెఎన్‌పి చక్రవర్తి, ఎస్‌సి మోర్చా స్టేట్ జనరల సెక్రటరీ మల్లీశ్వరి, ఎస్‌సి మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జి విజయబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టా పద్మ, రాకేష్ మధుసూదన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ. కోటితొంభై ఐదు లక్షలు

సింహాచలం, ప్రభాతవార్త

సింహాద్రినాథుని హుండీ ఆదాయం 1,95,38,602లు, భక్తులు స్వామివారిపై ఉన్న భక్తి కొలది ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో బంగారం 0..133.500 మిల్లి గ్రాముల, వెండి 12.060.000 గ్రాములు.. 41 రోజులకు యూఎస్ఏ 900 డాలర్లు, బ్యాంక్ ఆఫ్ మలేషియా 9 రిమ్స్, కెనడా -10 డాలర్లు, సింగపూర్ -11 డాలర్లు, స్వామివారికి సమర్పించారని కార్యనిర్వహణాధికారి వి.త్రినాథరావు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితో పాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయి.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో పుల్వామా అటాక్ సంస్మరణార్థం క్యాండిల్ ర్యాలీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో పుల్వామా అటాక్‌లో అశువులుబాసిన జవాన్ల సంస్మరణార్థం క్యాండిల్ ర్యాలీ మంగళవారం నిర్వహించి అమర వీరులకు ఘననివాళులర్పించారు. కళాశాల ఎన్‌సిసి విభాగం తరపున ఈ కార్యక్రమం నిర్వహించామని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించాలని కోరారు. ఎన్‌సిసి కో-ఆర్డినేటర్ ఏఎన్ఓ డాక్టర్ కె గీతాంజలి, కళాశాల అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా.కె సుధ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హోమియో వైద్య విజ్ఞాన సదస్సు


విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజియన్స్ ఫిబ్రవరి 11, 12వ తేదీల్లో హరియాణా రాష్ట్రంలోని పంచకుల (చండీగఢ్) నందు జాతీయ వైద్య విజ్ఞాన సదస్సును ఇంద్రధనుస్సు ఆడిటోరియం నందు ఘనంగా జరిపారు. దేశం నలుమూలల నుంచి, విదేశాలలో ఐఐహెచ్‌పి సంస్థకు హోమియో వైద్యులు నిష్ణాతులు హోమియో రిసెర్చ్ చేసిన వారితో అత్యున్నత హోమియో శాస్త్ర విధానములు బోధించారు. తదుపరి జరిగిన ఐఐహెచ్‌పి జాతీయ ఎన్నికలో నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్ దక్షిణ భారత్‌కు జాతీయ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన 2023-25 సంవత్సరాలకు గాను కార్యనిర్వహణక వ్యవహారాలు జరుపుతారు. గతంలో డాక్టర్ జి రాజేంద్రప్రసాద్ సంస్థకు చెందిన విశాఖ జిల్లా, ఆంధ్రరాష్ట్ర శాఖలో అన్ని పదవులు నిర్వహించి పలు కార్యక్రమాలు చేపట్టి సంస్థని దేశంలో ఆంధ్ర శాఖని మోడల్ స్టేట్ గా గుర్తింపునకు కారకులయ్యారు.

## ఏవీఎన్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



నగరంలోని మిసెస్ ఏవిఎన్ పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలో ఈనెల 16వ తేదీ గురువారం మారుతీ సుజుకీ, ఎరీనా వారి జయభేరీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ అదీప్ భానోజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా ఇంటర్, డిగ్రీ, ఐటిఐ డిప్లమో, బి.టెక్ మెకానికల్ రిలీవైన పురుష అభ్యర్థులు వివిధ పోస్టులకు అర్హులని అలాగే ఇంటర్వ్యూకి హాజరైన వారు రెజ్యూమ్, ఫోటో, ఆధార్‌కార్డుతో పాటు సర్టిఫికేట్స్ ఒరిజనల్, జెరాక్స్ కాపీలు తీసుకురావాలని జయభేరి సంస్థ హెచ్‌ఆర్ , ప్రతినిధులు కె నాగేంద్రరెడ్డి వై.ప్రియదర్శిని, బి మహేష్, బి.బాబ్జి తదితరులు పాల్గొన్నారు. 83747 11188, 779925466,7799224496 నంబర్లను సంప్రదించాలని ప్లేస్మెంట్ అధికారులు ఎం.నాగరాజు (పాలిటెక్నిక్), సంతోష్‌కుమార్ (డిగ్రీ) తెలిపారు.

## దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్‌కు విశేష ఆదరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

దొండపర్తి పరదేశమ్మ గుడి దగ్గర లో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కి విశేష ఆదరణ లభించింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని దొండపర్తి లో పరదేశమ్మ గుడి దగ్గర వున్న ప్రజలు తమ సమస్యల తక్షణ పరిష్కారం కోసం అనేకమంది ప్రజలు విచ్చేసారు. ముఖ్యంగా నిరుద్యోగ యువకులు జీవీఎంసీ శానిటేషన్ వింగ్‌లో స్వీపర్ పోస్టింగ్స్ ప్రైవేట్ సంస్థల్లో జాబ్స్ కల్పించాలని వినతులు స్వీకరణ, కొన్ని కారణాల వలన పెన్షన్స్ పోయినవారికి మరల రోల్ బ్యాక్ చేయించడం కోసం సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 27వ వార్డు ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వరరెడ్డి, 42వ వార్డు కార్పొరేటర్ భర్త ఆళ్ళ శ్రీనివాస్, స్టేట్ డైరెక్టర్ పద్మనాభ అమ్మాజీ బొర్లా శ్రీనివాస్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, వాసుపల్లి కామరాజు, ప్రసాద్ చింతకాయల వాసు కార్యకర్తలు, అనేకమంది ప్రజలు హాజరయ్యారు. ప్రభుత్వ అధికారులు విఆర్ఓ హౌసింగ్ డబ్ల్యుఐ జీవీఎంసీ వాటర్ సప్లై టౌన్ ప్లానింగ్ ఎలక్ట్రికల్, యుజీడీ సివిల్ శానిటేషన్ సిబ్బంది తదితరులు హాజరై ఎమ్మెల్యే సమక్షంలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా


విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మార్చి 13న జరుగనున్న ఎమ్మెల్యే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్వోలతో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 16 నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ ప్రారంభం కానున్నందున, దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా నుంచి కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఈ ఆర్వోలు, ఏఈఆర్లోఉ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున ఆదేశించారు. మార్చి 13న ఎంఎల్‌సి ఎన్నికల జరగనున్న నేపధ్యంలో ఎన్నికల విధులకు వివిధ రకాల పనులను, విభాగాలను పర్యవేక్షించేందుకు నోడల్ అధికారులను నియమించినట్టు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మదిరంలో నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఒ, ఎపిఒలకు శిక్షణ తరగతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న బ్యాలెట్ బ్యాక్స్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి ఎస్డీసీ, సింహాచలం కె.వి.రామలక్ష్మి చూడాలన్నారు. హెల్ప్‌లైన్, కంప్లైంట్స్, ఎస్సెమ్మెస్ మోనిటరింగ్ పాషా, ఎన్ఐసి చూడాలని ఆదేశించారు. ఎన్నికల మెటీరియల్‌కు సంబంధించి అందరి నోడల్ అధికారులతో జె.మాధవి, ఎడి డిజెబుల్ కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్‌కు రిపోర్టులు, మీడియా సెల్‌కు సమాచారం పంపేందుకు ఎస్డీసీ వెంకటేశ్వర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సామగ్రిని ముందుగానే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ, ఆర్టీసి అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ పేపర్ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ నిర్వహిస్తారని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులుగా ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఎస్డీసీ వెంకటేశ్వర్లు, తహశీలాదర్ ఆనందకుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. మీడియా కమ్యూనికేషన్ వి.మణిరామ్, జెడి, సమాచారా శాఖ నిర్వహిస్తారని వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల పనులపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. నామినేషన్లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఈఆర్వోలు, ఎఈఆర్వోలు, ఎస్డీసీలు, సీఈఓ జెడ్పి, ఎడి డిజెబుల్ వెల్ఫేర్, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మహానీయులను ఆదర్శంగా తీసుకోవాలి

### దిశ ఎసిపి సిహెచ్.వివేకానంద

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో దళిత సంఘాల పెద్దలు, యువకులు, మహిళలు ఏడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న భాగంలో మంగళవారం ఉదయం పది గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువసేన ప్రెసిడెంట్ కస్తూరి వెంకటరావు, సెక్రటరీ మాదుగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో రెల్లివీధి అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి దిశ ఎసిపి సిహెచ్.వివేకానంద మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ, చాచానెహ్రూ, అబ్దుల్‌కలామ్ వంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా దిశా పోలీస్‌స్టేషన్ ఎసిపి సిహెచ్ వివేకానంద, సబ్ రిజిస్ట్రార్ విశాఖపట్నం నిరంజన్‌కుమార్, ముఖ్యఅతిథిగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎంఎంఎం కృష్ణ,తిరుపతి బోర్డుమెంబర్ వి.జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు ఐదు రెల్లివీధుల గౌతంబాబా సింగంపల్లి కళ్యాణ్‌ముని దళిత నాయకులు బంగారి రవిశంకర్, సీమేన్ బొగ్గురాజు, మరిడిమాంబ ఉత్సవ కమిటి కోడిపందాల వీధి బంగారి సింహాచలం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన వారికి బహుతులను ఎసిపి సిహెచ్‌వివేకానంద చేతుల మీదుగా అందజేశారు.

## ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో పది రూపాయలకే నాణ్యమైన భోజనం

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ,వాల్తేర్ రాయల్ రౌండ్ టేబుల్ వారి సహకారంతో ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో 10 రూపాయలకే రుచి,సుచి గల భోజనాన్ని అందిస్తున్నారు. దూర ప్రాంతలనుండి వచ్చిన పేషెంట్ల సహాయకులకు పది రూపాయలకే భోజనం అందించాలన్న సంకల్పంతో ఈ సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ భోజనాలు పంపిణి కార్యక్రమానికి గోషాహాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రసాద్ ఉషా,ఆర్ఎంఒ జీవన్, వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్.జహీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర :గా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ నాణ్యత, రుచికరమైన 1- పాయాలకు దూరప్రాంతాల నుండి విచ్చే పేషెంట్ల సహాయకులకు అందించాలని దద్దేశ్యంతో తయారుచేసి పంచడం జరుగుతుందన్నారు. మాకు భోజనం తయారుచేయడానికి 350 రూపాయలు ఖర్చువుతంది.దీనికి వాల్తేరు రాయల్‌రౌండ్ టేబుల్-356 వారు సహాయ సహకారాలు అందిస్తున్నారు.కేవలం పేదవాడి ఆకలి తీర్చడం కోసమే ఈ భోజనాన్ని అతి తక్కువ ధరకే అందిస్తున్నట్టుతెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సూపరింటెండెంట్ మేడం , ఆర్ఎంఒకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్తేరురౌండ్ టేబుల్‌చైర్మన్ సౌరవ్ రిషిక, విక్రాంత్, మక్సూద్ అహ్మద్, రియాజ్‌ఖాన్,రాజీవ్ అగర్వాల్, వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు,సంస్థ సీనియర్ సభ్యులు గజపతిరావు,పైడిరాజు,మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## పాడేరు మండలంలో అమలులో ఎన్నికల ప్రవర్తనా నియమావళి

### పాడేరు ఎంపిడిఓ కె.సాయి నవీన్

పాడేరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త



భారత ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటీవ్ కౌన్సిల్ శ్రీకాకుళ ం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గసభ్యుని ఎన్నిక నిర్వాహణ సందర్భంగా ఈనెల 9వ తేదీ నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని పాడేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలు పరిచే నిమిత్తం అల్లూరి జిల్లా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా,మండల స్థాయి టీంలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపిడిఓ సాయి నవీన్ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఉత్తర్వులు మేరకు పాడేరు మండల పరిధిలో కోడ్ అమలు నిమిత్తం మండల టీం సభ్యునిగా కె.సాయి నవీన్ తనను నియమించడం జరిగిందని ఎంపిడిఓ పేర్కొన్నారు. కావునా మండలంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించటంలో ప్రజలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎటువంటి కోడ్ ఉల్లంఘనకు తావివ్వకుండా సహకరించాలని ఎంపిడిఓ, కోడ్ అమలు సభ్యులు కె.సాయినవీన్ కోరారు.

## ఘనంగా సామూహిక సుందరకాండ పారాయణ

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



జాతీయరహదారి సూర్యనగర్‌లో గల శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామి ఆలయంలో భక్తులచే సామూహికంగా సుందరకాండ పారాయణం జరిగింది. ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు విశేష అర్చనలునిర్వహించారు. కార్యక్రమంఒ ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాతి ృకవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ కమిటి సభ్యులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థ ప్రసాదాలు అందచేసారు.

## టిసిఎస్ బృందం గీతం సందర్శన

రుషికొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ప్రముఖ ఐటి సంస్థ టాటా కన్సీల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) మానవ వనరుల నియామకపు నిపుణుల బృందం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయాలన్ని మంగళ వారం సందర్శించింది. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ సహాయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ డైరెక్టర్ వంశీకృష్ణ కిరణ్ తదితరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ గీతం టిసిఎస్‌ల మధ్య సంబంధాలను మెరుగైన రీతిలో కొనసాగిస్తామని తెలిపారు. టిసిఎస్ టాలెంట్ డవలప్‌మెంట్ అధిపతి జెవిఆర్ఎస్ ప్రసాద్ ఆంధ్రా తెలంగాణ ప్రాంతీయ నియామక అధిపతి ఫర్షిన్ అహ్మద్, హెచ్‌ఆర్ మేనేజర్ కె రమాకాంత్, ఫాతిమా తదితరులు గీతం తృతీయ సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించిన ప్రసంగించారు టిసిఎస్ సంస్థ ఎంపిక విధానం సంస్థ లక్ష్యాలు, యువతకు సంస్థలో కల్పిస్తున్న సదుపాయాలు, అంతర్గాత శిక్షణ కార్యక్రమాలు గురించి వారు వివరించారు. విద్యార్థులు తాము చదివే కోర్సుపై లోతైన అవగాహన కలిగి ఉండాలని స్వయంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

## ఉద్యోగులను ప్రోత్సహించేందుకు 'ఇన్స్పైర్ అనకాపల్లి'

అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను ప్రోత్సహించేందుకు 'ఇన్స్పైర్ అనకాపల్లి' అనే వెబ్‌సైట్‌ను జిల్లా యంత్రాంగం ఏరా ్పటు చేసినట్లు జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి తెలిపారు. జిల్లాలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు ఉద్యోగులందరినీ మరింత మెరుగ్గా పనిచేసేలా ప్రోత్సహాన్ని ఇచ్చేందుకు ఒక ఉద్యోగ విజయగాథను ఈవెబ్‌సైట్‌లో పొందుపరుస్తారని చెప్పారు. స్ఫూర్తిదాయకమైన కథనాలు ఇన్స్పైర్‌అనకాపల్లి.కామ్‌లో పొందుపరచబడతాయన్నారు. ఈ వెబ్‌సైట్‌ను అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులను గురించి అందరూ తెల్సుకోవడం వారికి గుర్తింపు తెచ్చిన ప్రభుత్వసేవలు గూర్చి విస్తృతంగా తెలియచేయడం జరుగుతుందన్నారు.

## సినీ దర్శకుడు కె.విశ్వనాథ్, గాయని వాణిజయరాంలకు స్వర నివాళి

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



శారదా స్వర సంగమం ఆధ్వర్యంలో ప్రముఖ దర్శకులు, గాయనిమణఙ పద్మశ్రీ కె.విశ్వనాథ్, పద్మభూషణ్ వాణిజయరాంలకు స్వర నివాళి అర్పించారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్య క్రమాన్ని సోషల్‌మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పిజె.సుధాకర్, ఆచార్యులు రాజేంద్రప్రసాద్, లోకేష్, చెన్నా తిరమలరావు తదితరులు ఈ కార య్రక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సాహంగా పాటలు పాడిన గాయనీ గాయకులను అతిథులు అభినందించారు. లెఫ్టినెంట్ లోకేష్, లక్ష్మీస్వరూప, లక్ష్మిసాత్విక, శ్రీగిరి, శైలజ కుమారి, వెంకటేష్‌నాయుడు, నాగలక్ష్మి, కెవల్‌రావు, శ్రీదేవి,కవిత, సుజని, శ్వేత, దుర్గాప్రసన్న, లక్ష్మణ్ తదితరులు వివిధ గీతాలతో ప్రేక్షకులను మెప్పించారు. నాంచారయ్య, ఎ.ఎం.ప్రసాద్, మంజుల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులను మోసం చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే

### -ఉద్యోగస్తులను వేదించేందుకే ఫేస్ అటెండెన్స్ యాప్ -విఆర్ఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి : మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ


అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగస్తులను వేధించడమే పనిగా పెట్టుకున్నారని మాజీ శాసనసభ్యులునియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్‌లు ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం విఆర్ఎల వేతనాన్ని 6 వేల నుంచి పదివేల ఐదువందలు చేసిందని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన డిఎలను కూడా జగన్‌రెడ్డి వెనక్కి తీసకోవడం దారుణం అని అన్నారు. వెంటనే విఆర్ఎల జీతాన్ని పెంచాలని డిమాండ్‌చేసారు. ఈ రోజు అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కార్యాలయం వద్ద విఆర్ఎల సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవిందసత్యనారాయణ టిడిపి పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్, పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లు న్యాయబద్ధమైనవి అనీ, టిడిపి అధికారంలోకి రాగానే విఆర్ఎల డిమాండ్లను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అర్హులైన వారందరికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళసురేంద్ర, మండలపార్టీ అధ్యక్షుడు కాయల మురళీ, రాష్ట్ర ఎసీ ్సెల్ ప్రధానకార్యదర్శి సబ్బవరపు గణేష్ మాజీ సర్పంచ్ ద్వారపురెడ్డి సత్తిబాబు, వేగి కృష్ణా, కరణం పవన్‌కుమార్, భూషణ్, ఆళ్ళజగన్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా గొర్లె శ్రీనివాసనాయుడు

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారత ఆహార సంస్థ కన్సల్టేటివ్ కమిటి సభ్యునిగా గొర్లె శ్రీనివాసనాయుడు నామినేట్ అయ్యారు. ఆ నియామకం ఇప్పటినుండి రెండు సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది. ఈ సందర్భంగా గొర్లె శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన నాకు మరల రెండవ థఫా ఈ పదవి ఇప్పించిన గౌరవ పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ) జివిఎల్ నరసింహారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, రపజా పంపిణీ మంత్రివర్యులు పియూష్‌గోయల్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ సహాయ మంత్రివరు ్యలు అశ్విని కుమార్‌చౌబె నన్ను ఆంధ్ర రాష్ట్రానికి ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్‌కమిటి సభ్యుడిగానామినేట్ చేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ రాబోయే రోజులలో రైతన్నలకు గిట్టుబాటుధరలు వచ్చేటట్టు చేస్తూ, అలాగేరైతన్నలు పంపించే పాడికి రవాణా ఖర్చులు, గన్నిబ్యాగులు అందేటట్టు అధికారులతో సమన్వయం చేస్తూరైతుల అభివృద్ధికి కృషిచేస్తానని గొర్లెశ్రీనివాసనాయుడు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ఆరిలోవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



జూ పార్కు వద్ద గల జాతీయ రహాదారిలో ఈ నెల 5వ తేదిన ఓ వృద్ధుడికి ద్విచక్రవాహానం ఢీకొనడంతో కె.జి.హెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూమృతిచెందాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు

ఒడిశాకు చెందిన గురుమూర్తి సాహు రోడ్డు ప్రమాదానికి గురై బలమైన గాయాలు కావడంతో కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. అయితే ఇతను పూర్తి వివరాలు తెలియల్సి ఉందని, మృతుడు కుటుంబసభ్యులు గాని, బంధువులుగాని ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తుపెట్టినట్లేయితే ఆరిలోవ పోలీసు స్టేషన్‌కు సంప్రదించాలని శాంతిభద్రతల ఎస్.ఐ. అనిల్‌కుమార్ తెలిపారు. ఫోన్ నెంబర్లు 8106322658, 7075477887

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ప్రచారం



మాధవధార, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

జోన్–5 గణన్‌పూర్‌లో మంగళవారం పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు జోన్–5 ఏడిసి ఆర్‌జివి కృష్ణ అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గణన్‌పూర్ జూబ్లీ ఇంగ్లీష్ మీడియంను సందర్శించి ప్లాస్టిక్‌పై అవగాహన విభజన ప్రచార కార్యక్రమంపై విద్యార్థులకు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, జనధన్, పద్మావతి, పాఠశాల ప్రిన్సిపాల్, ఆర్పీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

ఎటపాక ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక, చోడవరం, గ్రామాలలో హెల్త్ మేళా ప్రోగ్రామ్ సర్వకల్ కాన్సర్ అవగాహన పరిశోధన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నెల్లిపాక వైద్యాధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ క్యాన్సర్‌కు సంబంధించి సైక్లింగ్ చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గడంతో పాటు అరోగ్య కరమైన శారీరక బరువు రక్తపోటు తగ్గుతుందని అన్నారు. ఉత్సాహంగా ఉత్తేజంగా ఉండడంతో పాటు మంచి నిద్ర కలుగుతుందని తెలిపారు. అలాగే సైక్లింగ్ క్యాన్సర్ నియంత్రించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం మాజీ ఎంపీటీసీ రమేష్ ఎంపీటీసీ పెనుబల్లి కృష్ణ కుమారి సర్పంచ్ పొడియం మణి సూపర్‌వైజర్ సీతమ్మ గంగరాజు, రాము, భాస్కర్, ఎం.ఎల్.హెచ్ పి.సందేశ్, ఏ.ఎన్.ఎం.రమణ, హెచ్.ఏ.సీతయ్య ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలి అండగా జనసైనికులు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

బాధితులకు జనసైనికులు ఎల్లవేళలా అండగా ఉంటారని జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. మంగళవారం ఉదయం తిమ్మాపురం శివారు కోనవానిపాలెం అగ్నిప్రమాద బాధితురాలిని ఆయన పరామర్శించారు. అగ్నిప్రమాదంలో కాలి బూడిదయిన పూరింటి బాధితురాలికి మండల జనసైనికులు అండగా నిలవడం అభినందనీయమన్నారు. కోనవానిపాలెం గ్రామానికి చెందిన కొర్ని గురువులమ్మ పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నికి ఆహుతయ్యింది. దీనితో ఆమె దాచుకున్న నగదు బట్టలు పూర్తిగా కాలిపోవడంతో నిరాశ్రయురాలయ్యింది. విషయం తెలుసుకున్న తిమ్మాపురం గ్రామ జనసైనికులు సేనాపతి బాబూరావు మాష్టారు ఇరవై ఐదు కేజీల రైస్ కిరాణా సామగ్రి అందించగా, శివదత్ ఐదువేల రూపాయల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, అప్పికొండ లోవరాజు, ప్రసాదుల గణేష్, పప్పల శివ,మత్తి కార్తీక్ బల్లంకి రాజు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

చోడవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త




పదవ తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఎటువంటి ఒత్తిడి లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలపై దృష్టి సారించి పరీక్షలు రాసుకోవాలని భీమిలి డైట్ కళాశాల సైకాలజీ లెక్చరర్ జై మాధవి విద్యార్థులకు సూచించారు. మంగళవారం చోడవరం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థులు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పరీక్షల్లో ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి పరీక్షలకు ఏ విధంగా తయారు కావాలి పాఠ్యాంశాలు ఎలా చదవాలి వంటి అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.రవికళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల రాసే విధానంలో ఒత్తిడి తగ్గించుకునే విధానాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సందేహాలు నివృత్తి చేస్తూ అసలు పరీక్షలు భయాందోళన చెందవద్దని సూచించారు.

## చోడవరం అభివృద్ధిపై సీఎంతో ప్రత్యేక భేటీ



చోడవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో మంగళవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. అయన విలేకరులతో మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించడంతోపాటు ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనులు, వాటికి కావలసిన నిధుల గురించి చర్చించగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. చోడవరంతో పాటు అనకాపల్లి జిల్లాలో పార్టీ పరిస్థితి గురించి కూడా చర్చించడం జరిగిందని ధర్మశ్రీ చెప్పారు.

## పుల్వామా ఘటనలో అమరులైన జవాన్లకు ఘన నివాళి

### దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు ప్రతిఒక్కరు స్మరించుకోవాలి -ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్

పాడేరు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త



మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో పాడేరు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లంగి మహేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుల్వామా ఘటనలో అమరులైన జవాన్లకు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్, ఏబీవీపీ పూర్వ కార్యకర్త మినుముల గోపాలపాత్రుడు మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజల శ్రేయస్సుకు నిరంతరం దేశ సరిహద్దులో బంధుత్వాలను విడిచి దేశ రక్షణకు తమ సర్వస్వాన్ని విడిచి విధి నిర్వహణలో ఉంటూ పుల్వామా ఘటనలో అమరులైన జవాన్ల ప్రాణత్యాగాలు మరవరానివన్నారు. ఈ ఘటనలో జరిగి నాలుగు సంవత్సరాలు కావడంతో బ్లాక్ డేగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వీర సైనికుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, హుకుంపేట మండల కన్వీనర్ సీసా సత్తిబాబు, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మోహన్, జి.నాగరాజు, జి.బాబ్జి, మహేష్, విద్యార్థి సంఘ నాయకులు వెంగళి నానిబాబు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు సాక్ష్యాలు

### ముంచంగిపుట్టు మండలం మాకవరంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి మహోత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



గ్రామ దేవత పండుగలు ఆనాటి సంస్కృతి సాంప్రదాయాలకు సాక్ష్యాలని, అనేక జాతులు కుటుంబాల కలయికకు వేదికలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. గిరిజన ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించే ప్రారంభ పండగల్లో ముంచంగిపుట్టు మండలం మాకవరంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి మహోత్సవానికి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర హాజరై అమ్మవారి దీవెనలను అందుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గిరిజనులతో కలిసి థింసా నృత్యం ఆడి అక్కడ సందడి చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ మానవ సంబంధాలు బలోపేతం కావడం కోసం మరింత పటిష్టం కావడం కోసం ఈ పండుగలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగి సమాచార వ్యవస్థ అభివృద్ధి చెందడంతో ఇక్కడ విషయాలు అక్కడ ఇక్కడ విషయాలు అక్కడ తెలియజేసేందుకు అవకాశం లభించింది కానీ గతంలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉండేవని ఆ సమయంలో పండుగలే సమాచార మార్పిడికి వేదికని చెప్పారు. వివిధ ప్రాంతాల సంస్కృతి– సాంప్రదాయాలు అన్నింటిని కూడా ప్రదర్శించేందుకు చారిత్రక సాక్ష్యాలుగా నిలిచేందుకు పండుగలను ప్రధాన వేదికలుగా ఉపయోగించుకునేవారని అన్నారు. మాకవరంలో వెలసిన గంగమ్మ జాతర గిరిజన ప్రాంతాలోనే ప్రముఖమైనదని ఈ అమ్మవారి పండుగలతోనే ఈ ప్రాంతంలో పండగలు ప్రారంభం కానున్నాయని ఆమె చెప్పారు. తమను ఈ పండుగకు ఆహ్వానించిన మాకవరం సర్పంచ్ గంగాధరం, ఎంపీటీసీ నీలకంఠం, ఉత్సవకమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్, సుజనకోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముంచంపుట్టి మండల అధ్యక్షులు మల్లికార్జున్ రావు, సర్పంచ్ భాగ్యవతి, వైఎస్‌ఆర్‌సిపి సిరిగం భాగ్యవతి, జోలాపుట్ సర్పంచ్ నీలకంఠం, మాకవరం సర్పంచ్ గంగాధరం, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడుపుట్టు కన్వీనర్ శివ, వైఎస్‌ఆర్‌సిపి సీనియర్ నాయకులు జగబంధు, తిరుపతి, పనసపుట్టు సర్పంచ్ జనం నోయిన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## కర్లపోడార్‌లో పైపు లైన్ ట్యాంక్ ప్రారంభం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయితీ, కర్లపొడార్ గ్రామంలో విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి ద్వారా నిర్మాణం చేసిన మంచి నీరు ట్యాంక్‌ను విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి సీనియర్ మేనేజర్ రవికుమార్ మేనేజర్ అబ్రహం పైపు లైన్ ట్యాంక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్ర త్రినాధ్ అధ్యక్షతన జరిగిన సభలో రవికుమార్ అబ్రహం మాట్లాడుతూ అజ్జిమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి సహకారంతో గిరిజన ప్రాంతాల్లో మంచి నీరు విద్య వైద్యం కోసం కృషి చేస్తున్నామని మంచి నీరు లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్థుల శ్రమదానం సహకారంతో గ్రావిటీ ద్వారా మంచినీరు అందించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సర్పంచ్ ఎంపీటీసీ త్రినాధ్, సదురం మాట్లాడుతూ సంస్థ ద్వారా మంచి నీరు లేని గ్రామాలను గుర్తించి మంచి నీరు కల్పించడం చాలా ఆనందంగా ఉందని మరిని గ్రామాలకు నీరు అందిచాలని అందుకు గ్రామస్తుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇందులో సూపర్‌వైజర్ సుభద్ర, త్రినాథ్, గ్రామస్తులు దనుర్జయ్, నీలకంఠం, రామదాసు, తిలకమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనాసుర రక్తచరిత్ర బహిరంగం పుస్తకం ఆవిష్కరణ

యలమంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనాసుర రక్తచరిత్ర బహిరంగం పుస్తకంతో తన క్రూరత్వం బయటపడుతుందన్న అక్కసుతో జగన్‌రెడ్డి తన పత్రికలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు అన్నారు. యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగనాసుర రక్తచరిత్ర బహిరంగం పుస్తకం విడుదల చేశారు. జగన్ రెడ్డి వల్ల న్యాయం జరగదని, కేసును తెలంగాణ లేదా కర్ణాటక రాష్ట్రాలకు బదలాయించాలని సుప్రీంకోర్టులో వివేకానంద రెడ్డి కుమార్తె మొరపెట్టుకోవడం హత్య వెనక సూత్రధారులు ఎవరో తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. వివేక హత్య కేసు తమ నాయకుడు చంద్రబాబు నాయుడుపై ఓ ఛానల్, దినపత్రికలో అబద్ధపు ప్రచారాలతో నారాసర రక్త చరిత్ర పేరుతో ప్రచారం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సిబిఐ విచారణతో వివేకానంద రెడ్డి హత్య కేసు తాడేపల్లి గుట్టు తేటతెల్లమవుతుంది అని అన్నారు. నేర చరిత్ర కలిగిన జగన్ రెడ్డి అనేక కేసులు ఉండడంతో పాటు జైలు కూడా వెళ్లి వచ్చారన్నారు. ఇటువంటివారు చంద్రబాబు నాయుడు లాంటి వారిపై తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు. తన బాబాయ్ వివేక హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సిబిఐకి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహ సభ్యులు రాజాన నాగేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణబాబు, నియోజకవర్గ వాణిగ్య విభాగం అధ్యక్షులు ఆడారి ఆదిమూర్తి, నియోజకవర్గ తెలుగు రైత్ అధ్యక్షులు కొటారి సాంబ, క్లస్టర్ ఇన్‌చార్జిలు కొర్రపాటి వీర్ రాజశేఖర్, బొద్దపు రమణ, గొర్లె బాబురావు, ఐటీడీపీ రాజాను వెంకీ నాయుడు, ఆదిబాబు, సాగర్ హుస్సేన్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పివిటిజి సర్వే పనులపై మండల అధికారులతో సమీక్ష :ఎంపీడీవో



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శులు పివిటీజీ సర్వే ట్రైనింగ్ పనులు వేగవంతం చేయాలని మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. పంచాయితీ పరిధిలలో ప్రతి గ్రామాన్ని సర్వే నిర్వహించి పివిటిజిల స్త్రీ పురుషుల జనాభా లెక్కలు, సబ్ కేస్ట్‌ల వివరాలు రేషన్ కార్డ్, అంగన్వాడీ కేంద్రాలలో నమోదు, అటవీ హక్కు పత్రాలు, ఆధార్ బ్యాంక్ అకౌంట్ ఉపాధి హామీ పథకానికి అర్హులుగా ఉన్నారా లేదా అనే వివరాలు, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ద్వారా పూర్తి సమాచారం సేకరించాలని అన్నారు. తహశీల్దార్ రాజ్ కుమార్ పిఓపిఆర్డి పాపారావు, అన్ని పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ

భీమునిపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



తగరపువలస పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.సుస్మిత ఆధ్వర్యంలో క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్.లు, ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది, అంబేద్కర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గొట్టిపల్లిలో హెల్త్ మేళ ర్యాలీ



ఆనందపురం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

గొట్టిపల్లి గ్రామంలో హెల్త్ మేళా కార్యక్రమం డా.సహనాజ్ సాదియా ఆధ్వర్యంలో సైకిల్‌లతో (సైకిల్ ఫర్ హెల్త్) ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు, గుట్కా, కైని కాదు ముఖ్యం మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.. ధూమపానం మీ ఆరోగ్యాన్ని కాదు మీ జీవితాన్ని కూడా కాల్చేస్తుంది.. ప్రాథమిక దశలో క్యాన్సర్ గుర్తించండి.. మీ ఆరోగ్య రక్షించుకోండి.. పొగాకు వాడవద్దు క్యాన్సర్ బారిన పడవద్దు... అనే నినాదాలతో గొట్టిపల్లి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగా క్లాసులు నిర్వహించారు. సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు, కె.స్వరాజ్యం, సిహెచ్‌ఓ ప్రీతి పండ, పి.స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్తలు జి.సింహాచలం, నగేష్ ఆశా కార్యకర్తలు రాపర్తి సావిత్రి, కురుమ గంగాభవాని, పి.బంగారమ్మ, జ్ఞానేశ్వర్‌రావు, పైలట్ తాతబాబు పాల్గొన్నారు.

## మెరుగైన విద్య కొరకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమం

ఆనందపురం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



విద్యార్థుల అభ్యసన స్థాయి పెంపుదలకు అభ్యసనాభివృద్ధి కార్యక్రమం దోహదపడుతుందని రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఎమ్మెస్సార్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం బోని, శిర్లపాలెం, గొట్టిపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పర్యవేక్షణ బృందం సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నవంబర్ 28న ప్రారంభించడం జరిగిందని 6,7,8 తరగతుల విద్యార్థులలో అభ్యసనా అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన అంశం బోధనా పీరియడ్‌ను ప్రాక్టీస్ పీరియడ్‌గా విభజించడం జరిగిందని, విద్యార్థుల అవగాహనతో చదవడం ముఖ్య ఉద్దేశమని దీనిపై ప్రారంభ పరీక్ష నెల వారి పరీక్ష నిర్వహించమన్నారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుల బోధించిన బోధనను పరిశీలించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులతో టీచింగ్ పిరియడ్ ప్రాక్టీస్ పీరియడ్ మోడల్ క్లాసులు చెప్పించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్.ఆర్.శర్మ యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్, విజయనగరం డైట్ ప్రిన్సిపల్ ఎం.తిరుమలనాయుడు స్టేట్ రిసోర్స్ గ్రూప్ నెంబర్ రాంబాబు, బి.అప్పలరాజు, ఎం.శారద, ఆర్.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## వేములవలసలో గంటాకు ఘన స్వాగతం



ఆనందపురం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని వేములవలస గ్రామంలో ఒక వివాహ వేడుక నిమిత్తం విచ్చేసిన మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. టిడిపి యువ నాయకుడు స్థానిక ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ నేతృత్వంలో అభిమానులు, పార్టీ శ్రేణులు గంటాకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు. అనంతరం ఆయన వివాహ వేడుక వద్దకు చేరుకున్నారు. వధూవరులను ఆశీర్వదించి సందడి చేశారు. తరువాత అభిమానులు, పార్టీ శ్రేణులతో కాసేపు ముచ్చటించారు. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌తో పాటు ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిక్కాల విజయ్‌బాబు, చందక మాజీ సర్పంచ్ పాండ్రంకి అప్పలరాజు, లంక నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలం వైఎస్ఆర్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఒమ్మి పైడినాయుడు నియామకం

పద్మనాభం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం వైఎస్సార్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఒమ్మి పైడినాయుడు కో–కన్వీనర్‌గా మజ్జి నాగేశ్వరరావు కోరాడ శివ బక్క మోహన్ నియమితులయ్యారు. కన్వీనర్ ఒమ్మి పైడినాయుడు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన మైనారిటీ ఎస్సీ ఎస్టీ ఓసి బిసి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రచారం చేస్తుందని కానీ దీన్ని ప్రతిపక్ష పార్టీలు దురుద్దేశంతో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని వైఎస్సార్సిపి పార్టీకి సోషల్ మీడియాలో బలమైన పట్టు ఉందని మన సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనను ప్రజలకు ప్రతి విషయాన్ని సవివరంగా తెలియజేయవలసిన బాధ్యతను కన్వీనర్లు, కో–కన్వీనర్‌ల మీద ఉందని అన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

భీమునిపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త




మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్–1, భీమిలీ పరిధిలో గల భీమిలీ బీచ్, మెయిన్ రోడ్డు, బోయివీధి, ఎగువపేట తదితర ప్రాంతాలలో స్వచ్ఛ సర్వేక్షణ్–2023 భాగంగా జోనల్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో ఒకసారి ఉపయోగించి పడవేసే ప్లాస్టిక్ నిషేధం నిమిత్తం, పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఇంటి నుంచి చెత్తలను తడి పొడి చెత్తలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించుట, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బహిరంగ మల మూత్ర విసర్జన నిర్మూలన నిమిత్తం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్వయం సహాయక సంఘ సభ్యులు, వార్డు సెక్రటరీలు, జోనల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలమూత్ర విసర్జన నియంత్రణ నిమిత్తం ప్రజలు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## మానవతా-నైతికతల ప్రకారం జీవించడమే జీవిత సాఫల్యం

### జమాఅతే ఇస్లామీ హింద్ బాధ్యులు రెహమాన్, ఉమర్



చింతపల్లి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

జమాఅతే ఇస్లామద్ ఆంధ్రప్రదేశ్ జోన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి 20 వరకు మానవతా – నైతికత అనే పేరిట నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని జమాఅతె ఇస్లామీ హింద్ చింతపల్లి బాధ్యుల షేక్ రెహ్మాన్, షేక్ ఉమర్‌లు అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద పాత్రికేయుల సమక్షంలో సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కిరణ్, అదే క్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతల చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమాఅతే ఇస్లామీ హింద్ బాధ్యులు మాట్లాడుతూ భగవంతుడు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జీవితాన్ని గడపడమే అసలైన జీవితమని, మానవతా విలువలను కాపాడుతూ నైతికతతో జీవితాన్ని గడపడమే జీవిత సాఫల్యమన్నారు. విభిన్న మనస్తత్వాల మనుషుల సమూహమే సమాజమని ఆ సమాజంలో జీవించే ప్రతి వ్యక్తి కులమతాలకు అతీతంగా భగవంతుని ఆజ్ఞానుసారం జీవించడమే మానవతా – నైతికత విలువల సారాంశం అని అన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలోని రోగులకు పండ్లు (ఫ్రూట్స్) అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రుక్మిణి, లావణ్యలతోపాటు అనిల్, షేక్ వల్లి, రహిమాన్, రహీంలతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఎస్ఐ అరుణ్‌కిరణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తనిఖీలు

చింతపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమయ్యే చోట్ల తగు చర్యలు తీసుకున్నామని సిఐకె రమేష్ అన్నారు. మంగళవారం ఎస్ఐ అరుణ్ కిరణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పలుచోట్ల స్టాపర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి మాసంలో తాజంగి గ్రామానికి చెందిన వాలంటీర్ రవికిరణ్, ఫిబ్రవరి మాసంలో లోతుగడ్డ జంక్షన్ గ్రామంలో ఆర్వీనగర్ గ్రామానికి చెందిన శెట్టి వీరబాబు ద్విచక్ర వాహనంతో అతివేగంగా వెళుతూ అదుపుతప్పి ప్రమాదానికి గురై ఆస్పత్రి పాలయ్యారన్నారు. కుటుంబానికి వెన్నుముక లాంటి వ్యక్తులు ప్రమాదానికి గురై అనేక మంది ఆసుపత్రి బారిన పడకుండా ఉండాలని ఉద్దేశంతో లోతుగడ్డ జంక్షన్ వద్ద, చింతపల్లి ప్రధాన రహదారి వద్ద స్టాపర్లను ఏర్పాటు చేశామన్నారు. అతివేగంగా వాహనాలు నడిపే వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను నడిపే వ్యక్తులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వుండాలని ఆయన తెలిపారు.

## ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవం



మాడుగుల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

చీడికాడ మండలం సిరిజాం పంచాయితీ లక్ష్మి నారాయణ పురం (గొర్లె కొత్తూరు)లో మంగళవారం సీతారాముల తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవానికి మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తీర్థ ఉత్సవానికి ఐదు వేల రూపాయలను విరాళంగా అందించారు. అలాగే మొల్లి సన్నిబాబు రూ.3వేలను విరాళంగా అందించారు. పైలాతో పాటు మాజీ సర్పంచ్ దాలి నాయుడు, గండి ముసిలి నాయుడు, గొర్లె దేముడు బాబు, సిరపారపు గోవింద్, ఈర్లె కన్నబాబు, మొల్లి రాము, రంది గణేష్, మొల్లి సన్నిబాబు, పైలా యువసేన అధ్యక్షుడు దొగ్గ బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా ఇత్తడి తొడుగు నిర్మాణం



చోడవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి సన్నిధిలో ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగు వేసే కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈనెల 1న ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేశారు. అనంతరం మంగళవారం నుంచి ఇత్తడి తొడుగు కార్యక్రమం ఇందుకు సుమారు 220 కేజీల ఇత్తడితో తయారు చేసిన ధ్వజస్తంభం తొడుగు పీఠం మెగరాలు తదితర భాగాలు తొడుగు తొడిగారు. కె.కోటపాడు నుంచి వచ్చిన ఇంజరపు బ్రహ్మజీ బృందం ఆధ్వర్యంలో తయారు చేసి తొడుగు తొడిగారు. ఈ సందర్భంగా దాతలు కమిటీ పరిధి నిధులు స్తంభానికి పూజలు నిర్వహించారు.

## అభ్యసనాభివృద్ధి శిక్షణా తరగతులు పరిశీలన : యలమంచిలి ఉప విద్యాశాఖాధికారి

నక్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు పర్యవేక్షణలో మంగళవారం జరిగిన అభ్యసనాభివృద్ధి కార్యక్రమం శిక్షణా తరగతులను యలమంచిలి ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ సందర్శించారు. పరిశీలించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల స్థాయిని అనుసరించి విద్యా బోధన జరగాలని, ప్రతి విద్యార్థికి ధారాళంగా చదవడం రాయడం రావాలని అన్నారు. విద్యార్థి వారీగా విశ్లేషణ చేసుకొని, విద్యా పరంగా వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులు అవ్వాలన్నారు. అందుకోసం ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే ఒక ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణా తరగతులకు పాయకరావుపేట, నక్కపల్లి మండలాలలోని ఉన్నత పాఠశాలలకు చెందిన 43 మంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, 7మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డి.ఎల్.పురం. ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు కోట్ని సత్తిబాబు రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసినా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు కల్లేపల్లి వరహాల రాజు (బుజ్జి)లతోపాటు ఉపాధ్యాయులను అభినందించారు. పాయకరావుపేట మండలంలోని గుంటపల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి అదనపు తరగతులను, కృషి కార్యక్రమంను పరిశీలించారు. ఆయనతోపాటు ఎంఈఓ డివిడి ప్రసాద్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆ రహదారికి సర్వే చేయండి.. తహశీల్దార్‌కు వినతి

నక్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నక్కపల్లి మండల కేంద్రమైన నక్కపల్లిలో కాంప్లెక్స్ హైవే జంక్షన్ నుంచి బోదిగల్లం గ్రామానికి వెళ్లే రహదారిని సర్వే చేయా లని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఆర్యవైశ్య నాయకులు మామిడి తాతాజీ, వార్డు సభ్యులు అల్లాడి కొండబాబులు కలసి మంగళవారం తహశీల్దార్ నీరజకు వినతిపత్రం చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ నీరజను కలిసి బోధిగలం రహదారి ఇరుకు విషయమై ఆక్రమణ గురవుతున్న పరిస్థితులపై వినతిపత్రంలో తెలిపారు. నక్కపల్లి కాంప్లెక్స్ ఎదురుగా వున్న బోదిగల్లం రహదారిపై దాదాపు 7 ముస్లిం గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని చెప్పారు. ఈ రహదారి చాలా ఇరుకుగా వుందని, అందుచేత ఈ రోడ్డును సర్వే చేసి, రికార్డులు ప్రకారం ఎంత వుందో నిర్ధారించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహశీల్దార్ సర్వేయర్ మూర్తికి సర్వే చేయమని ఆదేశించారు.

## బెల్లం పులుపు ధ్వంసం



జి.మాడుగుల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని మారుమూల ప్రాంతంలో రహస్యంగా నాటుసారా తయారు కోసం సిద్ధం చేసిన బెల్లం పులుపును మహిళా పోలీసు ధ్వంసం చేశారు. మండలంలోని లువ్వాసింగి పంచాయితీ చిలకలపాలెం గ్రామంలో నాటుసారా తయారు కోసం సిద్ధం చేసిన సుమారు 350 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి, స్థానిక వాలంటీర్ కర్రీ నాయుడు సహాయంతో లువ్వాసింగి గ్రామ మహిళా పోలీసు శ్యామల ధ్వసం చేశారు. గ్రామాలలో ఎవరైన నాటుసారా తయారు చేసిన, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని శ్యామల హెచ్చరించారు.

## శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం

### ఆ పర్వదినాన అర్ధరాత్రి వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి

కూనవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

పవిత్ర గోదావరి తీరాన ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుంది. కాకతీయుల కాలం నాటి ఈ ఆలయంలో శివరాత్రి పర్వదినాన వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ అతి ప్రాచీన ఆలయం అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కుమారస్వామి గూడెం గ్రామ సమీపాన గుట్టపై ఉంది. మహాశివరాత్రి తిరునాళ్లు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అవుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ హరినాథ్‌బాబు తెలిపారు.

**ఆలయ విశిష్టత..**

శివరాత్రి రోజున మూడు రోజులపాటు మాత్రమే ఈ ఆలయం దేదీప్యమానంగా వెలుగుతుంది. మిగిలిన రోజుల్లో కనీసం ఆదరణ ఉండదు. ఎండోమెంట్ ఆదేశంలో ఉన్న ఈ ఆలయానికి ఐదు ఎకరాల వ్యవసాయ భూమి మాత్రమే ఉంది. ఈ భూమిపై వచ్చే కౌలు, తిరునాళ్లకు దుకాణాలు వేరే వ్యాపారుల నుండి వచ్చే సొమ్ముతోనే శివరాత్రి వేడుకలు నిర్వహిస్తారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శివరాత్రి పర్వదినాన ఉదయం నుండి భక్తులతో పోటెత్తుతుంది. తెల్లవారుజామున జరిగే వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించడానికి వేలాదిగా భక్తులు తరలివస్తారు. కళ్యాణాన్ని తిలకించడానికి సమీప మండలాల నుండే కాకుండా సమీప రాష్ట్రాలైన తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌ల నుండి భక్తులు రావడం ఇక్కడ ఆనవాయితీగా ఉంది. ఈ తిరునాళ్ల సందర్భంగా పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహిస్తారు. మంగళవారం ఏఎస్ పి.మహేశ్వరరెడ్డి ఆలయాన్ని సందర్శించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది దాటి ఇతర మండలాల నుండి పడవ దాటి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భద్రత కల్పించాలని సూచించారు. ఏఎస్‌పి వెంట ఎస్సై వెంకట్, ఆలయ కమిటీ చైర్మన్, సిబ్బంది ఉన్నారు.

## మోతుగూడెంలో 300 కేజీల గంజాయి పట్టివేత

మోతుగూడెం,ఫిబ్రవరి14 ప్రభాతవార్త

అల్లూరిసీతా రామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సతీశ్ కుమార్‌కు రాబడిన సమాచారం మేరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే.వి.మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.అప్పలనాయుడు పర్యవేక్షణలో మోతుగూడెం పోలీస్ స్టేషను ఇన్ ఛార్జ్ చింతూరు ఎస్సై బి.యాదగిరి తన సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం దబ్బగూడెం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా సుకుమామిడి నుండి తెలంగాణా రాష్ట్రంలో వున్న హైదరాబాదుకి రెండు మహేంద్రా ఎక్స్యువి 500 కార్లలో 12 ప్లాస్టిక్ సంచుల బస్తాలలో తరలిస్తున్న 300కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగిందని దీని విలువ సుమారు రూ.9 లక్షల ఉంటుందన్నారు. తరలిస్తున్న ఒడిషాకి చెందిన ముగ్గురు ముద్దాయిలు రాజు, తనాఫ్ ద్రై, సదన్ శంకరలను అరెస్ట్‌చేసి రంప చోడవరం కోర్టుకి తరలిస్తున్నట్లు చెప్పారు. ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారన్నారు. ఎఎస్సై పట్టాభి రామయ్య హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు కానిస్టేబుల్ మురళి కృష్ణ సన్యాసిరావు, ఏ.ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై దారుణ హత్య...

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని వ్యాపార సముదాయమైన అడ్డురోడ్డు కూడలిలో దారుణ హత్య స్థానిక ప్రజలను ఉలిక్కి పడేలా చేసింది. వివరాల్లోకి వెళితే మండలంలోని అడ్డురోడ్డు దరి పెదగుమ్ములూరు పంచాయితీ పరిధిలోగల ప్రభుత్వ వైన్ షాప్ వద్ద కోరుప్రోలు గ్రామానికి చెందిన దంటు ప్రవీణ్ కుమార్ (23)ను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. మృతిని తల్లి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు దంటు ప్రవీణ్ కుమార్ కొబ్బరి పీచు కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్నాడని, అదే గ్రామానికి చెందిన ఒక యువతితో మృతునికి ప్రేమ వ్యవహారం కొనసాగగా, యువతి తండ్రి ప్రవీణ్ కుమార్‌ను బెదిరించాడని, గ్రామ పెద్దల వద్ద ఎనిమిది నెలల క్రితం పంచాయితీ జరుపగా అప్పటికి గొడవ సద్దుమణిగినప్పటికి, మృతుడు కనిపించిన ప్రతీసారి యువతి తండ్రి అయినటువంటి చొప్పా రమణ మరొకసారి నా కూతురి జోలికి వస్తే చంపేస్తానని బెదిరించేవాడని తెలిపింది. ఇదిలా ఉండగా ఆ యువతికి వేరే వ్యక్తితో పెళ్లి జరిపించినప్పటికి వేధిస్తున్నాడని భావించిన చొప్పా రమణ తన కుమారుడు ప్రవీణ్‌పై కక్ష పెంచుకుని సమయం కోసం ఎదురు చూస్తుండగా సోమవారం పెద గుమ్ములూరు వైన్ షాప్ వద్ద ఉన్న తన కుమారుడిపై చొప్పా రమణ కక్ష పూరితంగా కత్తితో విచక్షణా రహితంగా నరికి వేశాడని, రక్తపు మడుగులో ఉన్న తన కుమారుడను 108లో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడని తెలిపింది.

**నిందుతులకోసం గాలింపు..**

సోమవారం హత్య జరిగిందన్న సమాచారంతో స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. విషయం తెలుసుకున్న అనకాపల్లి ఏఎస్పీ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు మాట్లాడుతూ పాత కక్షల నేపథ్యంలో హత్య జరిగినట్లు తమ విచారణలో తేలిందని, హత్యకు ఉపయోగించిన కత్తిని సంఘటన స్థలంలో స్వాధీన పరుచుకున్నామని, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు.

## ఘనంగా పరదేశమ్మ వారి తీర్ధ మహోత్సవం

బోడవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

బోడవరం మండలం దామునాపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ దేవత శ్రీ పరదేశమ్మ తీర్ధ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పుర ప్రజలు భక్తులు దర్శించుకుని తీర్ధ ప్రసాద స్వీకరించారు. ఉత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల, గుర్రపు పందాలు నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ బలి రెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు. వేపద జామి నుండి భక్తులు, మహిళలచే అమ్మవారికి శ్రీనూక పూర్వకంగా పంచామృత, కుంకుమ అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు పారుపూడి వెంకట సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పందాల్లో ప్రథమ బహుమతి రూ.12వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు కె.జె.పురంకు కొయిలాడ మోహన్ గెలుపొందగా, మూడవ బహుమతి రూ.8వేలు చుక్కపల్లికి చెందిన అల్లంకి పెంటపల్లి, నాలుగవ బహుమతి రూ.6వేలు బి.కొత్తూరుకి చెందిన మురుకుని శంకరరావు, ఐదవ బహుమతి రూ.4వేలు దండి సురవరంకు చెందిన మరిడిమాంబ గెలుపొందారు. అలాగే జిల్లా స్థాయి గుర్రపు పందాల్లో మొదటి బహుమతి రూ.8వేలు, శ్రీరాంపట్నంకు చెందిన బాలాజీ టాగూర్, రెండ బహుమతి రూ.6వేలు, మూడవ బహుమతి రూ4వేలు, సింగపూర్ సత్యనారాయణ (జ్యూల), నాలుగవ బహుమతి రూ.3వేలు చొడాంభికా (విక్రమ్), ఐదవ బహుమతి రూ.2వేలు గుమ్మడి గణేష్ (సేతు)లు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. మాజీ సర్పంచ్‌లు బలిరెడ్డి సత్యారావు, పాతాళం శ్రీను, గ్రామస్తులు సహాయ సహకారాలతో ఉత్సవాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఉత్సవానికి సహకరించిన వారందరికి కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు.

## అప్పికొండ బీచ్‌లో బైకులతో స్టంట్స్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ జిల్లాలోని అప్పికొండ బీచ్‌లో ఆకతాయి యువకులు బైకులతో స్టంట్స్ చేస్తూ బీభత్సము సృష్టించారు. దీంతో స్థానికులు, పర్యాటకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అప్పికొండ బీచ్‌కి చేరుకొని బైకులతో స్టంట్స్ చేస్తూ హల్చల్ చేసిన శ్రీనగర్‌కు చెందిన అవినాష్, వర్మ, రోహిత్‌లను అదుపులోకి తీసుకొని డ్యూక్, పల్సర్ బైకులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సౌత్ ఏసిపి త్రినాథ్ మాట్లాడుతూ రాష్ డ్రైవింగ్, రహదారులపై బైక్ విన్యాసాలు, స్టంట్స్ చేసినా ప్రజలకు ఇబ్బంది కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రయాణీకుల వద్ద ఖచ్చితమైన చార్జ్ మాత్రమే తీసుకోవాలి

### -ఆటో డ్రైవరుల సమావేశంలో ట్రాఫిక్ ఎడిసిపి ఆరిఫ్ ఉల్లా

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ప్రయాణికుల వద్ద ఖచ్చితమైన చార్జ్ మాత్రమే తీసుకోవాలని, అలా కాకుండా ప్రయాణికుల వద్ద ఎక్కువ మొత్తంలో చార్జీలను వసూలు చేస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ ఎడిసిపి ఆరిఫ్ ఉల్లా హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవరులతో సమావేశం నిర్వహించారు. విశాఖ నగరంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఎంత మేరకు చార్జ్ వసూలు చేయాలి అని దానిపై రవాణా శాఖ, ఆటో యూనియన్లు, వివిధ శాఖల సమన్వయంతో తగు రేట్లతో చార్జ్ ప్రైజ్ చేసి, సదరు చార్ట్‌లను ప్రతి ఆటో, బస్ స్టాండ్, రైల్వేస్టేషన్, వివిధ జంక్షన్‌ల వద్ద ప్రయాణికుల సౌకర్యార్ధం ప్రదర్శించబడుతుందని పేర్కొన్నారు. చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే మోటార్ వాహనాల చట్టప్రకారం చర్య తీసుకోబడునని హెచ్చరించారు. కావున ఆటో డ్రైవర్‌లు ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించవలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ డిసిపి నాగన్న, ట్రాఫిక్ జోన్-1 ఏసీపీ వి.భీమారావు, ట్రాఫిక్ జోన్-2 ఏసిపి శరత్ రాజ్ కుమార్ ట్రాఫిక్ సిఐలు, సూరి నాయుడు, షణ్ముఖరావు, రవాణా శాఖ నుండి ఎంవిఐ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇక్కడ అదృశ్యమై.. అక్కడ హత్యకు గురై

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

పని కోసమని విశాఖ వచ్చి అదృశ్యమైన యువకుడు ప్రకాశం జిల్లాలో హత్యకు గురయ్యాడు. దీంతో ఈ కేసు రెండు జిల్లాల పోలీసుల పరిధిలోకి వెళ్ళింది. అదృశ్యానికి కారణాలు విశాఖ పోలీసులు తేల్చే పనిలో ఉండగా, హత్యకు గల కారణాలను ప్రకాశం జిల్లా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వన్ టౌన్ పోలీసులు హుటాహుటిన ప్రకాశం బయలుదేరారు. కర్నూల్ ప్రాంతానికి చెందిన బత్తుల దేవ ధరణి (22) గత ఏడాది డిసెంబర్ 11న వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న టౌన్ హాల్ రోడ్ అండ్ రెస్టారెంట్ పని కోసం విశాఖ నగరానికి వచ్చాడు. ఆ తర్వాత రెండు రోజులు సెలవు నిమిత్తం ఇంటికెళ్లాలని ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన బయలుదేరాడు. కానీ దేవా ధరణి కర్నూల్ చేరుకోలేదు. అతని కోసం అన్ని చోట్ల గాలించారు. ఫలితం కనపడకపోవడంతో వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వన్ టౌన్ సిఐ రేవతమ్మ ఈ నెల 8న మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ అదృశ్యమైన దేవ ధరణి ప్రకాశం జిల్లా, తర్లపాడు పోలీస్ స్టేషన్, పొదిలి సర్కిల్‌లో హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు దేవా ధరణిని దారుణ చేసి హత్య చేసినట్టు సమాచారం. దీంతో వన్ టౌన్ పోలీసులు ప్రకాశం జిల్లాకు పయనమైనట్లు తెలుస్తుంది.

## రైతులకు చట్టపరంగా న్యాయం చేస్తాం : ఆర్టీవో భాస్కర్‌రెడ్డి



భీమునిపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

చట్టపరంగా నిబంధనకు అనుగుణంగా రైతులకు న్యాయం చేస్తామని భీమిలి ఆర్టీవో భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం భీమిలి మండలం, నారాయణ రాజుపేట పంచాయితీ కార్యాలయంలో ఇనాం భూములు సమస్యపై సర్పంచ్ కాదా సూర్యనారాయణ అధ్యక్షతన ఆర్డీవో, రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 1962లో రైతు వారి పట్టా రాజులకు మంజూరు చేసినప్పుడు భూములు సాగు చేస్తున్న రైతులు అభ్యంతరం చెప్పవలసిందని ఆర్టీవో అన్నారు. 60సం.లు తరువాత రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు అడుగుతున్నారన్నారు. ఏది చేసినా చట్టపరంగా న్యాయం చేయవలసింది ఉందన్నారు. ముందు భూములు సర్వే చేసి భూములు సాగు చేసుకుంటున్న రైతులు రికార్డులు జిల్లా కలెక్టర్ ముందు పెడతామని ఆర్డిఓ చెప్పారు. సర్పంచ్ కాదా సూర్యనారాయణ మాట్లాడుతూ 60సం.గా రైతులు భూములు సాగు చేస్తున్నారని రాజులు ఏనాడు భూములు వద్దకు రాలేదని రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయాలని చెప్పారు. గ్రామంలో 116 ఎకరాలు ఎండోమెంట్ భూములు ఉన్నాయని, వాటి శిస్తు కట్టి రైతు సాగులో ఉన్నాయని వారికి న్యాయం జరిపించాలన్నారు. గ్రామంలో రాజులు నౌకరీదారులకు కేటాయించిన భూములు తిరిగి రాజులకు ఎలా హక్కు లభిస్తుందని ఆ భూములు నౌకరిదారుల పరంగా గుర్తించాలని సర్పంచ్ కాదా సూర్యనారాయణ కోరారు. సింగనబంద సర్పంచ్ జి.వి.నారాయణ మాట్లాడుతూ నారాయణ రాజుపేట రైతుకు న్యాయం జరగని పక్షంలో వైఎస్ఆర్ పార్టీ పరంగా దెబ్బతింటామని అన్నారు. దున్నే వాడిదే భూమిగా చట్టం జరిగిన తర్వాత, 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా ఇనాం భూములు దాఖలు పరచడంలో అధికారులు ఆలోచించాలన్నారు. భీమిలి మండల వైస్ ఎమ్.పి.పి. బోని బంగారు నాయుడు మాట్లాడుతూ రైతులు పరంగా భూములు చెందని పక్షంలో ప్రాణత్యాగానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వైఎస్ఆర్పిపి నాయకుడు గాడు తాతినాయుడు మాట్లాడుతూ రైతులు చదువుకోకపోవడం వల్ల అప్పట్లో వారు ఎదుర్కోలేకపోయారని 60సం.గా సాగు చేసుకుంటున్న రైతుల పక్షాన్ని ప్రభుత్వం నిలబడాలని కోరారు. 200 మంది రైతులు 434 ఎకరాలు సాగు చేసుకుని అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న విషయం గుర్తించాలన్నారు. 15రోజులు నారాయణ రాజుపేటలో సర్వే జరుగుతుందని, రైతులు వారి భూముల్లో ఉండితగిన సమాచారం అందించాలని మండల తహశీల్దార్ వేణుగోపాల్ కోరారు. భూములు సర్వే చేసి సాగుదారు వివరాలు రికార్డులు సిద్ధం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జి వెంకట్రావు, విఆర్ఓ ప్రసాద్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## జిరాయితీ భూమిని ఆక్రమించేందుకు సహకరిస్తున్న వారి దిష్టిబొమ్మలు దగ్ధం

పద్మనాభం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం మద్ది గ్రామానికి చెందిన భూమిని వేరే వాళ్ళకు అమ్మ చూపి అదే విధంగా తమ భూమిని కూడా అదునుగా ఆక్రమించేందుకు సిద్ధమవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పద్మనాభ మండల మద్ది గ్రామానికి చెందిన కనకల సన్యాసమ్మ కనకల శ్రీను పద్మనాభం మండలం తహశీల్దార్‌కు పద్మనాభం పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేయగా అధికారులు చొరవ చూపడం లేదని వాపోయారు. సదరు ఈ భూమిపై గత కొంతకాలంగా కోర్టులో వివాదంగా ఉందని పాండ్రంగి పంచాయితీ ఏనుగుల పాలానికి చెందిన ఒక వ్యక్తి ఈ భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలను చేపట్టడం ఎంత వరకు సబబు అని వాపోయారు ఈ నిర్మాణాలకు సహకరిస్తున్న నాయకుల పైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే తన జిరాయితీ భూమిని కాపాడుకునేందుకు ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ఫిర్యాదులో తెలిపారు. తమను ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌కి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాలు ఇచ్చేందుకు సమాయత్తం అవుతున్నామని రైతులు వాపోయారు.

## క్యాన్సర్‌పై అవగాహన అవసరం : డా.కుప్పిలి సురేష్‌బాబు


పీఎం పాలెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త




క్యాన్సర్ వచ్చిన రోగం కంటే ఆరోగ్యం మీద భయమే మనిషిని మరింత కుంగదీస్తుందని ప్రపంచ కేన్సర్ దినం ఒక ముఖ్య ఉద్దేశం క్యాన్సర్‌పై అపోహలను తొలగించి, ప్రజలకు అవగాహన కలిగించి, సరైన చికిత్స, అందించి, మరణాలను నివారించడం, ఒకసారి శరీరంలో క్యాన్సర్ వస్తే జీవితాంతం నరకమే అని డా.కుప్పిలి సురేష్‌బాబు అన్నారు. ప్రారంభంలో క్యాన్సర్ను గుర్తిస్తే చికిత్స సాధ్యమే అని క్యాన్సర్ అంటే – సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించబడుతాయని కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది ఏర్పరిచే కణ సమూహాలను ట్యూమర్ లేదా కణితి అని అంటారన్నారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదని ఈ కేన్సర్ ప్రపంచంలో అత్యంత ఖరీదైన వ్యాధి, మూడింట రెండు వంతుల మరణాలు క్యాన్సర్ మరణాలు, పేద మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తాయని క్యాన్సరు శరీరంలో ఏ భాగానికైనా రావచ్చని నోరు, గొంతు, ఎముకలు, చర్మము, థైరాయిడ్, గర్భాశయం మొద లగునవి అని దీనికి లింగ భేదం గాని వయోభేదం గాని లేదన్నారు. వైరస్ ఆంకో జన్యువుల ప్రభావం వలన, ట్యూమర్ అణచివేత జన్యువులను కోల్పోవడం, వాటిలో ఉత్పరివర్తనాలు కలగటం, క్రోమోజోములు అరుదుగా స్థానభ్రంశం చెందడం, కొన్ని రకాల కాలుష్యం, రేడియేషన్, రసాయనాలు, మద్యం, పొగ త్రాగడం, ఆహార పదార్థంలో రంగులు, రసాయనాలు, వాడడం హార్మోన్‌లు అధికంగా వాడడం, అధిక బరువు, కాలుష్యం, క్రిమిసంహారకాలు, తరచూ వేధించే ఇన్‌ఫెక్షన్స్, గర్భాశయ ముఖద్వారం మనకు వచ్చే క్యాన్సర్ కారణమైన హెచ్పీవీ వైరస్ కాబట్టి దీనికి వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చన్నారు. శరీరం మీద మానని పుండు, అసహజ రక్తస్రావం, కణితి పెరుగుతుండడం, తగ్గని వేధించే దగ్గు, గొంతు బొంగురు పోవడం, మింగడం కష్టంగా ఉండడం, మలంలో రక్తం పడడం, మలవిసర్జనలో మార్పు రావడం అలాగే వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా – క్యాన్సర్ నివారణకు భౌతిక, శారీరక పరీక్ష, వ్యాధి సంబంధిత పరీక్షలు, ఎండోస్కోపీ, లారెంజ్ స్కోపీ, బ్రాంకో స్కోపీ, వ్యాధి దశను తెలుసుకొనుటకు జీవాణు పరీక్ష లేదా బయాప్సి, పెట్ స్కాన్, ఎంఆర్ఐ, సిటి స్కాన్, ఎక్రే తదితర పరీక్షలు ముఖ్యమైనవన్నారు. శస్త్ర చికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యునో థెరపీ, మొదలగు చికిత్సలు ఆరోగ్యకరమైన జీవన శైలి, మార్పులు చేసుకోవడం, క్యాన్సర్ ఏదో ఒక శరీర భాగానికి పరిమితమై ఉంటే దానిని బెనిన్ ట్యూమర్ అంటారని అలా కాకుండా ఒక కణితి చుట్టుపక్కల అవయవాలను కూడా ప్రభావితం చేస్తే దానిని మాలిగ్నెంట్ ట్యూమర్లు అంటారన్నారు. దేహంలో ఏర్పడిన ప్రాంతం నుంచి వేరొక ప్రాంతంలోకి చేరి ద్వితీయ ట్యూమర్లను ఏర్పడడాన్ని మేటస్టాసిస్ అంటారని ప్రారంభంలోనే క్యాన్సర్‌ను గుర్తించి తగిన చికిత్స చేస్తే క్యాన్సర్‌ను నివారించడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. పై విధంగా క్యాన్సర్‌పై అవగాహనను లక్షణాలను చికిత్సను సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు తెలిపారు.

## ఘనంగా భావన ఋషి సంబరం.... తరలివచ్చిన భక్తులు

నక్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని సీహెచ్ఎల్ పురం గ్రామంలో సోమవారం భావనారుషి శూలాల పండుగ ఘనంగా జరిగింది. భద్రావతీ సమేత భావనారుషి కళ్యాణోత్సవం అనంతరం రాత్రి శూలాల ఊరేగింపు జరిగింది. ముందుగా పత్రి పూజ నిర్వహించారు. అనంతరం ఉపవాసంతో వున్న 30 మంది యువకులు, భక్తులు నాలుకపై శూలాలు గుచ్చుకుని పురవీధుల్లో ఊరేగారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు ఈ సంబరంలో పాల్గొని మొక్కుబళ్ళు చెల్లించారు. ఇందులో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పాము కాటుకి మహిళ మృతి

జి.మాడుగుల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పాము కాటుకి గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలితో ఉన్న చిన్న పిల్లలు గ్రామానికి వెళ్లి విషయం చెప్పారు. గ్రామస్తులు వెళ్లి చూసేసరికి ఆమె మృతి చెందింది. మృతురాలు దేవలక్ష్మికి ముగ్గురు ఆడ పిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు.



అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మాత్యులు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్.రాయవరం మండలం వైకాపా నాయకులు. ఈ సందర్భంలో నూతనంగా ఎన్నికైన ఎంపీపీ కోన లోవ లక్ష్మిని మంత్రి పరిచయం చేసిన మాజీ ఎంపీపీ బొల్లి శెట్టి శారద కుమారి, గోవిందు జడ్పిటిసి కాకర దేవి, తదితరులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## పుల్వామా అమరవీరులకు నక్కపల్లిలో నివాళి

నక్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



దేశ రక్షణ కోసం దేశ సరిహద్దు పుల్వామా సెక్టారులో ఏడేళ్ల కిందట అసువులు బాసిన 43 మంది దేశ సైనికుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మంగళవారం నక్కపల్లిలో అధికారులు మౌనం పాటించి, అమరవీరులకు నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో డి.సీతారామ రాజు, తహశీల్దార్ నీరజ, హౌసింగ్ ఏఈ డిఎ రాజా, డీటీ అశోక్, ఈవో ఆర్డి వెంకట నారాయణ తదితరులు అమరవీరుల కోసం మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామ రాజు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఎంతో మంది సైనికులు ప్రాణాలను త్యాగం చేస్తున్నారని చెప్పారు. బాల్యం నుంచే పిల్లల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు తయారు చేయాలని సూచించారు. ఇందులో సెక్రటరీలు రాజశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యదర్శి సత్యనారాయణ, వసంతరావు, కార్యాలయ సిబ్బంది, జ్యోతి మూర్తి, గణేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

## అగ్ని బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చెంగల



నక్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలో కొర్ని గురువులమ్మ పూరి అగ్ని ప్రమాదానికి గురి అయిన సంఘటనపై మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు సోమవారం పరిశీలించారు. ఈ మేరకు జరిగిన పరిశుద్ధ తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైన సంఘటన తెలిసినదే. విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం గ్రామంలో వున్న నూకాంబిక అమ్మవారి గుడిని సందర్శించడం జరిగినది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి సత్యనారాయణ, సింహాద్రి యాదవ్, కోన దుర్గబాబు, లోవరాజు, నూకరాజు, బుజ్జి, సూరిబాబు, సత్తిబాబు, కృష్ణ కొండబాబు, దుర్గబాబు, గోవిందు నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి ప్రవీణ్

నక్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నక్కపల్లి పోలీస్ స్టేషన్ను నర్సీపట్నం డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా చేశారు. స్టేషన్‌కు వచ్చిన ఆయన పలు నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. డిఎస్పి ప్రవీణ్ కుమార్ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల్లో మహిళా పోలీసుల సహకారంతో నియంత్రిస్తామని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నియంతనకు గస్తీ పెంచడంతోపాటు సీసీ కెమెరాలు స్టాపర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతోపాటు వాహన రికార్డులు తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదులు పెంచాలని ఎస్సైలకు ఆదేశించామన్నారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పాఠశాలలు కళాశాలలో ఎస్ఐసీఐఎల్‌తో విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్టేషన్ పరిశీలించిన ఆయన ఎస్సై శిరీష సిబ్బంది పనితీరును అభినందించారు.

## రాజ్యాధికారం సాధన ద్వారానే దళితుల విముక్తి

### దళిత బహుజన పార్టీ వ్యవస్థాపకులు వడ్లమూరి పిలుపు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అంబేద్కర్ సందేశ్ యాత్రలో భాగంగా దళిత బహుజన పార్టీ ఎస్.రాయవరం మండల శాఖ అధ్యక్షులు ఏనుగుపల్లి అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన పెద్ద గుమ్ములూరు గ్రామంలో విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ముందుగా రాజ్యాంగ నిర్మాతకి పూలమాలవేసి నివాళులర్పించారు. దళితుల రాజ్యాంగ హక్కులను కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. దళితుల సమస్యలు పరిష్కారం చేయటం లేదన్నారు. దళితుల నిధులను వేల కోట్ల రూపాయలు దారి మళ్లించి దళితుల అభి వృదిని అడ్డుకున్నారని ఆరోపించారు. ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధన కోసం పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. పెద్ద గుమ్ములూరు గ్రామం మేడ కొండ భూముల సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ను కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు పార్టీ పాయకరావుపేట నాయకులు చిరుకూరు అర్జున్ రావు, జెక్కల సూరిబాబు, బోడపాటి సురేష్ నాయకులు దిరశల కృష్ణ తుపాకుల నాగరాజు, బండి, రాము తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు ఖాకీలకు జైలు శిక్ష.. జరిమానా

### పోలీసుల అదుపులోముగ్గురు యువకులు -బైకులు స్వాధీనం


### - ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్న సౌత్ ఏసీపీ త్రినాథ్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నలుగురు ఖాకీలకు జైలు న్యాయస్థానం శిక్ష, జరిమానా విధించడం విశాఖలో హాట్ టాపిక్‌గా మారింది. ఓ గిరిజన యువకుడిని అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి అకారణంగా చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లకు శిక్ష పడడం పోలీస్ వర్గాల్లో కలకలం సృష్టిస్తుంది. పౌర హక్కుల నేత, న్యాయవాది ఎన్‌హెచ్ అక్బర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలో నివా సం ఉంటున్న అధరశెట్టి చంద్రశేఖర్ అనే గిరిజన యువకుడిని 2013, అక్టోబర్ 6న రాత్రి 9గంటల సమయంలో అప్పటి ఫోర్త్ టౌన్ ఎస్ఐ బి.బి గణేష్, కానిస్టేబుళ్లు ఏ.గణేష్, టి.సంతోష్ కుమార్, పివివి రామకృష్ణలు కలిసి అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు. అయితే చంద్రశేఖర్ పై ఎటువంటి ఫిర్యాదు, కేసు లేకుండా పోలీసులు మరుసటి రోజు వరకు లాకప్‌లో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. రెండు రోజులైనా తన కొడుకు ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు తమ బంధువు డా.ఏ.గోపాలరావుకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో గోపాలరావు ఎంక్వయిరీ చేయగా చంద్రశేఖర్ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉన్నట్టు తెలుసుకొని అక్కడికి వెళ్ళాడు. అయితే అప్పటికే చంద్రశేఖర్‌ను పోలీసులు చిత్ర హింసలకు గురి చేయడంతో కాలుకు చేతులకు తీవ్ర గాయాలై, నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. దీంతో గోపాలరావు పోలీసులను నిలదీయగా, వెంటనే చంద్రశేఖర్‌ని వదిలేశారు. గాయాల పాలైన చంద్రశేఖర్ని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. వైద్యులు కేజీహెచ్‌లో చంద్రశేఖర్‌కు సర్జరీతో పాటు, ప్లాస్టిక్ సర్జరీ చేశారు. ఈ నేపథ్యంలో పౌర హక్కుల నేత ఎన్ హెచ్ అక్బర్ సహాయంతో ఫస్ట్ ఎడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో బాధితుడు పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ విషయం అప్పట్లో వెలుగులోకి వచ్చింది. అప్పటి సీపీ దీనిపై శాఖపరమైన విచారణ చేపట్టినప్పటికీ, ఈ ఘాతుకానికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఈ తరుణంలో కోర్టులో వాదోపవాదాలు జరిగి 8మంది సాక్షులను విచారించగా నేరం రుజువు అయింది. ముఖ్యంగా చంద్రశేఖర్‌ని పోలీసులు నిర్బంధించి చిత్రహింసలు గురైనట్టు ఆధారాలు లభించడం, సర్జరీలు చేసిన నలుగురు వైద్యులు కోర్టులో తమ వాంగ్మూలాలను ఇవ్వడం కేసుకు బలం చేకూరింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఫస్ట్ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి యుగంధర్ తీర్పునిస్తూ ఎస్సై గణేష్, ముగ్గురు కానిస్టేబుళ్ళకు ఏడాది జైలు శిక్ష, జరిమానా విధించారు. ఐపీసీ 326 సెక్షన్ కింద గణేష్‌కు ఏడాది జైలు, రూ.10వేలు జరిమానా, 342 సెక్షన్ల కింద నలుగురికి ఏడాది జైలు జరిమానా, మరో రెండు సెక్షన్ల కింద నలుగురికి ఏడాది జైలు, జరిమానాలు విధిస్తూ ఆయన తీర్పు వెల్లడించారు. అలాగే బాధితునికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు.



మండలంలోని గుల్లిపాడు గూడుపన్ను తల్లి పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు (విశాఖ) ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ, వైకాపా జిల్లా నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని గుల్లిపాడు గూడుపమ్మ తల్లి సంబరం మంగళవారం భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వందల మంది భక్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామమంతా కోలాటాలు, నృత్యాలతో సందడిగా కనిపించింది. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## జగన్ పాలనంతా రక్త చరిత్రే : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట (ఎల్.కోట) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

రాష్ట్రంలో జగన్ పాలనంతా రక్త చరిత్రగా కొనసాగుతుందని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం లక్కవరపు కోటలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 'జగనాసుర రక్త చరిత్ర' అనే పుస్తకంను మాజీ ఎమ్మెల్యే కోళ్లలలిత కుమారి, రాష్ట్ర టీడీపీపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్‌లు ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ సీఎం జగన్ స్వయంగా సొంత కుటుంభ సభ్యులను హతమారుస్తుంటే ఇక రాష్ట్ర ప్రజలను ఎలా కాపాడుతారని ఆమె ఆరోపించారు.సీఎం జగన్ సొంత చిన్నాన్న వై.ఎస్ వివేకానందరెడ్డి గొడ్డలిపోటుకు గురైతే గుండెపోటుగా విజయ సాయిరెడ్డి చిత్రీకరిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే వివేకానందరెడ్డి హత్య జరిగిందని ఆయన హత్యకు 45కోట్ల రూపాయలు సఫారీ ఇచ్చినట్లు వస్తున్న వార్తలపై దర్యాప్తు చేయాలన్నారు. హత్య జరిగిన రాత్రి ఒంటిగంట సమయం నుంచి తెల్లవారు జామున వరకు వచ్చిన ఫోన్ కాల్స్‌పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలన్నారు. వివేకానందరెడ్డి హత్య విషయంలో ఆయన కుమార్తె సునీత కూడా అన్నయ్య జగన్ పాత్రపై అనుమానాలు ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేక ఆమె కోర్టుకు వెళ్ళడంతో జగన్ పాత్రపై మరింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఏదిఏమైనా వివేకానందరెడ్డి హత్య కేసులో పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగాలని, దోషులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సీఎం జగన్ పరిపాలనలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కావాలంటే ఒక్క టీడీపీ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు, నియోజక వర్గ మండలపార్టీ అధ్యక్షులు, ఐటిడిపి,తెలుగు యువత, తెలుగు మహిళ, టిఎన్ఎస్ఎఫ్, తెలుగురైతు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలి



సాలూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలంటూ సాలూరు, పాలకొండ కార్మిక సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఒకు వినతి పత్రం మంగళవారం అందజేసామని స్థానిక విలేకరులకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ముఖహాజరు నిలిపివేసి రిజిస్ట్రేషన్ ఆపాలని, జనవరి జీతం హెల్త్ ఎలెవెన్సులు నేటికీ వేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని, మృతి చెందిన, రిటైరైయిన కార్మికుల స్థానంలో నూతన కార్మికులను పెంచాలన్నారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్రావు ,రమణరావు, వెంకటరమణ, టి.శంకర్రావు, సి.హెచ్.సింహాచలం పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్ధులకు వితరణ



రామభద్రపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

స్థానిక దివ్యాంగుల భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు బూసాయవలస గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్ యజమాని మచ్చట్టి శ్రీనివాసరావు,అనూషా దంపతుల పెళ్లిరోజు సందర్భంగా 10 వేల విలువ గల నిత్యావసర వస్తువులు. బోధనా సామాగ్రి దివ్యాంగ విద్యార్థులకు ఎంఈఓ తిరుమలప్రసాద్ చేతుల మీదుగా వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నా సంపాదనలో ఇతరులపై ఆధారపడి జీవిస్తున్న దివ్యాంగులకు చేతనైన సాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసానని నాలానే ఇతర దాతలు ముందుకు వచ్చి సహాయపడి వారికి చేయూత అందిస్తే అంతకుమించిన ఆనందం మరోకటి ఉండదని తెలిపారు. దివ్యాంగులకు వితరణ చేసిన శ్రీనువాసరావు,అనూష దంపతులకు ఎంఈఓ ధన్యవాదాలు తెలిపి వీరిలాగే దాతలు ముందుకు వచ్చి దివ్యాంగులకు సాయపడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ చింతల రాజేశ్వరి, అచ్చుతరావు,దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ ద్వారా క్యాన్సర్‌పై అవగాహన



విజయనగరం రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

సైక్లింగ్ ద్వారా క్యాన్సర్ వ్యాధితో అవగాహన కల్పించడం జరుగుతుందని రాకోడు పిహెచ్‌సి వైద్యాధికారులు జగదీష్, శ్రావణి చెప్పారు. ఇందులో భాగంగానే మంగళవారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బందితో కలిసి సైకిల్ తొక్కుతూ పలు గ్రామాల మీదుగా వెళ్లి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు.సైకిల్ తొక్కడం ద్వారా మనిషి ఆరోగ్యంగా ఉంటారని,క్యాన్సర్ తదితర వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చునని వైద్యాధికారులు ప్రజలకు వివరించారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజూ నడవాలని, వ్యాయాయం, సైక్లింగ్ చేయుటవలన ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.సైక్లింగ్ కార్యక్రమంలో సిహెచ్ఓ మాణిక్యం, ఎంపిహెచ్ఇఓ రాజు, పిహెచ్ఎన్ రాముడమ్మ, సూపర్‌వైజర్లు శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు, జయ, కళావతి, సత్యవతి,హెల్త్ అసిస్టెంట్‌లు చిన్నారావు, కృష్ణ ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫేస్‌యాప్‌లను రద్దు చేయాలి.. కలెక్టరేట్ వద్ద నిరసన



పార్వతీపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

గ్రామ రెవెన్యూ సహాయకులకు నష్టం చేసే ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని అలాగే సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు నాయకులు మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ విఆర్ఎల ఉద్యోగాలకు ఎసరుపెట్టే ఎపిఎఫ్ఆర్ఎస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలన్నారు. విఆర్ఎలకు రోజువారి పనికి సంబంధించిన ఈ కొత్త ఫేస్ యాప్ హాజరు విధానం ద్వారా ఎవరి సెల్ ఫోన్‌లో వారే స్వయంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రదేశంలో నిలబడి ఫోటో తీసి ప్రభుత్వం తయారు చేసిన యాప్ ద్వారా హాజరు పంపించాలని కానీ విఆర్ఎలకు అత్యధిక మందికి చదువు రానివార ఉన్నారన్నారు. అందులోనూ అత్యధిక మందికి సొంత స్మార్ట్ ఫోన్లు లేవు పైగా ప్రభుత్వం నిర్ణయించిన యాప్‌లను డౌన్లోడ్ చేసుకొని ఫోటోలు పంపించగల అనుభవం లేనివారు అని, అటువంటి వారితో తమ ఫోటోలు తామే తీసుకుని హాజరు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించటం కార్మికుల బతుకును వీధిపాలు చేయటమేనన్నారు. సక్రమంగా ఫోటో పంపకపోతే ఆ కార్మికుడికి హాజరు పడదని, హాజరు పడకపోతే జీతం కట్ అవుతుందన్నారు. ఈ విధానాన్ని తక్షణమే రద్దుచేసి విఆర్ఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఏవోకి కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు కోశాధికారి గొర్లె వెంకటరమణ, వీఆర్ఏ సంఘం కార్యదర్శి కృష్ణ, గోపి, వడ్డీ సూరయ్య సుదర్శన, విజయ్, పుష్ప తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ స్థల పరిశీలన చేసిన ఆర్‌డిఓ



నెల్లిమర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మండలంలోని కొండవెలగాడ రెవెన్యూ పరిధిలో ఓ ప్రైవేటు రియల్ ఎస్టేట్‌ను చీపురుపల్లి ఆర్‌డిఓ అప్పారావు మంగళవారం పరిశీలించారు. ఆక్రమణలు జరిగాయంటూ ఆ గ్రామానికి చెందిన కొంత మంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన పరిశీలన చేశారు. త్వరలో సర్వే జరిపి ఆక్రమణలు ఉంటే తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.వి.రమణరాజు, ఆర్ఐ సాహిత్య, మండల సర్వేయర్ టి.దివ్య మానస, విఆర్ఓ జహీర్ తదితరులు పాల్గొన్నారు. ఫిర్యాదు దారుల ఆరోపణలను అధికారులు నమోదు చేశారు.

## బైజ్యూస్ ఉపాధ్యాయులకు శిక్షణ

### – 10 వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు
### – జిల్లా పరిషత్ హైస్కూల్ సందర్శనలో కలెక్టర్ సూర్య కుమారి



చీపురుపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

బైజ్యూస్ యాప్ వినియోగంపై ఉపాధ్యాయులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. ఈ యాప్ ద్వారా సోషల్ స్టడీస్‌ను బోధించే ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను నిర్వహించాలని డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి కి సూచించారు. మంగళవారం కలెక్టర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈఓతో కలసి సందర్శించారు. 10వ తరగతి పిల్లలు పరీక్షల కోసం ఏవిధంగా ప్రిపేర్ అవుతున్నది వారితో మాట్లాడి తెలుసుకున్నారు. బైజ్యూస్ యాప్ ఎలా ఉపయోగపడుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతిలో అందరూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలోనే కెరీర్ గైడెన్స్ తరగతులను నిర్వహించాలని హెచ్.ఎం.కు సూచించారు. బాలికలతో మాట్లాడుతూ సఖి బృందాల సమావేశాలకు హాజరావుతున్నారా అని ప్రశ్నించారు. పాఠశాలల్లో, హాస్టళ్లలో జరుగుతున్న సఖి సమావేశాలకు బాలికలంతా తప్పకుండా హాజరు కావాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## వివేక హత్య కేసులో సూత్రధారులు ఎవరు?



గజపతినగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అసలు సూత్రధారులు ఎవరనేది తేలాలని నియోజవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు అట్టాడ లక్ష్మ నాయుడు, వేమలి చైతన్య బాబు, రాంజీ రాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రూపొందించిన జగనన్న రక్తచరిత్ర బహిర్గతం అనే పుస్తకాన్ని, పోస్టర్‌ని పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ వివేక హత్య కేసులో సూత్రధారులని జాప్యం చేయకుండా, సిబిఐ కోర్టు బోనులో నిలబెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలనే ఈ కేసును నీరుగారిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తన వంతు సహకారం అందించాలని డిమాండ్ చేశారు. వివేకానంద రెడ్డి హత్య గురించి ఆ రాత్రే తెలిసినా జగన్మోహన్ రెడ్డి పులివెందులకు వెంటనే ఎందుకు వెళ్ళలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి లెంక బంగారు నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి వైకుంఠం, ప్రదీప్ కుమార్, కోడి సతీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులు సమగ్రమైన సమాచారం చెప్పాలి



రామభద్రపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మండలంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెంకట చినఅప్పలనాయుడు అధ్యక్షత వహించారు. ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, ఎంపిడిఒ రమామణి సభ్యులకు ఆహ్వానం పలికారు. ప్రతీశాఖ నుంచి అధికారులు, గత మూడు నెలల నివేదిక ప్రభుత్వ కార్యక్రమాల అమలు విధానం విశదపరచాలన్నారు. ఎంపిటిసి, టిడిపి అధినేత మడక తిరుపతిరావు పాలనలో జరిగిన అసంతృప్తి పనులపై ప్రశ్నించారు. ప్రభుత్వం ఇన్ని మంచి పథకాలు మంజూరు చేస్తే అమలు చేయడంలో సమాచారం చెప్పడంలో లోపభూయిష్టాన్ని గుర్తించి మీరు అధిఆరులు, ప్రజలకు సభ్యులకు సమగ్ర సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంనకు జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, ఎంపిటిసిలు తదితరులు హాజరయ్యారు.

## నాగవంశీయులను మోసం చేసిన చంద్రబాబు



విజయనగరం (ప్రభాత వార్త) :

నాగవంశీయలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానం కల్పిస్తామని ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు నాగవంశ కులస్తులకు మోసం చేసి బీసీల ద్రోహిగా మరోసారి నిరూపించుకున్నారని నాగ వంశం నాయకులు అవనాపు విజయ్, గాడు అప్పారావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవనాపు స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భీమిలికి చెందిన గాడు చిన్ని కుమారిని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించడంతో నాగవంశ కులస్తుల మంతా ఎంతో ఆనందించామన్నారు. ఎన్నికల సమీపించిన సమయంలో నాగ వంశ కులస్తులకు బదులుగా వేరే వాళ్లకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించి చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలబెట్టిన ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ని గెలిపించేందుకు నాగవంశ కులస్తులంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సమావేశంలో నాగ వంశ కుల పెద్దలు బేరి సత్యనారాయణ, హంస శ్రీను, మద్దిల అప్పలనాయుడు, ఎన్నింటి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 15 ఫిబ్రవరి 2023

## జగనాసుర రక్తచరిత్ర పుస్తకం ఆవిష్కరణ



విజయనగరం (ప్రభాత వార్త) :

వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని, గోడ పత్రికను తెలుగుదేశం పార్టీ విజయ నగరం నియోజకవర్గ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. విజయ నగరంలోని పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో జరిగిన సమావేశంలో వీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఐవిపి రాజు, ప్రసాదుల ప్రసాద్, కనకల మురళీ, కందిమురళీ, గంటా పోలినాయుడు మాట్లాడుతూ కోడి కత్తి కోణంలోనే మాజీ మంత్రి వివేకా హత్య జరిగిందని ఆరోపించారు. మాజీ మంత్రి వివేకా హత్య వెనుక కుట్ర ఉందని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఈ పుస్తకాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. వివేకా గొడ్డలి పోటుని.. గుండె పోటు అని ఎందుకు చెప్పారని మండిపడ్డారు. ప్రతి పక్షంలో సీబీఐ విచారణ డిమాండ్ చేసి... అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనంగా ఎందుకు వున్నారని ప్రశ్నించారు. వివేకా హత్యపై ఉన్న అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత సీఎం జగన్‌దే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నిజాయితీ ఉంటే తన చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి సిబిఐకి సహకరించి దోషులను శిక్షించేందుకు సహక రించాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి వల్ల న్యాయం జరగదని, కేసును తెలంగాణ లేదా కర్ణాటక రాష్ట్రాలకు బదలాయించాలని సుప్రీంకోర్టులో వివేకానందరెడ్డి కుమార్తె మొరపెట్టుకోవడం హత్య వెనుక సూత్రధారులు ఎవరో తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. జగన్ ఎన్ని కుతంత్రాలు పన్నినా యువగళం పాదయాత్ర ఆగదని స్పష్టం చేశారు. పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే సహించబోమని మండిపడ్డారు. పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే.. తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లోకేశ్ పాదయాత్రతో జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నాయకులకు ప్యాంట్లు తడిసిపోతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు విజ్జపు ప్రసాద్, రాజేష్‌బాబు, గంటా రవి, కోంద్రు శ్రీను, మైలపల్లి పైడిరాజు, కండువా ప్రకాష్, చినబాబు, మనోహర్, రమణ, కింగ్ శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి 70 ప్రత్యేక బస్సులు

### – సాధారణ ఛార్జీలు వసూలు
### – జిల్లా ప్రజారవాణాధికారి శ్రీనివాసరావు



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

ఈ నెల 18వ తేదీన శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామతీర్థం, పుణ్యగిరి పుణ్య క్షేత్రాలతో పాటు సన్యాసయ్యపాలెం క్షేత్రానికి ఆలయానికి 70 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించినట్లు జిల్లా ప్రజా రవాణాధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. విజయనగరం నుంచి రామతీర్థాలకు 40 బస్సులు, ఎస్.కోట నుంచి పుణ్యగిరికి 20 బస్సులు, ఎస్.కోట నుంచి సన్యాసయ్యపాలెంకు ఐదు బస్సులు నడుపుతామన్నారు. విజయనగరం నుంచి రామతీర్థాలకు, ఎస్.కోట నుంచి పుణ్యగిరికి, ఎస్.కోట నుంచి సన్యాసయ్యపాలెంకు సాధారణ చార్జీలను వసూలు చేస్తామన్నారు. ఈ ప్రత్యేక బస్సులు గత సంవత్సరం లాగే ప్రయాణీకుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి కూడా సాధారణ చార్జీలు వసూలు చేయాలని నిర్ణయించామన్నారు. విజయనగరం నుంచి రామతీర్థాలకు 25 రూపాయలు, శృంగరపు కోట పుణ్యగిరికి పది రూపాయలు, ఎస్.కోట నుంచి సన్యాసయ్యపాలెం క్షేత్రానికి 20 రూపాయలు, టిక్కెట్టు చార్జీలను వసూలు చేస్తామన్నారు. శివరాత్రిరోజున రాత్రంతా ఆయా పుణ్యక్షేత్రాలకు బస్సులు నడుపుతామన్నారు. ప్రయాణీకుల సంఖ్యను బట్టి అవసరమైతే బస్సుల సంఖ్యను పెంచుతామన్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం రామతీర్థం, పుణ్యగిరి క్షేత్రాల వద్ద ప్రయాణీకుల సేవా కేంద్రంతో పాటు మంచినీటి సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## మేడం గారూ మేడ దిగండి

### అందుబాటులో లేని ఎమ్మెల్యే
### పీయేలదే హడావుడి... పీసీలు ఇస్తే సమాచారం



విజయనగరం, ఫిబ్రవరి 14 (ప్రభాత వార్త) :

ఒక నాయకుడి అసలు రూపం తెలియాలంటే అధికారం ఇచ్చి చూడండి అన్నాడు అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్. మరి ఆయన అంతమాటన్న తరువాత దాన్ని ఫాలో కాకపోతే ఎలా అనుకున్నారో ఏమో... కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి కూడా తీరు పూర్తిగా మార్చేశారు. వాస్తవానికి పుష్ప శ్రీవాణి సొంత జిల్లా పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏజెన్సీ గ్రామం. మాజీ ఎమ్మెల్యే శత్రుచర్ల చంద్రశేఖరరాజు కుమారుడు పరీక్షిత్ రాజును పెళ్లాడారు. పెళ్లి అయ్యాక రాజకీయాల్లోకి వచ్చారో, రాజకీయం కోసం పెళ్లి చేసుకున్నారో తెలియదు కానీ, మొత్తానికి మేరంగి కోడలు అయ్యారు. అప్పటి పరిస్థితులు కలిసిరావడం, దివంగత చంద్రశేఖరరాజు పరిచయాలు, ఆశీస్సులతో 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందాక ఆమె రాజకీయ జీవితం కురుపాం నియోజకవర్గంలో మొదలైంది.

మొదట్లో ఎమ్మెల్యేగా గెలిచాక ప్రతిపక్ష ఎమ్మెల్యేగా శ్రీవాణి ప్రతి కార్యకర్తకు అందు బాటులో ఉండేవారు. సాధారణ ఆటో డ్రైవర్ కూడా అమ్మా, అక్కా అంటూ ఆమెతో మాట్లాడగలిగే పరిస్థితి ఉండేది. ఎవరైనా నేరుగా మేరంగిలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లే అవకాశం ఉండేది. చదువుకున్న మహిళ, అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరికీ ఆత్మీయురాలిగా మెలిగేవారు. స్థానికులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఎవరైనా సరే నేరుగా ఎమ్మెల్యేను కలవగలిగేవారు. మొత్తానికి ఆ టెర్మ్ అలా ముగియగా మళ్లీ 2019లో గెలవడంతో ఈసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పటికి మూడు సార్లు గెలిచిన సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్న దొరను కాదని జగన్ ఈ శ్రీవాణికి మంత్రి పదవితోబాటు ఏకంగా ఉపముఖ్యమంత్రిని చేశారు. దీంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది.

చుట్టూ మందీ మార్బలం, పీఏలు, పీఎస్లు, ఓఎస్డీలు, పరిచారికలు ఇలా బోలెడుమంది వచ్చిచేరారు. మంత్రిగా మారిన ఎమ్మెల్యేగారు మెల్లగా ప్రజలకు దూరమవడం మొదలైంది. అధికారం కోసం, బదిలీలు, పైరవీల కోసం వచ్చేవారు ఎక్కువైపోగా సాధారణ జనానికి ప్రవేశం కరువైంది. మేడంగారి ఇల్లు కాస్తా మేడగా మారింది. ఇన్నాళ్లూ ఒక కార్లో వెళ్లే ఎమ్మెల్యే వెంట కాన్వాయ్ పరుగులు తీసింది. కొన్నాళ్ల వైభవం నడిచింది. చిన్నా చితకా క్యాడర్‌కు మేడంగారి దర్శనమే కరువైంది. దానికితోడు భర్త పరీక్షిత్ రాజు దూకుడు అందరికీ తెలిసిందే. అందరికీ పరిచితమే.

రోజులెప్పుడూ ఒకేలా ఉండవు కాదా.. కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో పదవి పోయింది. అంతే... క్షణంలో మందీ మార్బలం, కాన్వాయ్, పీఏలు, పీఎస్లు అందరూ కనుమరుగయ్యారు. పరాభవం పేరుతో కొన్నాళ్ల మేడంగారు కార్యకర్తలకు, ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎన్నాళ్లని ఉంటారు.. మళ్లీ గడపగడపకు అంటూ మొక్కుబడిగా ప్రజల్లోకి వెళ్లడం తప్ప పెద్దగా కలిసింది లేదు. మంత్రిగా అనుభవించిన ప్రోటోకాల్స్, ఇతర హోదాల నుంచి ఇంకా బయటకు రావడానికి ఇష్టపడని ఎమ్మెల్యే ఇంకా అదే దర్పం కొనసాగిస్తున్నారు. మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి మాదిరిగా ఎవరుబడితే వాళ్లు వెళ్లి కలిసేందుకు అవకాశం లేకపోయింది. ఎవరు ఎంత దూరం నుంచి వచ్చి కలుస్తామన్నా లేదు.. మేడంగారు మేడమీదకు వెళ్లిపోయారు... సాయంత్రం వరకూ దిగరు అనే సమాధానంతో పీఏలు జనాన్ని తిప్పి పంపేస్తున్నారు. భార్యా భర్తలు వద్ద ఇద్దరేసి పీఏలు పని చేస్తుండగా వారిని ఏదైనా సమాచారం అడగాలన్నా 'మరి మాకేటి? అహ..మరి మాకేటీ' అంటున్నారు. దీంతో కార్యకర్తలు, అధికారులు అప్పుడప్పుడూ వారికి చిల్లరతో చల్లబరుస్తూ తమ పనులు పూర్తి చేసుకుంటు న్నారు. ఇక ప్రజలకు దూరమైన శ్రీవాణికి ఏకుమేకులా రాజకీయాల్లోకి వచ్చిన ఆడపడుచు పల్లవిరాజు టీడీపీ తరఫున జోరుగా జనాల్లో తిరుగుతున్నారు. టీడీపీ తరఫున ఆమె చేస్తున్న కార్యక్రమాలకు జనంలో స్పందన బాగానే వస్తోంది.

ఆ రోజులే వేరు..:

వాస్తవానికి తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచినపుడు శ్రీవాణి ఇమేజి బాగా పెరిగింది. జడ్పీ సమావేశాల్లో, బహిరంగన సభల్లో అధికార టీడీపీని తూర్పారబట్టడంలో ఎంతో ఉత్సాహంగా ఉంటూ యువతలో మంచి ఆదరణ పొందారు. ఏక్షణం ఎవరు వెళ్లినా కలిసేందుకు అవకాశం ఉండేది. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ముందుండే వారు. సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ స్థాయి నాయకులను పేరుపేరునా పిలిచి మాట్లాడేవారు. పార్టీ పరిస్థితిని, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకునేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. మేడం మారిపోయారు.. దొరకడం లేదు.. ఎప్పుడు వెళ్లాలి? ఎలా కలవాలి? ఏం చెప్పుకోవాలి అంటే సర్పంచులు, ఇతర కార్యకర్తలు మథన పడుతున్నారు. ఆనాటి శ్రీవాణి మళ్లీ వస్తే బాగుణ్ను, మా అందరి మధ్యా తిరుగాడితే బాగుణ్ను అని కార్యకర్తలు ప్రైవేటు చర్చల్లో వాపోతున్నారు.

## ఎల్లమాంబ సిరిమా తరలింపు



**గంట్యాడ, ఫిబ్రవరి 14 (ప్రభాత వార్త) :**
గంట్యాడ మండలం గింజేరు గ్రామంలో గుర్తించిన గంట్యాడ ఎల్లమాంబ సిరిమాను చెట్టుకు మంగళవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధ లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎలమాంబ సిరిమాను చెట్టు సేకరణ కోసం గన్ చేయడం నుంచి ఉత్స వ నిర్వాహకులు గ్రామ పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పలు వాహనాలలో గింజేరు గ్రామానికి చేరుకున్నారు. ముందుగా గింజేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజన్న సూరిబాబు ఉపసర్పంచ్ రాజాన కృష్ణ, సినిమాను వృక్ష దాతలు ఈడాకు రాంబాబు, తౌడు కుటుంబీకులు సిరిమాను చెట్టుకు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గ్రామానికి చెందిన భక్తులు సిరి మాను చెట్టుకు పూజలు జరిపారు. డప్పు వాయిద్యాలు మేళతాళాలతో భక్తుల శరణు ఘోష నడుమ గంట్యాడ ఎల్లమాంబ ఆలయ పూజారి గింజలు గ్రామాల్లోని సినిమాని చెట్టు వద్దకు చేరుకున్నారు. అనంతరం సిరిమాను చెట్టుపై గొడ్డలితో తొలి వేటిని వేశారు. అనంతరం సిరి మాలకు చెట్టును సేకరించారు. ఈ కార్యక్రమంలో గంచాడ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ఉత్స వ నిర్వాహకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సిరిమాను చెట్టు సేకరణకు గంచాడ నుంచి వచ్చిన భక్తులందరికీ వృక్ష దాతలు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.తత

## క్యాన్సర్‌పై అవగాహనా ర్యాలీ



**కురుపాం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్యసిబ్బంది విద్యార్థులతో సైకిల్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. హెల్త్ మేళా సందర్భంగా పిహెచ్‌సి మాదలింగి, రావాడ రామ భద్రపురం ఆధ్వర్యంలో కురుపాం లో క్యాన్సర్‌పై అవగాహన పరుస్తూ విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాదలింగి, డాక్టర్ ఎస్ సుప్రియ, రావాడ రామభద్రపురం డాక్టర్ పి శ్రావణ్ కుమార్ కురుపాం జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం టి.శంకర్రావు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


## సైకిల్ వినియోగంతో మంచి ఆరోగ్యం

### – నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల మెరుగైన ఆరోగ్యం సాధించవచ్చని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయితీ అర్బన్ పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ బి.రవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం జరజాపుపేటలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో సైకిల్ ఫర్ హెల్త్ ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని వైస్ చైర్మన్ సముద్రపు రామారావు లాంఛనంగా ప్రారంబించి అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా రామారావు మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్‌తో కూడిన ద్విచక్రవాహనాలను వినియోగించడం వల్ల వాతావరణం కాలుష్యమవుతుందని, తద్వారా మనకే అనారోగ్యం సంభివించే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం చేయడం వల్ల మంచి ఆరోగ్యం సిద్దిస్తుందని, వాతావరణ కాలుష్య కారకాలు తగ్గుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.రవీంద్రతో పాటు గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి,కనకల హైమావతి, నల్లి శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. రాధాకృష్ణ,వ్యాయామ ఉపాధ్యాయుడు నడిపేన సూర్యనారాయణ, ఎఎన్ఎం మంగమ్మ, ఆశ వర్కర్లు, పిహెచ్‌సి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏనుగులు దాడిలో వృద్ధుడు మృతి



**బలిజిపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
బలిజపేట మండలకేంద్రానికి ఆనుకుని ఉన్న శివరాంపురం పంచాయితీ పరిధిలో ఉన్న చెల్లింపేట గ్రామంకు చెందిన అడపా దేశినాయుడు (70) మంగళవారం ఉదయం శివారు పోలాల్లో కాలకృత్యాలు తీర్చుకొవడానికి 6 గంటల ప్రాంతంలో వెళ్లాడు అక్కడ పొదలుచాటున ఉన్న ఏనుగులు గుంపు గమనించి తన చేతిలో ఉన్న చిన్న కర్రతో కోట్టడంతో ఒక ఏనుగు తొండంతో లాగి నేలపై పడేసింది. కాళ్లతో నలిపేసింది. దీంతో దేశినాయుడు అక్కడక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న బలిజిపేట పోలీసులు కేసు నమోదు చేసి మృతి దేహాన్ని పార్వతీపురం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో భయభ్రాంతులు చెందుతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని రైతులు, విద్యార్థులు దారిని పోవడానికి, పోలాలకు వెళ్ళడానికి భయపడుతున్నారు. రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం ఏమి చేస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఒక ట్రాక్టర్‌ను ఏనుగులు దాడికి బలైన విషయం మరవకు ముందే మరొక సంఘటన చోటుచేసుకోవడంపై ఆందోళ వ్యక్తమవుతుంది.

## పారిశుధ్య గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కరించాలి



**గుర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు కోరారు. ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎంపిడిఒ కల్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న కార్మికులకు మీరు అసెంబ్లీలో చెప్పిన ప్రకారం 18 వేలు వేతనం పెంచకపోతే ప్రత్యక్ష పోరాటం తప్పదని హెచ్చరించారు. పెండింగులో ఉన్న జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరం అయ్యేవరకు గ్రీన్ అంబాసిడర్ కార్మికులందరికి ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు. కరోనలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి పనులు చేశారన్నారు. సబ్బులు, కొబ్బరి నూనె, ఏడాదికి 3 జతల బట్టలు, బూట్లు, గ్లౌజ్ లు ఇవ్వకపోతే వారికి వచ్చే జబ్బులకు.ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మండల అధ్యక్షుడు దాసరి పూడయ్యా, కార్యదర్శి బొత్స పోలిరాజు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం తప్పనిసరి



**వీరఘట్టం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**
ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ సైకిల్ తొక్కాలనీ, తద్వారా శారీరక వ్యాయామం చేకూరుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరి అన్నారు. ఆయుస్మాన్ భారత్‌లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ ర్యాలీలో భాగంగా మంగళవారం మండల కేంద్రం వీరఘట్టంలో సైకిల్ ర్యాలీతో పాటు సాధారణ ర్యాలీని నిర్వహించారు. స్థానిక పిహెచ్‌సి నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా ర్యాలీని నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులైన హైపర్ టెన్షన్, షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంటాయని, అలాగే క్యాన్సర్ రాకుండా నియంత్రిస్తుందన్నారు. కనుక ప్రతీ ఒక్కరూ వ్యాయామం చేయాలనీ తద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి, పిహెచ్ఎన్ పార్వతి, హెచ్.వి.సరోజనమ్మ, ఓ.శాంతికుమారి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ నాడు నేడు పనులు పరిశీలన

**రేగిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
మండలంలో గల కోడిస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అమలు జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులను, సమగ్ర శిక్ష జేఈ వై.దాలయ్యతో కలిసి మండల విద్యాశాఖ అధికారి ఎం.వరప్రసాదరావు పరిశీలించారు. పేరెంట్ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నాడునేడు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో అమలు జరుగుతున్న జగనన్న గోరుముద్దను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.

## యశస్వినిపై అట్రాసిటీ కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నాం

### – జనసేన నాయకులు గురాన అయ్యలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
బొగ్గుల దిబ్బ వద్ద నివాసముంటున్న నిరుపేదల ఇళ్ల తొలగింపును నిరసిస్తూ, బాధితుల తరుపున ప్రశ్నించినందుకు పాలవలస యశస్వినిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడాన్ని జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని గురాన అయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే ఆమెపై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ ఇలా తప్పుడు కేసు పెట్టడం దుర దృష్టకరమన్నారు. ఇలాంటి సంస్కృతి రాజకీయాల్లో శ్రేయస్కరం కాదన్నారు. కేసులకు తమ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు. న్యాయపరంగా కేసులను ఎదుర్కొంటామన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

### – నగర తెలుగు మహిళాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని నగర తెలుగు మహిళాధ్యక్షురాలు కొర్నాన రాజ్యలక్ష్మి అన్నారు. 39వ డివిజన్‌లో గౌతమినగర్‌లో మంగళవారం ఇదేంఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, బడుగు, బలహీన వర్గాలకు టీడీపీ మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాలు దివాళా తీస్తున్నాయని, ప్రజలు నిస్తేజంలో ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్షుడు కె.హరిప్రసాద్‌రాజు, డివిజన్ కార్యదర్శి పి.రాజినాయుడు, పార్టీ నాయకులు నమ్మి చిట్టిబాబు, లక్ష్మీపతిరాజు, వెంకటరావు, టి.వాసు తదితరులు పాల్గొన్నారు.

## దంత సంరక్షణపై అవగాహన పెంచుకోవాలి

### నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
శారీరక ఆరోగ్యానికి దంత సంరక్షణ ఎంతో అవసరమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. 11వ డివిజన్‌లో నగరపాలక సంస్థ పాఠశాల ఆవరణలో మంగళవారం ఇండియన్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ బాలాజీ మురపాల నేతృత్వంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మేయర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో దంత పరిరక్షణ ఎంతో ముఖ్యమైన అంశమన్నారు. దంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటామని చెప్పారు. అనేక రోగాలకు దంతాలు పరిశుభ్రంగా లేకపోవడమేనని ఆమె తెలిపారు. డాక్టర్ బాలాజీ మురపాల మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో గుట్కా, పాన్ వంటివి ఎక్కువగా వినియోగిస్తున్నారని అందువల్ల నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ ప్రమాదంలో వైసీపీ నాయకుడు వెంపడాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవయ్య జీవితం నేటితరానికి ఆదర్శం




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్య మంత్రి దామోదర్ సంజీవయ్య జీవితాన్ని నేటితరం రాజకీయనాయకులు ఆదర్శంగా తీసుకోవాలని అంబేడ్కర్ అందరివాడు సాదన సమితి ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బొంగభానుమూర్తి అన్నారు. సంజీవయ్య 102 జయంతి కార్యక్రమం కొత్తపేట వాటర్‌ట్యాంకు, ఏనుగురాయ కాలనీ, బొంగవీధి వద్ద అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భాను మూర్తి మాట్లాడుతూ దామోదర్ సంజీవయ్య దళిత ముఖ్యమంత్రి అయినప్పటికీ బీసీలు, మైనారిటీల కోసం అనేక చట్టాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాన సంతోష్, తెలుగు రాంబాబు, పొట్నూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం ప్రశాంతమైన జిల్లా : డిఐజి




**బొబ్బిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
విజయనగరంప్రశాంతమైన జిల్లా అని డిఐజి రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక డిఎస్పీ ఆఫీసుకు ప్రరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విజయనగరం జిల్లాలలో మావో యిస్టు ప్రభావం అంతగా లేదన్నారు. ఇక్కడ సిబ్బంది సక్రమంగా పనిచేస్తున్నారని అన్నారు.నేరాలు అదుపులో ఉన్నాయన్నారు. గంజాయి ఒడిసా నుంచి వస్తుంది.దానికి అదుపు చేయడానికి ప్రత్యేక నిఘా పెంచామన్నారు. ట్రాఫిక్‌పై ప్రత్యేక డ్రైవ్ పెంచామన్నారు. ఎంఎల్‌సీ ఎన్నికలకు మా సిబ్బందిని అన్నివిధాలుగా సిద్దం చేస్తున్నామన్నారు.

## కోనూరులో రైసు మిల్లు యజమానిపై దర్యాప్తు



**గరివిడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
మండలంలోని కోనూరు శ్రీరామతులసి మోడరన్ రైస్‌మిల్లు యజమాని మీసాల సూర్య నారాయణ అక్రమాలు, అవినీతిపై గరివిడి మండల సిఎస్‌డిటి శోభారాణి మంగళవారం దర్యాప్తు నిర్వహించారు. కోనూరుకి చెందిన పదిమంది బాదితులు జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కి ఇటీవల ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలు మేరకు దర్యాప్తు అధికారిగా సిఎస్‌డిటి శోభారాణి కోనూరులో విచారణ చేపట్టారు. రైస్‌మిల్లు యజమానిపై ఫిర్యాదు ఇచ్చిన మీసాల నారాయణ రావు, ముల్లు కృష్ణమూర్తి, ముద్దాడ సూర్య నారాయణ, మజ్జి రమణ, ప్రసాద్, నాగేశ్వరరావు, ఎన్.సామాలి, బంగారి, వరహాలు, రాము నాయుడులతో వేర్వేరుగా లిఖిత పూర్వకంగా వారి నుంచి వివరాలు సేకరించారు. దర్యాప్తు అంశాలు తహశీల్దార్, ఇతర ఉన్నతాదికారులకు నివేదిస్తానని దర్యాప్తు అధికారి శోభారాణి వెళ్ళడించారు. దర్యాప్తు సమయంలో సర్పంచ్ బూడి శ్రీరాములునాయుడు, గ్రామస్తులు ఉన్నారు.

## ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



### సబ్ కలెక్టర్ నూరల్ కమర్

**పాలకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిరుపేదలకు ఇళ్లనిర్మాణాలకు అన్ని మౌళికసదుపాయాల కల్పనతో గృహాలు మంజూరు చేసిందని రానున్న ఉగాది నాటికి ప్రతి ఒక్క లబ్దిదారుడు గృహనిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేయాలని పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ కోరారు. మంగళవారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో హౌసింగ్ లబ్దిదారులు, సిబ్బంది, వార్డు సెక్రటరీలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. లబ్దిదారులంతా స్లాబులు, ప్లాస్టింగ్‌లు, కిటికీలు తదితర పనులు పూర్తి చేయాలన్నారు. లబ్దిదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయని, కేవలం చివరి దశలో పదివేలు ఖర్చుతో మిగిలిన గృహ నిర్మాణ పనిని పూర్తి చేస్తే ముప్పై వేల రూపాయల లబ్దిదారుని అకౌంట్‌లో జమవుతాయన్నారు. జగనన్న కలలను సాకారం చేసేందుకు లబ్దిదారులు కృషిచేయాలన్నారు. ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న లబ్దిదారులకు సిమెంట్, స్టీల్, ఇసుక అందించాలన్నారు. గృహనిర్మాన ఇసబ్బంది, సెక్రటరీలు కూడా నబద్దతో పనిచేసి నిర్మాణాలు వేగవంతానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు, హౌసింగ్ డిఇఇ, ఎఇలు, సచివాల సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## శంబర జాతరకు పోటెత్తిన భక్తజనం



**మక్కువ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
శంబర పోలమాంబ అమ్మవారి 4వ వారం జాతర భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. వనంగుడి చదురు గుడి వద్ద అమ్మవారిని దర్శించు కొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా చేశారు. సాలూరు సీఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రతిష్ట బందోబస్తును నిర్వహించారు. భక్తులకు అవసరమైన లడ్డు, పులిహార ప్రసాదాలు దేవదాయ శాఖ సిద్ధం చేశారు.

## వైభవంగా రావాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం



**వేపాడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
వేపాడ మండలం చినగుడిపాల పంచాయితీ శివారు బోజంకివానిపాలెం గ్రామంలో మంగళవారం సర్పంచ్ బోజంకి రామునాయుడు ఆధ్వర్యంలో శ్రీ రావాలమ్మ తల్లి గ్రామ దేవత తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామస్తులు ఉదయం నుండి పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహిళల కోలాటం, డాన్స్ బేబీ డాన్స్ వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు పరిసర గ్రామాల ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి.

## జగన్ పాలనపై కుటుంబ సభ్యులకే నమ్మకం లేదు



**చీపురుపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనపై సొంత కుటుంబ సభ్యులకు సైతం నమ్మకం కలగలేదని చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కిమిడి నాగార్జున విమర్శించారు. వివేకానంద రెడ్డిని హత్య చేసిన నిందితులను పట్టుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర గోడ పత్రిక, పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ మాజీ మంత్రి వివేకానంద రెడ్డి 2019 మార్చి 15 రాత్రి 1గంట నుండి 3గంటల మధ్య అతి కిరాతకంగా హత్య జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న వివేకానందరెడ్డితో బలవంతంగా తన డ్రైవర్ ప్రసాద్ చంపబోయాడని ఉత్తరం రాయించి, సంతకం పెట్టించారని ఆ తర్వాత బెడ్ రూమ్ నుండి బాత్రూం వరకు లాక్కెళ్ళి కిరాతకంగా హతమార్చారని సాక్షులు చెప్పిన విషయాన్ని ఆయన వివరించారు. జగన్ ప్రభుత్వం దోషులను ఎందుకు పట్టుకోలేకపోతున్నారో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెల్లెలు సునీత, తన తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చేదిస్తారని నమ్మకంలేక, సుప్రీంకోర్టు ద్వారా పక్క రాష్ట్రానికి కేసును బదిలీ చేసుకున్నారన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే జగన్ ప్రభుత్వంపై సొంత చెల్లెలకు ఉన్న నమ్మకం ఏంటో అర్థం అవుతుందిని అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కు కడప ఎంపీ సీటే ప్రధాన కారణం అని సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసినట్టు గుర్తు చేశారు.

## ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్‌ను ధరించాలని మండల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజేష్ అన్నారు. మండల పరిధిలోని ఐటీడీఏ పార్క్ సమీపంలో మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు మేరకు వాహనాలు తనిఖీలు చేపట్టడంతో పాటు హెల్మెట్ వాడకంపై ద్విచక్రవాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా వాహనాలు నడుపుతున్న సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యం నుంచే దేశభక్తి పాఠాలు నేర్పాలి

### వాట్ సేవా సంస్థ అధ్యక్షుడు నేటిపల్లి పృధ్వీ



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
బాల్యం నుంచి దేశభక్తి పాఠాలు నేర్పాలని వాట్ సేవా సంస్థ అధ్యక్షుడు నేటిపల్లి పృధ్వీ అన్నారు. బాల్యం నుంచి దేశభక్తి భావాలను విద్యార్థుల్లో కల్పించడం వల్ల యుక్తవయస్సు వచ్చేసరికి వారిలో దేశాభిమానం కలుగుతుందన్నారు. నగరంలోని పోలీస్‌బ్యారెక్స్ ఆవరణలో సర్దార్ వల్లబాయ్‌పటేల్ విగ్రహం ఆవరణలో పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవలో యువత ముందుండాలని కోరారు. కార్యక్రమంలో మద్దిల సోంబాబు, దువ్వాన కుమారస్వామి, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరిడిమాంబ తీర్థంలో ఎడ్లబండి పోటీలు



**కొత్తవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
మండలంలో చిన్నిపాలెం గ్రామంలో మరిడిమాంబ తీర్థం గ్రామ సర్పంచ్ రంగుడు అధ్వర్యంలో ఘనంగా జరిగింది ,మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి దూపదీ నైవేద్యాలు జరిగాయి ,సాయింత్రం 4 గంటలకు సూమారు 10 జతల ఎడ్ల బండ్లు పోటీలలో పాల్గొన్నాయి,అందులో కొత్తవలస మండలం ,తుమికాపల్లి గ్రామానికి చెందినజయదర్సి ని ఎ డ్లకు మోదటి బహుమతి 10వేలు రూపాయలు,, రెండవ బహుమతి,కలగాడ రామారావు ఎడ్లు 8వేలు, మూడవ బహుమతి,బొనంగి మోదమాంభ 6వేలు, నాల్గవ బహుమతి,కగాడ రామునాయుడు, 4వేలు, ఐదువ బహుమతి,బొంగి ముత్య మాంబ 3వేలు, ఆరవ బహుమతి బోనంగి పైడిమాంబ 2వేలు , ఏడవ బహుమతి వేయ్యి రూపాయలు గెలుచుకున్నాయి, ఈ ఏడాది ఎన్నడూ లేనివిధంగా సర్పంచ్ అధ్వర్యంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు, అందరి సహకారంతో ఆర్థిక సహాయం తో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## జీవో నెంబర్ 1 వెనుక్కి తీసుకోవాలి



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం సభలు, సమావేశాలు, ప్రదర్శనలను నిషేధిస్తూ తెచ్చిన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని నవయువసమాఖ్య (ఎన్‌వైఎస్) జిల్లా అధ్యక్షుడు మద్ది అప్పలరాజు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌వైఎస్ కార్యాలయంలో మంగళవారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ బ్రిటీషు సామ్రాజ్యవాదుల నాటి పోలీసు చట్టం 1861 కింద ఈ జీవోను ప్రభుత్వం తెచ్చిందని, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు ఈ జీవో ద్వారా ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. రాజ్యాంగం 19బి ప్రకారం సభలు, ర్యాలీలు జరుపుకునే హక్కు ప్రజలకున్నప్పటికీ పోలీస్‌చట్టం సెక్షన్ 30ని అనుసరించి ప్రజా నిరసనలను ఉక్కుపాదంతో అణచి వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, కార్పొరేట్ సంస్థలకు సంపదలను దోచుపెట్టే విధానాలను ప్రశ్నించకుండా గొంతు నులిమివేయడానికి తెచ్చిన ఈ ప్రజావ్యతిరేక జీవోను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.గిరి ప్రసాద్, కె.శ్రీనివాసరావు, కె.బాస్కరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఆర్‌ఆర్..పై జోనాథన్ మేజర్స్ ప్రశంసల జల్లు

ఆర్‌ఆర్‌ఆర్ సినిమా గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మన తెలుగుసినిమా ఖ్యాతిని శిఖరంపై కూర్చొబెట్టి భారతీయ సినిమా సత్తా ఏంతో ప్రపంచానికి చాటి చెప్పింది.. యాంట్మ్ -మ్యాన్ అండ్ వాస్ప్: కా ్వంటుమానియాలో సూపర్‌విలన్ కాంగ్ ది కాంకరన్ పాత్రను పోషించబో తున్న ప్రతిభావంతుడైన నటుడు జోనాథన్ మేజర్స్. భారతీయచిత్రాల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.. ఇటీవల ఇండియన్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోనాథన్ తాను



భారతీయ సినిమాకు అభిమానినని , బ్లాక్‌బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ చూశానని పేర్కొన్నారు. అతను ఆర్‌ఆర్‌ఆర్ చూశారా, అని అడిగినపుడు ఎస్ఎస్ రాజమౌళి చిత్రమైన ఆర్‌ఆర్‌ఆర్ కాంగ్ ది కాంకరన్ దృష్టిని జయించిందని చెప్పటం విశేషం.. నేను ఆర్‌ఆర్‌ఆర్ సినిమానుచాలాసార్లుచూశానని, ఈ సినిమాను మూడు గంటలపాటు ఆస్వాదించగలిగానని అన్నారు. ఇద్దరు నటులను తెరపై చూడటం నాకు చాలా నచ్చిందన్నారు. చివరిగా ఇంకా అద్భుమతైన భారతీయ సినిమాలను చూడటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. జోనాథన్ మేజర్స్ చేసిన ఈ పత్రకటన ప్రపంచస్థాయిలోభారతీయ సినిమాకు గౌరవాన్ని, ప్రజాదరణను పెంచుతుందనటానికి నిదర్శనం.. మార్వెల్ స్టూడియోస్ ఇండియా ఫిబ్రవరి17న ఆంగ్లం, హింఈ, తమిళ, తెలుగు భాషల్లో యాంట్-మ్యాన్ మరియు ది వాస్ప్: క్వాంటుమేనియా యాస్ ఎపిక్ , సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్‌ను విడుదల చేయనుంది.

# మంచు లక్ష్మీ ప్రసన్న 'అగ్నినక్షత్రం'



మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీ ప్రసన్న కలిసి నటించినతొలి చిత్రం 'అగ్నినక్షత్రం'.. వంశీకృష్ణ దర్శకత్వం వహిం చారు. లక్ష్మి ప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మి నిర్మించిన ఈసినిమా గ్లింప్స్ వాలంటైన్స్ డే సందర ్భంగా నటుడు రానా రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించనున్నారు. ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిక్, యువ హీరో విశ్వంత్, చైత్ర శ్లుతోపాటు భారీ తారాగణంతో ఈసినిమా తెరకెక్కుతోంది.. వంశీకృష్ణ దర్శ కత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. గోకుల్ భారతి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మధు రెడ్డి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

# 'మెన్ టూ'ను తప్పకుండా ఆదరిస్తారు

## -టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శర్వానంద్

నరేష్ అగస్త్య బ్రహ్మాజీ , హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం మెన్ టూ.. లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా హీరో శర్వానంద్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రొడ్యూసర్ హీరో మౌర్యకి కంగ్రాట్యులేషన్స్ అన్నారు. రణరంగం సినిమాలోఇద్దరం కలిసినటించామని అన్నారు. ప్రతి స్టెప్



నాకు చెప్పేవాడని అన్నారు. తను ప్రొడ్యూస్ చేస్తున్నానని చెప్పినుడు ఎందుకు ప్రొడక్షన్ అని అన్నానని, అతను స్క్రిప్టు నచ్చి సినిమా చేశాడని అన్నారు. యంగ్‌స్టర్స్ కొత్తగా ఇలా చేస్తుంటే బాగా అన్పించిందన్నారు. మేం ప్యాషన్‌తోనమ్మకంతో, ఆశతో సినిమాచేస్తామని అన్నారు. పదేళ్ల క్రితం మేం ఈపనిచేశామన్నారు. మౌర్య తండ్రి కూడచాలా హెల్ప్ చేశారన్నారు. ఈసినిమా పెద్ద సక్సెస్‌కావాలని అన్నారు. మంచి సినిమాచేస్తే తప్పక అందరూ ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. దర్శకుడు సుధీర్‌వర్మ మాట్లాడుతూ, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. నాకు స్టోరీ తెలుసు, మౌర్య సినిమా కూడ చూపించాడని అన్నారు. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమం లో డైరెక్టర్ శరణ్ కొప్పిశెట్టి, నటుడు బ్రహ్మాజీ,చిత్ర దర్శకుడు శ్రీకాంత్‌జి.రెడ్డి, నిర్మాత మౌర్య సిద్ధవరం, హీరో నరేష్ అగస్త్య, కౌశిక్ ఘంటసాల, రైటర్ రాకేందు మౌళి తదితరులు నటించారు.

# న్యూఏజ్ లవ్‌స్టోరీ 'తెలుసా మనసా'



కేరింత ఫేం పార్వతీశం, జష్విక జంటగా నటిస్తున్నచిత్రం తెలుసా మనసా.. న్యూ ఏజ్ ప్లాటోనిక్ లవ్ స్టోరీగా ఈచిత్రాన్ని శ్రీ బాలా జీ పిక్చర్స్ బ్యానర్‌పై వర్షా ముందడాడ, మాధవి నిర్మించారు. వైభవం దర్శకుడు. పార్వతీ శం పల్లెటూరిలో బెలూన్స్ అమ్ముకునే కుర్రాడు మల్లిబాబు పాత్రలో నటించారు. హెల్త్ అసిస్టెంట్ సుజాత పాత్రలో జష్విక నటించింది.. వారిద్దరికీ ఒకరంటే ఒకరికి చెప్పలేనంత ప్రేమ ఉంటుంది.. కానీ దాన్ని బయటకు చెప్పుకోలేరు. మరీ ముఖ్ యంగా మల్లిబాబు అయితే పలు సందర్భాల్లో సుజాతకు తన ప్రేమను చెప్పటానికి ప్రయత్నించి చెప్పలేక పోతాడు.. అయితే ఇద్దరూ అనుకోని కారణాలతో దూరమవుతారు. మరి వాళ్లిద్దరూ కలుసుకున్నారా? లేదా అనేది సినిమా కథాంశంగాచెప్పారు. మంగళవారం సినిమా నుంచి మనసు మనసుతో. అనే మెలోడీ సాంగ్‌ను విడు దల చేశారు. వాల్తేరు వీరయ్యతో సెన్సే షనల్‌హిట్ కొట్టి దర్శకుడు బాబీ కొల్లి ఈపాటను విడుదల చేశారు. సినిమా మంచి విజయం సాధించాలని చిత్రయూనిట్‌ను అభినం దించారు.. నేషనల్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్ సంగీతం అందించారు. మరోసారి ఈ పాటలో ఆయన తనదైన మార్క్‌చూపించారు. వాలెంటైన్స్ డే సందర్భం గా నిజమైన ప్రేమలోని లోతును ఆవిష్క రించేలా. హృదయానికి హత్తుకునేలా మనసు మనసుతో. పాట ఉంది.. వనమాలి రాసిన ఈ పాటను శ్రీకృష్ణ అద్భుతంగా ఆలపించారు. ప్రసాద్ ఈదర సినిమాటోగ్రఫీ అందించారు. వైభవ్ ఈచిత్రాన్ని న్యూఏజ్ లవ్‌స్టోరీగా అద్భుతంగా మలుస్తున్నారు. త్వరలోనేమరిన్ని వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



# ప్రస్తుతానికి ప్రేమకు చోటులేదు

ప్రేమికుల దినోత్స వం సందర్భంగా మనసులోని భావాలను ప్రేమికులు బయటపెడతారనే సంగతి తెలిసిందే.. ప్రేమగురించి అందులోని మాధుర్యం గురించి ఎవరికి తెలిసిందివారు చెప్పు కొచ్చారు. తాజాగా బుట్టుబొమ్మ పూజాహెగ్డే కూడ ప్రేమికుల రోజున తన మనసులోని మాటల ను పంచుకుంది.. 'నేను తొలిసారిగా ప్రేమలో పడింది మా అమ్మ, నాన్నలతోనే. వాళ్లది ఎంతో స్వచ్ఛమైన ప్రేమ అది.. అలాంటి ప్రేమ అందించటం కేవలం తల్లిదండ్రులకే సాధ్యం. ఆ ప్రేమని ఎప్ప టికీ మర్చిపోలేను.. జీవితాంతం కొనసాగే గొప్ప ప్రేమ అది.. మధ్యలోఎన్నిరకాల ప్రేమ లు పుట్టుకొచ్చినా? అవి కలకాలం ఉంటాయని నమ్మను. ఇక నామొదటి క్రష్ నా స్కూల్ టీచర్‌పై ఉండేది. అతనెవరు? అనేది మాత్రం నేను చెప్పను. అని పేర్కొంది. అపుడలా జరిగిపోయింది అందే.. ప్రస్తుతానికి నా జీవితంలో మరే ప్రేమకు చోటు లేదు. నా దృష్టి అంతా సినిమాలపైనే ఉంది. ఈరంగంలో నేను సాధించాల్సి ంది చాలా ఉంది.. నటిగా నా ప్రయాణం ఇపుడే మొదలైంది.. చాలా హైట్స్ చేరుకో వాల్సి ఉంది.. ప్రేమ కోసం సమయం కేటాయించేంత ఆసక్తి కూడ లేదు ..అని పూజా వెల్లడించింది.

# వాలెంటైన్స్‌డే కానుకగా సాంగ్

లవ్ సాంగ్స్, అందునా మెలోడి ట్యూన్స్ ప్రేక్షకలోకానికి ఇట్టే నచ్చేస్తుంటాయి. అలాంటి చ క్కటి మెలోడీ గీతాలతో మంచి ప్రేమకథతో ఓ సాధియా అనే మూవీప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసినిమాకు దర్శక,నిర్మాతలిద్దరూ మహిళలే కావటం విశేషం.. తన్విక జశ్విక క్రియేషన్స్ బ్యానర్‌పై చందనకట్టా ఓ సాధియా అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దివా ్య భావన దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ప్రమోషన్స్‌లోభాగంగా తాజాగా స్టార్ డైరెక్టర్ క్రిష్ చేతులమీదుగా ఈసినిమా లోని వెళ్లిపోయే.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. వెళ్లిపోయే.. పాపా వెళ్లిపోయే.. అంటూ సాగే ఈ



బ్రేకప్ సాంగ్‌లో యూత్ ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి.. భాస్కరభట్ల రాసిన పదాల కూర్పులోనిజమైన ప్రేమికుడి భావాలు మనసుకు హత్తుకుంటున్నాయి. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. వినోద్‌కుమార్ అందించిన సంగీతం హైలెట్‌గా నిలిచింది.. ఈసాంగ్‌రిలీజ చేసిన క్రిష్.. ఓ సాధియా సినిమా యూనిట్ మొత్తానికి బెస్ట్ విషెస్ తెలిపారు. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఈసినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఓ సాధియా అంటూ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీతో రాబోతునన ఈసినిమాలో ఆర్యన్‌గౌర, మిష్టిచక్రవర్తి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్యన్‌గౌర, అంతకుముందు జీ జాంబీ అనే చిత్రం చేశారు ఇపుడు ఆయన హీరోగా రెండో సినిమాగా ఓ సాధియా రాబోతోంది. గతంలో పేమస్ రైటర్ విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్, మెలోడీ బ్రహ్మ మణిశర్మ చేతులమీదుగా విడుదల చేసిన ఓసాధియా టైటిల్ సాంగ్‌కు సోషల్‌మీడియాలో విశేషమైన స్పందన లభించింది.. అప్‌డేట్స్ ఈ సినిమాపై ఒరకమైన బజ్ క్రియేట్ చేశాయి. అతిత్వరలో ఈసినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించ నున్నారు.

# తండ్రి కాబోతున్న యువ హీరో



టాలీవుడ్ యంగ్ హీరో నవీన్‌చంద్ర తండ్రికాబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన తన భార్యతోకలిసి ఉన్న ఫొటోలను షేర్ చేసి సోషల్‌మీడియా వేదికగా అభిమాను లతోపంచుకున్నారు. వాలెంటైన్స్‌డే సందర్భంగా ఈవిషయాన్ని ఆయన వెల్లడించారు.. తమ ఆనందాన్ని అభిమానుల తో పంచుకున్నారు. ప్రేమికుల రోజుల తన భార్యతోకలిసి ఉన పలు ఫొటోలను అభిమానులతోషేర్ చేసుకున్నారు. బేబీ మూన్ మా చేతుల్లోకి నిన్ను తీసుకోవటానికి చాలా ఆత్రుతగా వేచిచూస్తున్నాం.. మేం తల్లిదండ్రులు కాబోతుండటం చాలా ఆనందంగా ఉంది. ఒర్మా ఐలవ్‌యూ 2023 లోకి స్వాగతం . హ్యాపీ వాలెంటైన్స్‌డే అంటూ నవీన్‌చంద్ర తన అభిమానులతో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఫొటోలు ఇపుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి..


# 'వినరో భాగ్యము..' అందర్నీ ఆకట్టుకునే సినిమా: నిర్మాత బన్నీవాసు

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక చిత్రాల నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం 'వినరో భాగ్యము విష్ణుకథ'.. సక్సెస్‌ఫుల్‌ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యువకథానాయకుడు కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈచిత్రంలో కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం నుంచి విడుదలైన సాంగ్స్, టీజర్‌కు అన్నిమంచి



అంచనాలను క్రియేట్ చేఊశాయి. అలాగే రీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈసినిమాపై మరింత అంచనాలను పెంచేసింది.. సెంటర్ నైబరింగ్ కాన్సప్ట్‌తో వస్తున్న ఈచిత్రంకోసం ప్రేక్షకులు ఎంత గానో ఎదురుచూస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతోంది..ఇక ప్రమోషన్స్‌లోభాగంగా చిత్ర యూనిట్ మంగళవారం మీడియాతో మాట్లాడింది.. ఇందులో భాగంగా సినిమా చాలా బాగా వచ్చిందని, ఈసినిమాలో ప్రేమ, కామెడీ, థ్రిల్లింగ్ ఇలా అన్ని అంశాలు మిళితమై ఉన్నాయని కేవలం, ఒక సెక్షన్ ఆడియెన్స్ మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ మూవీ ఆకట్టుకుంటుందని యూనిట్‌పేర్కొంది. అలాగే ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 16న నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వేడుకకు ముఖ్యఅతిథిగా అక్కినేని అఖిల్ హాజరుకానున్నారని యూనిట్ తెలిపింది.

# 'ఆపరేషన్ రావణ్'లో రాధికా శరత్‌కుమార్



'పలాస 1978' చిత్రంతో ప్రశంసలు అందుకున్న హీరో రక్షిత్ అట్లూరి కొత్తచిత్రం ఆపరేషన్ రావణ్.. ఫస్ట్‌లుక్ ఇటీవల విడుదలై ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. స్వాతిము త్యం, స్వాతికిరణం వంటి అత్యంత ప్రజాదరణ పొదిన చిత్రాల తర్వాత దర్శకుడు వెంకట సత్య చెప్పిన ఆపరేషన్ రావణ్ స్క్రిప్టు నచ్చి నటనకు ప్రాదాన్యత ఉన్న ఎంతో హృద్యమైన జీవిత పాత్రనుచేశానని సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ అన్నారు.. ఇవాళ జరిగిన క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడారు.. దర్శకుడి గురించి మాట్లాడుతూ, తొలి చిత్రం అయినప్పటికీ వెంకట సత్య నా పాత్రనుమలిచిన తీరు, చిత్రాన్నితీర్చిదిద్దన విధానం ఎంతో ఆకట్టుకుందన్నారు. తెలుగుతో పాటు ఏకకాలంలో తమిళంలో విడుదల అవుతున్న ఈచిత్రం లో పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. సుదాస్ మీడియా బ్యానర్‌పై ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్నారు. ఈ న్యూ ఏజ్ సస్పెన్స్, థ్రిల్లర్ ఆపరేషన్ రావణ్‌లో రక్షిత్ అట్లూరి సరసన సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అతి త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# రామ్ పోతినేని న్యూలుక్



టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఇటీవల 'దివారియర్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇపుడు టాలీవుడ్ మాస్ యాక్షన్ దర్శకుడు బోయ పాటి శ్రీను దర్శక త్వంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తు న్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఆయన ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమి చ్చారు. రామ్ లుక్ అద్భుతంగా ఉందంటూ చాలా మంది కామెంట్లు పెడుతున్నారు. మాస్ అవతార్‌లో గుబురు గడ్డ, మీసాలతో సూపర్‌స్టైలిష్ లుక్‌లోకన్పించా రాయన.. కాగా ఈలుక్ బోయపాటి శ్రీను చిత్రంలో నిదని తెలుస్తోంది.. రామ్ లేటెస్ట్ లుక్స్‌తో అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. కాగా ఈచిత్రంలో విలన్‌పాత్రలో యంగ్ హీరో ప్రిన్స్ నటించనున్నారు.. హీరో పాత్రకు తగ్గట్టుగా ఆయన పాత్ర కూడ ఉంటుం దని తెలుస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# శ్రీవిష్ణు 'సామజవరగమన' ఫస్ట్‌లుక్

వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నహీరో శ్రీవిష్ణు ప్రస్తుతం వివాహ భోజనంబు , ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న ఓ హోల్సమ్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈచిత్రం లో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. వాలెంటైన్స్‌డే సందర్భంగా సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. ఈచిత్రానికి సామజవరగమన అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ హిలేరియస్‌గా



ఉంది. శ్రీ విష్ణు చేతిలో వీణ పట్టుకుని కన్పించగా, వెన్నెల కిశోర్, నరేష్, శ్రీకాంత్ అయ్యంగార్ , రెబా మోనికా జాన్ సంగీత వాయిద్యంతో కట్టివేస్తున్నట్టు ఫస్ట్‌లుక్ నవ్వు లు పూయిం చింది.

ఫస్ట్‌లుక్ పోస్టర్ సామజవరగమన పూర్తిగా ఫన్ ఫీల్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్ అనే భావన కల్గిస్తోంది. భాను బోగవరపు కథను అందించారు. దర్శకుడు రామ్ అబ్బరాజు స్వయంగా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ చివరి దశలోఉంది.. ఈ ఏడాది వేసవిలో చిత్రాన్నివిడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు.

శ్రీకాకుళం వార్త



## అమరవీరులకు ఘన నివాళి



గార, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

2019లో ఇదేరోజు జరిగిన పుల్వామా టెర్రర్ సూసైడ్ అటాక్ సందర్భంగా 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు అశువులు బాసిన విషయం విధితమే. వారి ఆత్మశాంతికి కళింగపట్నం పోర్టు కె.మత్స్యలేశంలోని బుద్దా స్కూల్‌లో ఆ దినం బ్లాక్‌డే కింద ఎందుకు నిర్ణయించారో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ తర్వాత వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. పై కార్యక్రమంలో బద్దా ఎర్రన్న, సర్పంచ్ బి.లలిత, ప్రిన్సిపాల్ అర్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి దంపతులు

మందస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



శ్రీవాసుదేవ పెరుమాళ్ పుష్కర బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన సతీమణి శ్రీదేవితో కలిసి పాల్గొన్నారు. ముందుగా స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరిగిన శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఎంతో ఆనందంగా పాల్గొని నూతన వరుడైన శ్రీస్వామి వారికి కట్న కానుకలు సమర్పించి, పూలమాలలతో దంపతులిద్దరూ నృత్యం చేసి వధువరులైన దేవీ దేవతలు సమర్పించారు. కన్నుల పండువగా జరిగిన కళ్యాణ మహోత్సవ వేడుకలు తిలకించి అనంతరం పార్టీ నాయకులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు.

## లబ్బలో 'వైఎస్సార్ పొలంబడి'

కొత్తూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గిరిజన గ్రామమైన లబ్బలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ రైతులకు పన్నెండో వారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ఈ మేరకు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ రైతులకు ప్రకృతి వ్యవసాయ సంబంధిత అనేక అంశాలపై అవగాహన కలిగించారు. ప్రస్తుత కాలంలో భూమిలో రసాయనిక పురుగు మందులు వాడకం వలన భూమిసారం కోల్పోయిందన్న సంగతిని గుర్తు చేస్తూ దాని వలన రైతు పంట దిగుబడి తగ్గిపోయి నష్టపోతున్నారన్నారు. అలాగే రైతులు అనేక రకాల పురుగుమందులు పైరుపై ప్రయోగాలు చేయడం ద్వారా అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలను గుర్తు చేశారు. కావున వీటన్నింటికి నివారణ మార్గం ప్రకృతి వ్యవసాయం ఒక్కటే అన్నారు. నివారణకు కావల్సిన పరిజ్ఞానం పొలంబడి వలన మాత్రమే సాధ్యపడుతుందని ఎం.టి.సూర్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు సుధాకర్, నాలుగు మండలాలకు చెందిన యూనిట్ ఇన్‌చార్జ్‌లతో పాటు ఐసిఆర్‌పిలు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలపై సమావేశం

గార, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



వచ్చే నెలలో జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోర్డింగులను కప్పి వేయాలని గార ఎంపిడిఓ శిమ్మ రామ్మోహనరావు తెలిపారు. గారలో మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిటి ప్రసాద్, ఎస్సై మధుసూధనరావు, విఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : జెడ్పీటీసీ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి అన్నారు. సంతబొమ్మాళి మండలంలోని హనుమంతునాయుడుపేట పంచాయతీ, సీతారాంపురం గ్రామంలో కబడ్డీ పోటీలను వసంతరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు పక్కన పెట్టి క్రీడాస్పూర్తితో క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో కబడ్డీ కూడా ఆడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పాల మహేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల భాస్కరరావు, రెడ్డి కార్పోరేషన్ డైరెక్టర్ సుగ్గ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ సర్పంచ్ ధనుంజయరెడ్డి, సీరపు నర్సింహామూర్తి, గిన్ని ప్రకాష్, భద్రాచలం లోకేష్, రమణ, పరపటి శ్రీను, దల్లి రాజన్నరెడ్డి, గిన్ని కాంతారావు, రాము, కోచర్ల శంకరరెడ్డి, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు, టోర్నమెంట్ నిర్వాహకులు, సీతారామపురం యూత్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇన్‌చార్జ్‌గా పేడాడ సూరపునాయుడు

ఆమదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ సూరపునా యుడును బిజెపి ఎమ్మెల్సీ ఇన్‌చార్జ్‌గా నియ మిస్తూ రాష్ట్ర పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం నియోజ కవర్గంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధ వ్ అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి, నాయకులు రెడ్డి నారాయణరావు, సవ్వాన వెంకటేశ్వరరావు, నియోజకవర్గం మండలాధ్యక్షులు చింతాడ అప్పారావు, పిల్ల జగన్, వేల్పుల గోవిందరావు, లోలుగు సింహాచలం, తమ్మినేని మధుసూదనరావు, చిన్నబాబు, ఏకాంబేశ్వరరావు, గద్దయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎక్కడ ఆరోగ్యంగా ఉంటే అక్కడ సమాజం అభివృద్ధి చెందుతుంది

ఆమదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ప్రజలు ఎక్కడ ఆరోగ్యంగా ఉంటే అక్కడ సమాజం అభివృద్ధి చెందుతుందని తొగరాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మెట్ట స్రవంతి, పి.శ్రీనివాసరావు అన్నారు. వైద్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేన్సర్ వ్యాధి, దాని నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం తొగరాం ఉన్నత పాఠశాల విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో అదుపు తప్పిన ఆహార అలవాట్లు తగినంత వ్యాయామం లేకపోవడం వాతావరణ మార్పులు, రేడియేషన్ ప్రభావం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని అన్నారు. చాలా మంది పాన్‌పరాగ్, గుట్కా, ఖైనీ లాంటి నిషేధిత వస్తువులు వినియోగించడం మూలన కూడా వ్యాధుల బారిన పడుతున్నారని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరు మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని, సమయానికే ఆహారం తీసుకోవాలని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది టి.మల్లిబాబు, ఎస్.రమేష్, ఎస్.భాస్కరరావు, మెడికల్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## పాతపట్నం టీడీపీ టికెట్‌కై ఎంజీఆర్ సన్నాహాలు

పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం టీడీపీ టికెట్ వేటలో ఎంజీఆర్ తనదైన శైలీలో, ఎంజీఆర్ అభిమాన సంఘాలు పెంచుకుంటూ, ఎంజీఆర్ యువసేన ఏర్పాటు చేస్తూ, టీడీపీ, వైసీపీతో లోలోన మంతనాలు చేస్తూ మండలస్థాయి నాయకులకు, ఇప్పటి నుంచి కొందరితో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుని ఎన్నికల ముందు తన గూటికి తెప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఐదు మండలాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇప్పటికే కొందరు నాయకులతో మాట్లాడుతూ తనవైపు వస్తారని ధీమాగా ఉన్నారు. గ్రౌండ్‌లెవల్‌లో ఎంజీఆర్ బ్రాండ్ ఏర్పాటు చేసుకున్నారు. ఇదిలా ఉండగా టీడీపీ అధిష్టాన వర్గంతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటూ టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న నారా లోకేష్‌బాబు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఎప్పటికప్పుడు కలుస్తూ నియోజకవర్గ పరిస్థితులు పార్టీ పరిస్థితులు తెలియజేస్తూ టీడీపీ టిక్కెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ తన అనుచరుల వద్ద, అభిమానుల వద్ద వెల్లడిస్తున్నారు. ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రజల వద్ద బాహాటంగానే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుతో కలవడం చర్చనీయాంశంగా మారింది.

## ఆదెమ్మను పరామర్శించిన ఎంజీఆర్



పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలం యంబరం గ్రామానికి చెందిన పల్లె ఆదెమ్మకు ఇటీవలే ద్విచక్ర వాహన ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలతో బాధ పడుతున్న ఆదెమ్మకు శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లిపరామర్శించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు. అలాగే ఏ అవసరం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఎల్ఎన్‌పేట మండల నాయకులు వెలమల గోవిందరావు, కొవిలాకు కృష్ణమాచార్యులు, అంపిలి పోలినాయుడు, కొంచాల బాలకృష్ణ, మక్క రమణ, తదితరులు ఉన్నారు.

## మెట్టూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

కొత్తూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎత్తి చూపే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపడుతున్న సంగతి పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మెట్టూరు గ్రామ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలమట సాగర్ మెట్టూరు పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను సిఎం అసమర్ధ పాలన, అధిక ధరలు పెరిగి పేద ప్రజలకు నడ్డి విరిచే కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అధోగతి పట్టించిన తీరును ప్రజలకు వివరించినట్లు మండల దేశం నేతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ గెడ్డవలస కమలాకర్, బర్రి గోవింద, గేదెల సోమేశ్వరరావు, గేదెల ధర్మారావు, మునికోటి సీతారాం, రంగారావు, కుంచాల దాసు, రాజశేఖర్, పిండి అప్పన్న, గులివిందల మురళీ, సురేష్, బర్రి శేఖర్ రంగారావు, కర్రెన్న, సంతు, రాంబాబు, మంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

బూర్జ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న భయంకరమైన క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పావని కోరారు. జాతీయ క్యాన్సర్ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా కె.కె.రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. మద్యపానం, ధూమపానం, ఖైనీ, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ర్యాలీ సిహెచ్ఓ అప్పలస్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరికాన వెంకటశివసాయి సీతారామరాజు, హెచ్ఎం పద్మావతి, సిహెచ్ఓ అప్పలస్వామి, సూపర్‌వైజర్ తేజారావు, ఎఎంఎం ఆమని, లక్ష్మీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని, ప్రాణాపాయంలో ఉన్న వారిని రక్షించుకోవచ్చని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. మంగళవారం స్థానిక సత్యసాయి మందిరంలో సత్యసాయి సేవాసమితి వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళం రెడ్‌క్రాస్ వారు ఏర్పాటు చేసిన మెగారక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. శిబిరాలు ఏర్పాటు చేసిన దగ్గర యువకులు రక్తదానం చేయుటకు ముందుకు రావాలని ఆయన కోరారు. మొత్తం 35 మంది రక్తదానం చేయగా వారిలో 8 మంది మహిళలు, 27 మంది పురుషులు ఉన్నారు. రక్తదానం చేసిన వారికి రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులకు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బోయిన కృష్ణారావు, సకలాబత్తుల నాగేశ్వరరావు, సకలాబత్తుల ఆనంద్, కోరాడ ప్రతాప్, సకలాబత్తుల అనాదిగుప్తా, మద్దిగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా హాజరు కావాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు డిఆర్‌ఎం విశాఖపట్నం మరియు రైల్వే ఉన్నతాధికారులు ఇఎంయు ట్రైనులో బుధవారం ఉదయం హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌కు వస్తున్న నేపథ్యంలో పార్టీలకు అతీతంగా హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ పరిసర ప్రజలు, మండలంలోని ప్రజలు హాజరు కావాలని హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణ ఒక ప్రకటనలో కోరారు. వారు వచ్చి చేసిన అభివృద్ధి విషయమై కీలక ప్రకటనలు చేయనున్నారని అలాగే ప్రజలు కూడా సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని ఆమె కోరారు. కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె అన్నారు.

## జగన్ పేరు చెప్పుకుని గెలిచిన మీకు జగన్‌ను విమర్శించే హక్కు లేదు

పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి కలమట వెంకటరమణకు లేదని పాతపట్నం వైసీపీ శ్రేణులు వెల్లడించారు. ఇటీవల వివేక హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలమట వెంకటరమణ విమర్శించిన కారణంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాతపట్నం వైసీపీ శ్రేణులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి బొమ్మలు పెట్టుకుని ఎమ్మెల్యేగా గెలుపొందిన మీరు జగన్మోహన్‌రెడ్డికి విమర్శించే స్థాయి లేదని, డబ్బులకు అమ్ముడుపోయి పార్టీనీ వీడిన మీకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగు బుద్ధి చెప్తారని అన్నారు. అవినీతి రహితంగా, అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని విమర్శించిన మీరు నైతిక విలువలు కోల్పోయావని అన్నారు. మీరు ఎన్ని కుతంత్రాలు పన్నినా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి గెలిచి పాతపట్నంలో వైసీపీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, చేనేత సహకార సంఘం రాష్ట్ర డైరెక్టర్ మంచు చంద్రయ్య, పాతపట్నం మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, బోరుభద్ర సర్పంచ్ సవిరిగాన శ్రీనివాసరావు, ఎం.గణపతిరావు, మాస్టర్ బూరగాం సర్పంచ్ ప్రహ్లాద పొల్లాయి, తిడ్డిమి సర్పంచ్‌తూలుగు ప్రవీణ్‌నాయుడు, ఎం.తాతయ్య, నీలమణి దుర్గ ఆలయ కమిటీ సభ్యులు పద్ద నేతాజీ, బెజ్జిపల్లి శ్రీధర్, కంటుబోతు గోపి, పెద్దింటి నాగేష్, వంశి, ప్రదీప్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## కాపుగోదాయవలసలో జ్యోతిర్లింగ తిరువీధి


సంతబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కాపు గోదాయవలస గ్రామంలో మంగళవారం జ్యోతిర్లింగ తిరువీధి కార్యక్రమం జరిగింది. శివ సన్నిధి ఆలయంలో ప్రతిష్ట చేయనున్న జ్యోతిర్లింగం గ్రామంలో తిరువీధి నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతి, అఘోర వేషధారణ, నృత్యాలు బాగా ఆకట్టుకున్నాయి. వేద పండితులు సుసరాపు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కుత్తుము శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామపెద్దలు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాత్రివేళ పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## వైభవంగా అభయాంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవం

సారవకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సారవకోట మండలం రామచంద్రాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. గొంటు వెంకటరమణ హేమలత దంపతులు మరియు గ్రామస్తులు సంయుక్తంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం ఉత్సవ విగ్రహాలను ఊరేగించి పూజలు జరిపారు. మహిళలు కలశలతో ఆంజనేయస్వామి విగ్రహానికి అభిషేకాలు చేశారు. గ్రామ పురోహితులు మరియు ఇతర గ్రామాల పురోహితులు ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పరిహారం ఇవ్వకపోతే ధర్నా చేస్తాం

ఆమదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



బాధిత కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం ఇవ్వకపోతే ఈ నెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఈశ్వరమ్మ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండాది గ్రామంలో లారీ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను వారు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలుగురు మహిళలు మృతి చెంది 11 రోజులు అయినా ఇంత వరకు ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఒక స్పీకర్ ఉన్నా నలుగురు మహిళలు దుర్మరణం చెందితే కనీసం పరామర్శించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమం పార్టీ ప్రచారం కోసమా? లేక ప్రజా సమస్యల పరిష్కారం కోసమో చెప్పాలన్నారు. ఈ నెల 27న రూ.25లక్షల పరిహారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పరిశీలన

జలుమూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగేశ్వర మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ సమీపంలో ఉన్న ఏర్పాట్లును జిల్లా ఎస్‌పి జిఆర్.రాధిక పరిశీలించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులను కల్పించాలని ఎస్‌పి సూచించారు. భక్తులు కొబ్బరికాయలను గర్భగుడిలో కొట్టకుండా ఘంటస్తంభం వద్దనే కొట్టుకుని దైవదర్శనం చేసుకునేటట్లు ఏర్పాటు చేయాలని ఇఓ ప్రభాకరరావుకు పలు సూచనలు చేశారు. అదే విధంగా ఏ ఒక్క భక్తుడు గర్భగుడి లోపలకు వెళ్లకుండా చూస్తే భక్తులకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావు అని ఎస్‌పి తెలిపారు. సిఐ రాము, ఎస్సై పారినాయుడుకు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఎస్‌పి ఆలయ పూజారులతో చక్రతీర్థాలు ఏర్పాట్లుపై సూచనలు ఇచ్చారు. స్థానిక ఎమ్మార్‌ఓ బి.సత్యం చక్రతీర్థస్నానాలకు వంశధార నదీ తీరంను పరిశీలించారు. ఎస్సై పారినాయుడు ఎమ్మార్వోకు భక్తులు నదీ తీరంకు వెళ్లేటప్పుడు వచ్చే సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడి శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.



## సిఎంని విమర్శించే స్థాయి నీదా... ఓ మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే గారూ...

కొత్తూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ముఖ్యమంత్రిని విమర్శించేస్థాయి నీదా... ఓ మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే గారూ... అంటూ కలమట వెంకటరమణమూర్తిపై కొత్తూరు వైకాపా మండల అధ్యక్షులు ఎఎంసి చైర్మన్ ప్రతినిధి కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు గోగుల వరప్రసాదరావునాయుడు, చింతాడ సూర్యనారాయణలు మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తూరులో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరంతా మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్యకేసులో చట్టం తన పని చేసుకుపోతుందని అలాగే దోషులెవరో కోర్టు తేల్చుతుందని పేర్కొంటూ ఇటీవల సిఎం జగనన్నపై మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడుతూ కలమట వ్యాఖ్యలను ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో మీ పరిస్థితేమిటో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. గతంలో వంశధార నిర్వాసితుల విషయంలో దేశం పార్టీ ఏమి చేసిందో అందరికీ తెలుసునని మీరా రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసేది అంటూ కలమటను దుయ్యబట్టారు. జగన్మోహన్‌రెడ్డి బిక్షతో ఎమ్మెల్యే అయిన నీవా ముఖ్యమంత్రిని విమర్శించేది అంటూ ఆనాడు జగనన్న లేకపోతే మీ రాజకీయ జీవితమే శూన్యమయ్యేదన్న సంగతిని మరువరాదని ఘాటుగా విమర్శలు గుప్పించారు. రాజకీయ బిక్ష పెట్టిన జగనన్నకే విమర్శించడం ఎంత వరకు సమంజసమో అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు గండివలస ఆనందరావు కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావు నాయుడు, కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాథరావు, వైకాపా నేతలు పిన్నింటి రామారావునాయుడు, ఎడ్ల గోవిందరావు, మఠం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నవజంట మరణంలోనూ నాతిచరామి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వేద మంత్రాల సాక్షిగా ఉత్కళాంధ్రుల కలియుగ దైవం ఆ వరహాలక్ష్మి నర్సింహస్వామి సన్నిధిలో ఒక్కటైన జంటకు నాలుగు రోజులకు నూరేళ్లు నిండిపోయాయి. తలపై పోసిన తలంబ్రాలు ఇంకా తలపైనే ఉన్నాయి. జీలకర్ర బెల్లం తడి ఆరలేదు. కాళ్ల పారాణి ఇంకా ఆరక ముందే విధి ఆ జంటపై కాటేసింది. మాంగల్యం తంతునానేనా... మమ జీవన హేతునా... కంటే బధ్నామి శుభగే త్వం జీవ శరదం శతం అంటూ వధువు మెడలో వరుడు కట్టిన పసుపుతాడు ఆ కుటుంబాన్ని మూడు రోజులకే వేరు చేసింది. ధర్మేష, అర్ధేశ, కమేషా, మోక్సేష నాతిచరామి అంటూ జీవితాంతం నిన్ను వీడకుండా తోడు ఉంటానని వేసిన ప్రమాణాలు మూణ్నాళ్లకే నిండు నూరేళ్లు నిండేలా తథాస్తు దేవతలు ఆ జంటపై శపించినట్లు ఉన్నారు. వివరాల్లోకి వెళితే ఒడిశా గొలంత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ బెల్లుపడ కాలనీకి చెందిన వేణు అనే వరుడు సుభద్ర అనే వధువు నవదంపతులు దుర్మరణం పాలయ్యారు. రోడ్డుపనులు చేసే రోటోవేటర్ ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఢీకొనడంతో వధువు అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలై కొన ఊపిరితో ఉన్న వరుడిని బరంపురం ఎంకెసిజి మెడికల్ కళాశాలకు స్థానికులు తరలించడంతో మృతి చెందాడు. వీరికి ఈ నెల 10 శుక్రవారం సింహాచలం దేవస్థానంలో వివాహం జరిగింది. వరుడు జాతకం పేరు కూడా సింహాచలం కావడం కాకతాళీయం. బరంపురంనకు చెందిన సుభద్ర (ప్రవల్లిక)తో సింహాచలం దేవస్థానంలో వివాహం జరగ్గా ఈ నెల 12 ఆదివారం బెల్లుపడ కాలనీ రాధాకృష్ణ మందిరంలో వివాహ రిసెప్షన్ కూడా జరిగింది. సోమవారం బరంపురం అత్తవారింటిలో అడుగు పెట్టేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. వేణుకు తండ్రి రామారావు గతంలోనే మృతి చెందగా తల్లి నాగరత్నం, అన్న వెంకటేష్ ఉన్నారు. మరో సోదరి రాజ్యలక్ష్మి వీరి వద్దే ఉంటుంది. స్థానికంగా ఓ బట్టల దుఖాణంలో పని చేస్తున్న వేణు నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. పెళ్లయిన నాలుగు రోజులకే మరణంలోనూ ఈ జంట వీడకుండా మృతి చెందడం ఇచ్ఛాపురం, బరంపురం సరిహద్దు శోకసంద్రంలో మునిగిపోయింది. బరంపురం మెడికల్ కళాశాలలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబీకుల కోరికతో ఇచ్ఛాపురం స్మశానవాటికకు తీసుకువచ్చి ఒకేచోట అంత్యక్రియలు నిర్వహించారు. సంఘటన విషయం తెలుసుకుని బెల్లుపడ కాలనీవాసులు, స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రేమికుల దినోత్సవం నాడే ఈ జంట కానరాని లోకాలకు కాటికి పయనం కావడంపై విషాదాంతం నెలకొంది.

## గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఒడిశా నుంచి ద్విచక్ర వాహనంపై గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సిఐ ఆర్.ఈశ్వర్ ప్రసాద్ చెప్పారు. సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు పురుషోత్తపురం వద్ద తనిఖీలు నిర్వహించగా బరంపురంనకు చెందిన డ్రైవర్ సంతోష్‌కుమార్ మహంతి మరో ఆటో డ్రైవర్ కైలాస్‌చంద్ర బెహరాలు స్కూటీపై 16 కిలోల గంజాయిని తరలిస్తూ పురుషోత్తపురంనకు చెందిన రెయ్యి నర్సింహులు అనే వ్యక్తికి అందజేస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. నాలుగు బ్యాగులలో 16 కిలోల గంజాయి విలువ 64వేల రూపాయలుగా ఉంటుందని చెప్పారు. ఏడాదిన్నర కాలంగా వీరు గంజాయి రవాణా చేస్తూ ప్యాకెట్ల రూపంలో దుఖాణాలకు, లారీలకు అందిస్తున్నట్లు చెప్పారు. సంతోష్‌కుమార్ మహంతిపై గతంలో హత్య కేసు కూడా ఉందని కైలాష్ చంద్రబెహరాపై గతంలో గంజాయి కేసులు ఉన్నాయని చెప్పారు. పుల్బాని, దనబడి, కరిగూడ వంటి ప్రాంతాల నుంచి నిత్యం గంజాయి రవాణా అవుతున్నట్లు సమాచారం అందడంతో మరింత నిఘా ఉంచామని చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి టౌన్ ఎస్సై కె.గోవిందరావు అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.




## కేదారిపురంలో ఎంపీపీ పర్యటన

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలం కేదారిపురం గ్రామంలో ఎంపీపీ బోర పుష్ప పర్యటించారు. ఆమె పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్దను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం సచివాలయం పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో నీలాపు సారధి, సాడి గురుమూర్తి, కారంగి మోహనరావు, ఎంపీటిసి మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక నృత్యాలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక సురంగిరాజా మైదానంలో జరుగుతున్న ప్రజాపిత బ్రహ్మకుమారి, ఈశ్వరీయ విద్యాలయం మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు, డాన్స్‌మాస్టర్ శృతిపట్నాయక్, అకాడమీ అధ్యక్షులు చిన్నా గురుస్వామి ఆధ్వర్యంలో శివుని విశిష్టత తెలియజేస్తూ నిర్వహించిన నృత్యాలు అలరించాయి.

## ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

మందస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలో అంబటి కంబిరిగాం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు తనిఖీ చేశారు. పాఠశాలలో జరిగిన నాడునేడు ఫేజ్ 1 పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాడునేడులో ప్రభుత్వం అన్ని విధాలుగా మౌళిక సదుపాయాలతో పాటు విద్యారంగంలో కూడా అడుగులు వేసిందని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు హాజరు పట్టీలను, ఇతర రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు దుర్యోధన, భారతి పనితీరును కొనియాడారు. అంబటి కంబిరిగాం పాఠశాల మండలంలో అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో ఉందని తెలియజేశారు. ఈ ప్రాథమిక పాఠశాల వలె మిగతా ప్రాథమిక పాఠశాలలు కూడా అభివృద్ధి చెందాలని, విద్యార్థుల అభ్యసన ప్రక్రియలు మరింత అభివృద్ధి చెందాలని మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

15-2Pg10:Layout 1 2/15/23 12:29 AM Page 1





# ఉమన్‌లీగ్ వేలంపై పాక్‌ఫ్యాన్స్ అక్కసు

**న్యూఢిల్లీ:** భారత్ వుమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో పాక్ మహిళాక్రికెటర్లను ఆడించకపోవడం ఎంపికచేసుకోకపోవడం, ప్రాధాన్యత నివ్వకపోవడంపై ఆదేశ క్రికెట్ ఫ్యాన్స్ రగిలతిపోతున్నారు. తమ ఆటగాళ్లతోపోలిస్తే చాలా తక్కువ అన్నట్లు పోస్టులు ఎడుతున్నారు. పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్‌లో పెషావర్‌టీమ్‌కి ఆదేశ కెప్టెన్ బాబర్ ఆజమ్ ఆడుతున్నాడు. ప్లాటినమ్‌కేటగిరీలో ఉన్న ఆజమ్‌కు ఫ్రాంచైజీ ఒక్కోసీజన్‌కు భారత కరెన్సీలో 1.23కోట్లు మాత్రమే చెల్లిస్తోంది. స్మృతి మంధానకు వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబి 3.4 కోట్లు ఇస్తోందంటూ భారత్ ఫాన్స్ కౌంటర్ ఇచ్చారు. ఈ దెబ్బకి పాక్‌ఫ్యాన్స్ దిమ్మదిరిగి సైలెంట్ అయ్యారు. భారత్‌పాకిస్తాన్‌మధ్య నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల దృష్ట్యా ఐపిఎల్, డబ్ల్యుపిఎల్‌లలో పాక్‌ప్లేయర్లను బిసిసిఐ ఆడించడంలేదు. తమ దేశ క్రికెటర్లను ఆడించకపోవడంపై ఆదేశ ఫ్యాన్స్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌ను తక్కువచేస్తూ సోషల్‌మీడియాలో కామెంట్లు వెల్లువెత్తించారు. దీనితో భారత్ ఫ్యాన్స్‌కూడా ఏమాత్రం తగ్గకుండా దిమ్మతిరిగే కౌంటర్లు ఇచ్చారు. పిపిఎల్, డబ్ల్యుపిఎల్‌మధ్య తేడాలను తెరపైకి తెచ్చారు. ఆదాయం, ఆదరణపరంగా కనీసపోటీని కూడా ఐపిఎల్‌కు పిఎస్ఎల్ ఇవ్వలేదని వారు ఎద్దేవాచేసారు.

## ప్రేమికుల దినోత్సవం రోజున ఆసీస్‌క్రికెటర్ల ముద్దులవాన



**న్యూఢిల్లీ:** ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆసీస్ స్టార్‌ప్లేయర్స్ ఆడమ్ జంపా మార్కస్ స్టొయినిస్‌ల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఇద్దరిమధ్య ఏదో ఉందని గతంలోనే పలు వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూగేలు అని ప్రచారంకూడా జరిగింది. తాము గేలుకాదని ఇద్దరూ ప్రకటించారు. బిగ్‌బాష్ లీగ్ వాలంటైన్స్‌డే శుభాకాంఓలు చెపుతూ ఇద్దరిఫోటోలను షేర్‌చేయడం చర్చనీయాంశం అయింది. ఈఫోటోల్లో ఇద్దరూ రొమాన్స్‌చేసుకోడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒక ఫోటోలో స్టొయినిస్ బుగ్గను ఆడమ్ జంపా కొరుకుతుండగా మరొకఫోటోలో ఒకరిబాటమ్ ఒకరు ఒత్తుకోవడం వంటిసంఘటనలుచూసి అందరూ విస్తుపోయారు. పరిమిత ఓవర్లస్పెషలిస్టులు అయిన మార్కస్ స్టొయినిస్ ఆడమ్ జంపా ఆస్ట్రేలియాలోనే ఉండగా ఆజట్టు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకోసం భారత్‌కు వచ్చింది. తొలిటెస్టును ఇన్నింగ్స్ 136 పరుగుల తేడాతో ఆసీస్ ఓటమి పాలయింది. భారత స్పిన్ ఉచ్చులో చిక్కుకున విలవిల్లాడిని ఆసీస్ పాఠాలు నేర్చుకుంటోంది.

# రెండో టెస్టుకు ఢిల్లీస్టేడియం టికెట్లు ఫుల్‌సేల్!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్ ఆస్ట్రేలియాల మధ్య శుక్రవారంనుంచి జరుగుతున్న రెండో టెస్టుకు ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. ఈ స్టేడియం సీటింగ్‌కెపాసిటీ 40 వేలు కాగాఇప్పటికే టికెట్లు అన్నీ అమ్ముడుపోయాయయని డిడిసిఎ వెల్లడించింది. నాగ్‌పూర్ స్టేడియంలో భారత్ జట్టు 132 పరుగుల తేడాతో ఆసీస్‌జట్టును ఓడించిన సంగతి తెలిసిందే. అరుణ్‌జైట్లీ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 40వేలుకాగా 24 వేలు టికెట్లు మాత్రమే అమ్మకానికి పెట్టింది. అలాగే 8వేల టికెట్లు డిడిసిఎ సభ్యులకు కేటాయించారు.

ఇక మిగిలిన ఎనిమిదివేల టికెట్లను మ్యాచ్‌వీక్షణకు వచ్చే ప్రముఖులకు ఇవ్వాలనినిర్ణయిం చారు. టికెట్లు అమ్మకాలపై డిడిసిఎ జాయింట్ సెంక్రటరీ రజన్‌మాట్లాడుతూ టికెట్లు అన్నీ అమ్ముడుపోయాయయని రెండో టెస్టుకి స్టేడియం హౌస్‌ఫుల్‌గా దర్శనమివ్వబోతోందని, చాలారోజులతర్వాత ఢిల్లీలో టెస్టుమ్యాచ్ జరగబోతుండటంతో ఈమ్యాచ్‌పై అభిమానుల్లో అమితాసక్తి నెలకొందని రజన్ వెల్లడించారు. నాలుగు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ జట్టు 1:0తో ఆధిక్యంలో ఉంది. 2004 తర్వాత భారత గడ్డపై ఆసీస్‌టీమ్ ఇప్పటివరకూ టెస్టు సిరీస్ గెలవలేదు. సిరీస్‌పై ఆశలు నిలవాలంటే ఆజట్టు ఈ ఢిల్లీ టెస్టులో గెలవాలి.





### వుమన్‌ప్రీమియర్ వేలం నిర్వాహకురాలు

# మల్లికాసాగర్‌కు ప్రశంసల వెల్లువ

ముంబయి: భారత మహిళాక్రికెట్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారంచుడుతూ మహిళాప్రీమియర్‌లీగ్ వేలం విజయవంతంచేసింది బిసిసిఐ. తొలిసారిగా జరిగిన ఈ వేలంలో మహిళాక్రికెటర్లకోసం ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. ఈ వేలంలో ఒక మహిళప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలం నిర్వాహకురాలు మల్లికా సాగర్ దేశఫ్రాంచైజీ క్రికెట్ చరిత్రలోనే ఒక మహిళ వేలం నిర్వహించింది. అందుకే ఆమె ఎంతోమందిని ఆకట్టుకుంది. క్రికెటర్లుసైతం ఈమె వేలం నిర్వహించిన తీరునుప్రశంసించారు. ముంబయికి చెందిన మల్లికాసాగర్ ఓ ఆర్ట్ కలెక్టర్. ఆధునిక సమకాలీన భారత కళాకృతుల కన్సల్టెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. 48 ఏళ్ల మల్లిక క్రిస్టీస్ ఆక్షన్ హౌస్‌లో వేలం నిర్వాహకురాఇగా తన కెరీర్ ప్రారంభించారు. 2001లో తొలిసారి న్యూయార్క్‌లో మెడ్రన్ ఇండిన్ ఆర్ట్ వేలం నిర్వహించారు. అక్కడ భారత సంతతికి చెందిన తొలి మహిళా ఆక్షనీర్ ఈమే. ప్రస్తుతం ఆర్ట్ ఇండియా కన్సల్టెంట్ సంస్థ భాగస్వామిగా ఉన్నారు. క్రీడల్లో మల్లిక వేలంనిర్వహించడం కొత్తేమీకాదు. 2021లో ప్రొకబడ్డీ లీగ్‌వేలం నిర్వహించి విశేష ప్రశంసలు అందుకున్నారు. చక్రికెట్‌కు సంబంధించి వేలం నిర్వహణ మల్లికకు ఇదే మొదటిసారి. భారత టి20 లీగ్‌చరిత్రలో వేలం నిర్వహించిన తొలి భారతీయురాలుకూడా ఈమే. గతంలో ఐపిఎల్ లీగ్ వేలాన్ని రిచర్డ్ మ్యాడ్లీ, హ్యూగ్ ఎడ్మిడెస్‌వంటిప్రముఖులు నిర్వహించారు. అనుభవం లేకపోయినా అద్భుతంగానిర్వహించిందని ప్రశంసలు వచ్చాయి. వేలానికి ముందు ఆమెమాట్లాడుతూ కళాకృతుల వేలం, క్రీడావేలం పూర్తిగా విభిన్నం. అందుకే ఈ వేలం ప్రక్రియకు ముందు హ్యూగ్ ఎడ్మిడెస్ విడియోలుచూసాను. ఎంతోకాలంగా ఆయన ఐపిఎల్‌వేలం నిర్వహిస్తున్నారు. ఈ విడియోలు చాలా ఉపకరించాయన్నారు. ఇక వుమన్‌లీగ్‌ఋంచి స్పందిస్తూ ఈనూతన అధ్యాయం చరిత్రసృష్టిస్తుందని చెప్పింది. ఈ లీగ్‌మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని ఆటలను కెరీర్‌గా ఎంచుకునే స్ఫూర్తిని రగిలిస్తుందన్నారు.

# ఫుట్‌బాల్‌మ్యాచ్‌లోనే ప్రాణాలొదిన గోల్‌కీపర్

**బ్రస్సెల్స్:** ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఘోరవిషాదం నెలకొంది. లైవ్‌మ్యాచ్‌లోనే గోల్‌కీపర్‌ప్రాణాలు వదిలాడు. పెనాల్టీకిక్‌ను సేవ్‌చేసిన గోల్‌కీపర్ ఆమరుక్షణమే ప్రాణాలు వదలడం అభిమానులను కలిచివేసింది. బెల్జియంలో జరిగిన ఈఘటన అత్యంత విషాదంగా ముగిసింది. బ్రెజిల్‌కు చెందిన సకండ్‌ప్రొవిజినల్ డివిజన్ వెస్ట్‌బ్రాంబట్‌లో వింకిల్‌స్పోర్ట్‌బి జట్టుకు ఆర్నే ఎస్పీల్‌గోల్‌కీపర్‌గా పనిచేస్తున్నాడు. వెస్ట్రోజెబ్కేతో మ్యాచ్‌లో వింకిల్‌స్పోర్ట్స్ జట్టు 2:1తో ఆధిక్యంలో ఉంది. రెండోసగం మరికాసేపట్లో ముగుస్తుందనడా వెస్ట్రోజెబ్కేకు పెనాల్టీకిక్ లభించింది. అయితే గోల్‌కీపర్‌గా తనబాధ్యతను సమర్థవంతంగానిర్వహించిన ఆర్నే స్పిల్ పెనాల్టీకిక్‌ను అడ్డుకున్నాడు. పెనాల్టీకిక్‌ను అడ్డుకున్న మరుక్షణమే గ్రౌండ్‌పై కుప్పకూలాడు. ఎమర్జన్సీ సర్వీస్‌సిబ్బంది ఆతడిని ఆసుపత్రికి తరలించినప్పటికీ హార్ట్ ఫెయిల్యూర్‌తో అప్పటికే మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ వార్త వింకిల్‌స్పోర్ట్స్‌క్లబ్‌లో విషాదం నింపింది.

## వందోటెస్టుకు అడుగుదూరంలో పుజారా



**ముంబయి:** టీమిండియా టెస్ట్‌క్రికెటర్ నయావాల్ ఛతేశ్వర్‌పుజారా అరుదైన క్లబ్‌లే చేరేందుకు అడుగుదూరంలోనే ఉన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోభాగంగాఈనెల 17నుంచి ఢిల్లీలోప్రారంభం కానున్న రెండో టెస్ట్ పుజారా కెరీర్‌లో వందో టెస్టు మ్యాచ్‌కానుంది. భారత్ తరపునఇప్టపివరకూ 100 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన ఘనత కేవలం 12మంది క్రికెటర్లకు మాత్రమే దక్కింది. ఆసీస్‌తో రెండో టెస్ట్‌లో పక్కాగాతుదిజట్టులో ఆడే పుజారా ఈ అరుదైన క్లబ్‌లోచేరే 13వ క్రికెటర్‌గా నమోదవుతున్నాడు. ప్రస్తుతంటెస్ట్‌క్రికెట్ ఆడుతున్న భారత ఆటగాళ్లలో కేవలం కోహ్లీ మాత్రమే 100 టెస్టుల మైలురాయిని అధిగమించాడు. ఇప్పటలివరకూ 105 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 99 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పుజారా 44.16 సగటున 3 డబుల్‌సెంచరీలు, 19 సెంచరీలు, 34 అర్థసెంచరీలసాయంతో 7021 పరుగులుచేసాడు. టెస్టులతోపాటు ఐదు వన్డేలు ఆడినపుజారా 10.2 సగటున 51 పరుగులుచేసాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆశాజనకంగా లేదు. ఐపిఎల్‌లాంటి పాపులర్‌లీగ్‌లోను అంతంతమాత్రంగానే సాగింది. 2010లో ఆస్ట్రేలియాపైనే అరంగేట్రంచేసిన పుజారా అదే జట్టుపై తన వందోటెస్టు ఆడటం కూడా యాధృచ్ఛికంగా జరుగుతోంది.

# వాణిజ్యం

# అదానీ సంపదపై హిండెన్‌బర్గ్ ప్రకంపనలు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ప్రకంపనలతో అదానీ గ్రూప్ ఇన్వెస్టర్ల సంపద రోజురోజుకు ఆవిరైపోతూ వస్తోంది. జనవరి నుంచి అదానీ గ్రూప్ మార్కెట్ విలువలో 10 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. ఒక్కరోజే రూ.51,610 కోట్లను కోల్పోవడం విశేషం. సోమవారం ఒక్కరోజు పతనంతో గ్రూప్ మార్కెట్ విలువ 8.98 లక్షల కోట్ల రూపాయలకు పడిపోయింది. హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలతో జనవరి 24న ప్రారంభమైన మోల్ట్‌డౌన్, గ్రూప్ మార్కెట్ విలువ నుంచి 10.2 లక్షల కోట్ల రూపాయలు లేదా 53శాతం తుడిచి పెట్టుకు పోయింది. మరో వైపు అదానీ గ్రూప్ చైర్మన్, గౌతమ్ అదానీ ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 24వ స్థానానికి దిగజారారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ఫిబ్రవరి 14 నాటికి అదానీ నికర విలువ 52.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, నికర విలువ 53 బిలియన్ డాలర్లుగా ఉంది. గ్లోబల్ ఇండెక్స్ ప్రొవైడర్ ఎంఎస్‌సిఐ గత వారం చివరిలో దాని



## బిలియనీర్ ఇండెక్స్‌లో 24వ ర్యాంకు

గ్లోబల్ ఇండెక్స్‌లలో భాగమైన కొన్ని గ్రూప్ కంపెనీల వెయిటింగ్‌లను తగ్గించడం, అలాగే గ్రూప్ తన క్యాపెక్స్ ప్లాన్‌లను తగ్గించాలని యోచిస్తున్న తాజా నివేదికల తర్వాత ఈ నష్టాలు సంభవించాయి. ఇప్పటికే హిండెన్‌బర్గ్ ఆరోపణలను తిప్పి కొట్టిన అదానీ గ్రూప్ కొన్ని కంపెనీల స్వతంత్ర ఆడిట్‌ల కోసం అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థోర్న్టన్‌ను నియమించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అదానీ మాత్రంఇన్వెస్టర్లకు భరోసా ఇస్తున్నారు. తమ వ్యాపార ప్రణాళికలకు అవసరమైన నిధులు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. వాటాదారులకు మంచి రాబడులే అందించగలమంటూ ధీమా వ్యక్తం చేసింది. వృద్ధి లక్ష్యాలు, పెట్టుబడులను కుదించుకుంటున్నట్లు వస్తున్నవార్తలను గ్రూప్ అధికార ప్రతినిధి ఖండించారు. ప్రస్తుత మార్కెట్ కుదుటపడిన తర్వాత గ్రూప్‌లోని ప్రతీ సంస్థ తన వ్యూహాల సమీక్ష చేపడుతుందని చెప్పారు.



# తగ్గిన టోకు ధరల ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** దేశంలో టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. డిసెంబర్‌లో 4.95 శాతంగా ఉన్న ఈ ద్రవ్యోల్బణం జనవరిలో 4.73 శాతానికి చేరింది. మినరల్ ఆయిల్స్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రొడక్ట్స్, టెక్స్‌టైల్స్, క్రూడాయిల్ పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమైంది. గతేడాది జనవరిలో టోకు ద్రవ్యోల్బణం 13.68 శాతంగా ఉంది. ఈ మేరకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను వెలువరించిన మరుసటి రోజే జాతీయ గణాంక కార్యాలయం ఈ గణాంకాలను వెల్లడించింది. ఓ వైపు రిటైల్ ద్రవ్యోల్బణం పెరగ్గా, టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టం విశేషం. అయితే జనవరిలో ఆహార పదార్థాల ధరలు మాత్రం డిసెంబర్‌లో మైనస్ 1.25 శాతం నుంచి 2.38శాతానికి పెరగడం విశేషం. పప్పుల ధరలు 2.41 శాతం పెరగ్గా, కూరగాయల ధరలు 26.48 శాతం, నూనె గింజల ధరలు 4.22 శాతం మేర పడిపోయాయి. ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం 18.09 శాతం నుంచి 15.15శాతానికి తగ్గుముఖం పట్టడం విశేషం. తయారీ వస్తువుల ధరలు కూడా 3.37 శాతం నుంచి 2.99 శాతానికి తగ్గుముఖం పట్టాయి. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ ఆర్‌బిఐ నియంత్రిత లక్ష్య శ్రేణి ఎగువకు చేరి జనవరిలో 6.52శాతంగా నమోదైంది. ఇది మూడు నెలల గరిష్టస్థాయి. 2022 అక్టోబర్‌లోని 6.77 శాతం తర్వాత ఇదే గరిష్టం.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 14:** రెండో రోజుల వరుస నష్టాలకు మంగళవారం బ్రేక్ పడింది. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే తీరును కనబరచి చివరికి లాభాల్లో ముగిసాయి. మరోవైపు గత నెల టోకు ద్రవ్యోల్బణం జనవరి 2021 నాటి స్థాయికి తగ్గడం కూడా సూచీల సెంటిమెంటును బలపర్చింది. ఉదయం సెన్సెక్స్ 60,550.25 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై చివరికి 600.42 పాయింట్లు పుంజుకొని 61,032.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,840.35 పాయింట్ల ప్రారంభమై చివరికి 158.95 పాయింట్లు పెరిగి 17,929.85 వద్ద నిలిచింది. ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, విప్రో, మహీంద్రా అండ్ మహీం ద్రా, భారతీ ఎయిర్ టెల్ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్ టి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. స్పైస్‌జెట్ షేరు మంగళవారం ఇంట్రాడేలో దాదపాఊ 5 శాతం మేర క్షీణించింది. కళానిధి మారన్‌కు రూ.270 కట్లు చెల్లించాలని సుప్రీంకోర్టు స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు చివరికి 4.71శాతం క్షీణించి రూ.33.40 వద్ద నిలిచింది.



# నిధుల వేటతో అదానీ ఇన్వెస్టర్లకు భరోసా

**ముంబై, ఫిబ్రవరి 14:** హిండెన్‌బెర్గ్ సంస్థ ఆరోపణలతో కుదేలవుతున్న అదానీ గ్రూప్, ఇన్వెస్టర్లలో విశ్వాస పునరుద్ధరణపై దృష్టిసారించింది. ఈ మేరకు తమ గ్రూప్‌లోని కొన్ని కంపెనీల స్వతంత్ర ఆడిట్‌కోసం అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థోర్టన్‌ను నియమించింది. తద్వారా పెట్టుబడిదారులు, నియంత్రణా సంస్థలకు భరోసా ఇవ్వాలని భావిస్తోంది. తమ కంపెనీలు ఏ విషయాన్ని దాచిపెట్టలేదని 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా' సహా నియంత్రణా సంస్థలకు చూపించటమే ఆడిట్ ప్రాథమిక లక్ష్యమని కంపెనీ వర్గాలు తెలిపాయి. అలాగే అన్ని నిబంధనలు పాటించినట్లు చూపించాలని కూడా సంస్థ భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. నిధుల దుర్వినియోగం, స్వదేశీ నిధుల దారి మళ్లింపు, రుణాలను ఇతర అవసరాలకు వినియోగించడం వంటి ఆరోపణలపై ఆడిట్ ప్రధానంగా దృష్టిసారించనున్నట్లు తెలిపాయి. ఇప్పటికే తాము తనఖా పెట్టిన షేర్లలో కొన్నింటిని గౌతమ్ అదానీ విడిపించుకున్నారు. తాజాగా మరిన్ని నిధులు తీసుకొచ్చే కార్యక్రమంలో తలమునకలైనట్లు తెలుస్తోంది. గౌతమ్ అదానీతో పాటు గ్రూప్ సిఎఫ్ఒ జుగ్ షిందర్ సింగ్, ఇతర ఉన్నత స్థాయి ప్రతినిధులు అబుదాబి చేరుకుని అబుదాబి ఇంటర్నేషనల్ హోల్డింగ్ కార్ప్‌తో చర్చలు నిర్వహిస్తున్నట్లు ఈ వ్యవహారం గురించిన తెలిసిన వర్గాలు వెల్లడించాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్‌లోకి పెట్టుబడులు రాబట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత నెలలో అదానీ ఎంటర్ ప్రైజెస్ రూ.20వేల కోట్ల నిధుల సమీకరణ కోసం ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ చేపటడం తెలిసిందే. పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయినప్పటికీ, షేరు ధర భారీగా పడిపోవడంతో దాన్ని రద్దు చేసుకుంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణల నేపథ్యంలో తాజా నిధులు సమీకరించడం ద్వారా ఇన్వెస్టర్లలో కంపెనీ పట్ల నమ్మకాన్ని తిరిగి కల్పించేందుకు గౌతమ్ అదానీ చర్యలు ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఎంత మొత్తం పెట్టుబడులు రాబట్టేది ఇంకా తేలలేదని, చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపాయి. చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఇవి పెట్టుబడుల సమీకరణకు దారితీయవచ్చు లేదా సఫలం కాకపోవచ్చని పేర్కొన్నాయి. ఇటీవల రద్దయిన అదానీ ఎంటర్ ప్రైజెస్ ఎఫ్‌పిఒలోనూ ఐహెచ్‌సి పాల్గొనడం విశేషం. ఇప్పటికే అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో ఈ సంస్థకు కొన్ని వాటాలు కూడా ఉన్నాయి. వృద్ధి లక్ష్యాలు, మూలధన వ్యయాల్లో కోత విధించొచ్చన్న వార్తలను అదానీ గ్రూప్ కొట్టిపారేసింది. ప్రాజెక్టులు ఆలస్యం అవ్వొచ్చు కానీ, వాయిదా పడడం లేదా విరమించుకోవడం జరగదని స్పష్టం చేసింది. సౌర విద్యుత్తు, హరిత హైడ్రోజన్, విమానాశ్రయాల విస్తరణ ప్రణాళికలు అనుకున్న సమయానికే పూర్తి అవుతాయని వివరించింది. అదానీ గ్రీన్‌కు తన మొత్తం రూ.22వేల కోట్ల బకాయిలను గడువు మార్చి 2025 లోగా తీర్చే సత్తా ఉందని బెర్న్‌స్టీన్ రీసెర్చ్ తెలిపింది.



# క్షీణించిన నైకా నికర లాభం

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశంలో ఐపిఒగా వచ్చిన బ్యూటీ స్టార్టప్ నైకా చాలా సంచలనాలను సృష్టించింది. అయితే ఆ తర్వాత స్టాక్ విలువ క్షీణించడం గురించి ఇన్వెస్టర్లకు తెలిసిన విషయమే. ఈ క్రమంలో తాజాగా కంపెనీ తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఫల్గుణి నాయర్ నేతృత్వంలోని కంపెనీ మిశ్రమ త్రైమాసిక ఫలితాలను నివేదించడంతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో ఎఫ్‌ఎస్‌ఎన్ ఇ-కామర్స్ వెంచర్స్ షేర్లు 5శాతం పడిపోయాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ రూ.8.19 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే కాలంలో పోలిస్తే ఇది 70.67 శాతం తక్కువ కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఫలితాల తర్వాత స్టాక్ స్వల్ప నష్టాల్లో ట్రేడవుతోంది. అయితే ఈ క్రమంలో చాలా బ్రోకరేజ్ కంపెనీలు స్టాక్ టార్గెట్ ధర అంచనాలను తగ్గించాయి. అయితే రాన్ను కాలంలో స్టాక్ రూ.250 మార్కును తాకవచ్చని వారు భావిస్తున్నారు. ప్రస్తుత ధర కంటే ఇది దాదాపు 75శాతం కంటే ఎక్కువని చెప్పుకోవాలి. చాలా బ్రోకరేజ్ కంపెనీలు స్టాక్‌కు బై రేటింగ్ ఇస్తున్నాయి.

# లింక్డిన్‌లోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, ఫిబ్రవరి 14:** ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో జరుగుతున్న ఉద్యోగుల తొలగింపుల పరంపర ఇంకా కొనసాగుతోంది. మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ లింక్డిన్‌లోనూ ఉద్వాసనల ప్రక్రియ మొదలైంది. రిక్రూట్‌మెంట్ విభాగానికి చెందిన ఉద్యోగుల్లో కొందరిని ఇంటికి పంపినట్లు తెలిసింది. మైక్రోసాఫ్ట్ ప్రకటించిన లేఆఫ్‌ల ప్రణాళికలో లింక్డిన్ కూడా చేరినట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలిసింది. ఎంత మందిని తొలగించిందీ అందులో పేర్కొనలేదు. దీనికి సంబంధించి లింక్డిన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో ఆదాయం తగ్గడంతో ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా 10వేల మందిని తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. మొత్తం ఉద్యోగుల్లో 5శాతం మందిని తొలగిస్తున్నట్లు జనవరిలో వెల్లడించింది.

# అదానీ ఎంటర్ ప్రైజెస్ నికర లాభం రూ.820.06 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 14:** అదానీగ్రూప్‌లో ఫ్లాట్‌షిప్ కంపెనీ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కోల్ ట్రేడింగ్, ఎయిర్ పోర్టుల వ్యాపారాన్ని కంపెనీ దీని కింద నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ మూడవ త్రైమాసికంలో మంచి పనితీరును కనబరచింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడవ త్రైమాసిక నికరలాభం రూ.820.06 కోట్లుగా నమోదైంది. దీనికి ముందు సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.460 కోట్లుగా ఉంది. 2021 డిసెంబర్ త్రైమాసిక సమయంలో కంపెనీ రూ.11.63 కోట్ల నికర నష్టాలను నమోదు చేసింది. యేడాది ప్రాతిపదికన కంపెనీ వ్యాపార ఆదాయం 42శాతం పెరగి రూ.26,612.23 కోట్లకు చేరుకుంది. 2021లో ఇదే కాలానికి ఆదాయం రూ.18,757.87 కోట్లుగా ఉంది. ఆర్థిక సంవత్సరం గడచిన తొమ్మిది నెల కాలానికి అదానీ ఎంటర్ ప్రైజెస్ నికర లాభం ఏకంగా 271శాతం పెరిగింది. దీంతో మూడు త్రైమాసికాలకు కలిపి నికర లాభం రూ.1,750 కోట్లుగా నమోదైంది. మంచిరియల్ హెచ్ఎం ప్రాజెక్ట్ కోసం రోడ్‌బిజినెస్ మూడవతాత్కాలిక కోడ్‌ని సాధించగా, వాటర్ బిజినెస్‌రూ.3,246 కోట్ల విలువైన సిపిసి ప్రాజెక్ట్‌ను పొందినట్లు కంపెనీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో స్వల్ప లాభాల్లో ఈ షేరు ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.